

ఆంధ్రజ్యోతి 5 ప్రకాశం
గురువారం 26, డిసెంబరు 2024



ఒంగోలులో ప్రత్యేక ప్రార్థనలకు హాజరైన క్రైస్తవులు


బాల క్రీస్తును దర్శించుకుంటున్న మహిళలు

హ్యాపీ క్రిస్మస్

- అంబరాన్నంటిన సంబరాలు
- పలు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు
- శాంతాక్లాజ్ వేషధారణతో అలరించిన చిన్నారులు

జిల్లావ్యాప్తంగా క్రిస్మస్ సంబరాలు అంబరాన్నంటాయి. మంగళవారం అర్ధరాత్రి ఏసు జనన్నాని స్వాగతిస్తూ ప్రారంభమైన వేడుకలు బుధవారం వరకు కొనసాగాయి. చర్చిలు క్రీస్తు నామస్మరణతో మార్మోగాయి. ప్రత్యేక ప్రార్థనలు, ఏసు గీతాలాపనలు, సేవా కార్యక్రమాలు కొనసాగాయి. ఒంగోలు జువెట్ మెమోరియల్ బాప్టిస్ట్ (జేఎంబీ) చర్చిలో సీనియర్ సంఘ కాపరి రెవరెండ్ డీజే అగస్టీన్, జాన్ కెనడీ ఆధ్వర్యంలో వాక్య పరిచయం జరిగింది. నగరానికి, చుట్టుపక్కల గ్రామాలకు చెందిన క్రైస్తవులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. పలువురు చిన్నారులు శాంతాక్లాజ్ వేషధారణతో ఆకట్టుకున్నారు. జిల్లాలోని కంభం ఏబీఎం టౌన్ చర్చి, సింగరాయకొండ బైబిల్ మిషన్, పొదిలి తెలుగు బాప్టిస్ట్, మార్కాపురం ఆంధ్రా లూథరన్, కనిగిరి దుర్గం బాప్టిస్ట్ తదితర చర్చిలలో పాస్టర్లు ప్రార్థనలు చేయించి దైవ సందేశాన్ని వినిపించారు. జిల్లావ్యాప్తంగా పలు చర్చిలను విద్యుత్ దీపాలు, రంగురంగుల కాగితాలతో అందంగా ముస్తాబు చేశారు.

- ఒంగోలు కల్చరల్, (ఆంధ్రజ్యోతి)


ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న విశ్వాసులు



తమ్మలూరులో చికున్ గున్యాతో మంచం పట్టిన హనుమారెడ్డి, అన్నా వెంకటరత్నం

వదిలేశారు!

- నిలిచిపోయిన ఫీవర్ సర్వే
- జిల్లావ్యాప్తంగా జ్వరాలు
- పలురకాల వ్యాధులతో మంచాన పడుతున్న ప్రజానీకం
- రోజురోజుకు పెరుగుతున్న చికున్ గున్యా, వైరల్ ఫీవర్లు
- వారం రోజుల్లో అధికారికంగా నాలుగువేల కేసులు నమోదు

ముండ్లమూరు మండలం తమ్మలూరు గ్రామానికి చెందిన మండె రామ కోటిరెడ్డి, మండె హనుమారెడ్డి, మండె శేఖరరెడ్డి ఒకే కుటుంబానికి చెందినవారు. ముగ్గురూ జ్వరంతో బాధ పడుతున్నారు. ఇలా ఆ గ్రామంలో ఒక్కొక్క ఇంటికి ఇద్దరు ముగ్గురు చొప్పున జ్వరాలతో బాధపడుతున్నారు.

మర్రిపూడి మండలంలోని రామాయపాలెంలో రెండు నెలలుగా విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. ప్రతి ఇంట్లో జ్వర బాధితులున్నారు. జ్వరలక్షణాల కారణంగా ఇటీవల మాజీ సర్పంచ్ మలసాని నాగేశ్వరావు ఉన్నట్టుండి కుప్పకూలి కింద పడపోగా స్థానికులు హుటాహుటిన ఒంగోలులోని ప్రైవేటు వైద్యశాలలో చేర్చారు.

ఒంగోలు(కలెక్టరేట్)/ముండ్లమూరు, డిసెంబరు 25 : జిల్లాలో వాతావరణ మార్పులతో ప్రజానీకం రోగాల బారిన పడుతున్నారు. ఈ నెలలో వరుసగా వచ్చిన అల్పపీడనాలతో వర్షాలు, చలిగాలులు, మంచు తదితర కారణాలతో ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు. గ్రామాల్లో వ్యాధులను గుర్తించేందుకు వైద్యశాఖ ఎప్పటికప్పుడు ఫీవర్ సర్వే నిర్వహించి తదనుగుణంగా చర్యలు తీసుకోవాల్సి ఉన్నా పట్టించుకున్న పరిస్థితి లేకుండా పోయింది. దీంతో ప్రజానీకం సమీపంలో ఉండే ఆర్ఎంపీలు, పీఎంపీలతోపాటు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలకు వెళ్లి వైద్య సేవలు పొందుతున్నారు. నాలుగైదు రోజులకు కూడా జ్వరాలు తగ్గకపోవడంతో ప్రైవేటు వైద్యశాలలకు పరుగులు పెడుతున్నారు. వారం రోజుల వ్యవధిలో జిల్లావ్యాప్తంగా వైద్యశాఖ అధికారిక లెక్కల ప్రకారం నాలుగు వేల మంది సీజనల్ వ్యాధుల బారిన పడగా అనధికారికంగా అంతకు రెట్టింపు కేసులు ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల వర్షాలతో నీటి నిల్వలు పెరిగి దోమల ఉత్పత్తి పెరగడం, పారిశుధ్యం అంతంతమాత్రంగానే ఉండటంతో ప్రజానీకం వ్యాధుల బారిన పడుతున్నారు.

మంచం పట్టిన తమ్మలూరు

ముండ్లమూరు మండలంలోని నాయుడు పాలెం పంచాయతీ పరిధిలోని తమ్మలూరు గ్రామం జ్వరాలతో మంచం పట్టింది. గ్రామానికి చెందిన ఆకుమళ్ల వెంకట రమణారెడ్డి, సుబ్బులు, అన్నా వెంకట రత్నం, మొదుళ్ల రాములమ్మ, మీనగ నాగేశ్వరరావు, చిట్టిబోయిన సుబ్బారావు, కోట చంద్ర, ఏరాసి మల్లేశ్వరి, రొంపిచర్ల బుజ్జమ్మ, కోలుమూరు కోటిరెడ్డి, చిట్టిబోయిన వెంకట స్వామి, లక్కు గోవిందరెడ్డి, ఆకుమళ్ల నాగేంద్రంతో పాటు మరో 50 మందికి పైగానే చికున్ గున్యాతో మంచం పట్టారు. ఇప్పటికే వ్యాధి బారిన పడిన వారు రోజుల నుంచి ఇంటి వద్దే ఉన్నా రోజుల తరబడి తగ్గక పోవటతో ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి వేల రూపాయలు ఖర్చు పెట్టుకొని చికిత్స చేయించుకొని వస్తున్నారు. కొంత మందికి తగ్గినట్లే తగ్గి మళ్లీ వస్తుండటంతో కనీసం పొలం పనులకు సైతం వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది.

డోర్ టు డోర్ సర్వేతో ఉపయోగం

సీజనల్ వ్యాధులు ప్రధానంగా మార్కాపురం, కనిగిరి డివిజన్లతోపాటు జిల్లా కేంద్రమైన ఒంగోలు, ఒంగోలు రూరల్, చీమకుర్తి, ముండ్లమూరు మండలాల్లో మరింత ఎక్కువగా ఉన్నాయి. జిల్లాలో సాధారణ వైరల్ ఫీవర్‌తో పాటు డయేరియా, చికున్‌గున్యా, మలేరియా, డెంగ్యూ కేసులు కూడా నమోదవుతున్నాయి. జిల్లాలో ప్రస్తుతం 180 గున్యా కేసులు నమోదు కాగా డెంగ్యూ కేసులు 300 వరకు ఉన్నాయి. వాస్తవంగా ప్రస్తుత సీజన్‌లో డోర్ టు డోర్ ఫీవర్ సర్వే చేస్తే ఆ కుటుంబంలోని అందరి వివరాలు తెలుసుకోవడం ద్వారా వ్యాధులపై అవగాహనకు రావొచ్చు. కానీ ప్రస్తుతం ఆ పరిస్థితి లేకుండాపోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజానీకం ఆరోగ్యం కోసం అవసరమైన మందులను కూడా అందుబాటులోకి తెచ్చింది. నిరంతరం ఫీవర్ సర్వే కొనసాగించి ఎప్పటికప్పుడు ప్రజలకు ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించాలని ప్రభుత్వం ఆదేశించినా క్షేత్రస్థాయిలో పట్టించుకుంటున్న పరిస్థితి లేకుండాపోయింది.


తర్లుపాడులో పూత, పిందెతో ఉన్న కంది పైరు

వరుస అల్పపీడనాలు రైతులను వణికిస్తున్నాయి. వర్షం తక్కువగా ఉన్నా వాతావరణ పరిస్థితులు మాత్రం బెంబేలెత్తిస్తున్నాయి. 20 రోజులకుపైగా ఎండరాక పైర్లు దెబ్బతింటాయని రైతులు భయపడిపోతున్నారు. ఇప్పటికే పైర్లపై తెగుళ్లు, పురుగుల దాడి తీవ్రమైంది. మిర్చి, పొగాకు, శనగ, మొక్కజొన్న, మినుము, కంది, అలసంద తదితర పైర్లపై చీడపీడల ఉధృతి పెరిగింది. దీంతో దిగుబడులు గణనీయంగా తగ్గేలా ఉంది. దీనికితోడు కొద్దిపాటి జల్లులు పడినా కందిలో పూత మొత్తం రాలిపోతుంది. రెలుపునకు వచ్చిన పొగాకు రంగు పూర్తిగా తగ్గిపోతుంది. ఇప్పటికే వివిధ పైర్లకు రూ.5 కోట్ల మేర నష్టం వాటిల్లినట్టు అంచనా. వాతావరణం ఇలాగే కొనసాగితే రైతులు భారీగా నష్టపోయే ప్రమాదం ఉంది.

379 హెక్టార్లలో మినుముకు దెబ్బ

ఒంగోలు కలెక్టరేట్ :బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో కురిసిన వర్షాలతో 379 హెక్టార్లలో మినుము దెబ్బతింది. కనిగిరి నియోజకవర్గంలోని పామూరు మండలంలో 15 గ్రామాల్లో 201 మంది రైతులు సాగు చేసిన మినుము పంట అకాల వర్షానికి దెబ్బతిన్నట్లు వ్యవసాయశాఖ అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. ఆ మేరకు ఉన్నతాధికారులకు నివేదికలు పంపారు.

పైర్లపై వాతావరణం!

వర్షం తక్కువ.. నష్టం ఎక్కువ..

దెబ్బతీస్తున్న మంగు పరిస్థితులు

- తెగుళ్లు, పురుగుల దాడి
- దిగుబడులపై తీవ్ర ప్రభావం
- తాజాగా అల్పపీడన ప్రభావంతో మరింత వానకు అవకాశం
- మరో రెండు రోజులు జల్లులు
- ఇప్పటికే రూ.5 కోట్ల మేర పంటలు నష్టపోయిన రైతులు


ముండ్లమూరు మండలం అగ్రహారంలో మిర్చికి ఆశించిన బొబ్బర తెగులు (ఇన్‌సెట్‌లో) ముడత పడిన ఆకులు

ఒంగోలు, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : పంట ఉత్పత్తుల ప్రక్రియలో డిసెంబరు నెల చాలా కీలకమైంది. ముందుగా వేసిన ఖరీఫ్‌లోని కంది, పత్తి, మిర్చి, వరి తదితర పైర్లు ప్రస్తుతం కాయ, కోత దశలో ఉంటాయి. రబీలో కీలకమైన పొగాకు, శనగ, మినుము, అలసంద, మొక్కజొన్న, మిర్చి తదితర సాగు దాదాపు పూర్తయ్యి ఎదుగుదల దశలో ఉంటాయి. సాధారణంగా జిల్లాలో నవంబరుతో వర్షాకాలం ముగుస్తుంది. డిసెంబరులో అడపాదడపా జల్లులు తప్ప వర్షాలు అంతగా ఉండవు. పగటిపూట ఒక మోస్తరు ఎండలు, రాత్రిపూట చలితో పాటు తెల్లవారుజామున మంచు కురుస్తుంది. ఈ తరహా వాతావరణం అన్నిరకాల పంటలకు ఉపయోగం. అయితే ఈ ఏడాది అందుకు పూర్తి భిన్నమైన పరిస్థితి నెలకొంది. ఈ నెలలో నాలుగైదు అల్పపీడనాలు, వాయుగుండాలు బంగాళాఖాతంలో ఏర్పడటంతో వాటి ప్రభావంతో జిల్లాలో వాతావరణ పరిస్థితి పూర్తిగా మారింది. తొలి వారంలో ఊహించని రీతిలో అకాల వర్షం కురిసింది.

సాధారణం మించి వాన

డిసెంబరు మొత్తం 43.5 మి.మీ సాధారణ వర్షపాతమైతే తొలివారంలోనే దాదాపు 75.0మి.మీపైగా నమోదైంది. తూర్పు, దక్షిణ ప్రాంతాలను ఒక రకంగా వర్షాలు ముంచెత్తాయి. పలు రకాల పైర్లు ఆ వర్షాలతో దెబ్బతినగా తెరపి ఇచ్చాక ఏదో రకంగా వాటిని కాపాడుకోవడం, ఇంకా పంటలు వేయని భూముల్లో సాగుకు రైతులు చర్యలు చేపట్టడంలో తలమునకలై ఉన్నారు. దాదాపు 20 రోజులుగా బంగాళాఖాతంలో వరుస అల్పపీడనాలు, వాయుగుండాలు ఏర్పడుతుండటం సాగు చర్యలకు ఆటంకంగా మారింది. ఈ వాయుగుండాల వల్ల వానలు అంతగా లేకపోయినప్పటికి వాటి ప్రభావంతో జిల్లాలో పగటిపూట వాతావరణం చల్లగా ఉంటోంది. నిత్యం పూర్తిగా మబ్బులు కమ్మి ఉంటున్నాయి. ఇక రాత్రి, పగలు తేడా లేకుండా తుఫాన్ తరహా గాలులు వీస్తున్నాయి. వీటి ప్రభావం పంటలపై ఎక్కువగా ఉంటోంది.


కురిచేడులో వర్షానికి వాలిపోయిన వరి

విరుచుకుపడుతున్న తెగుళ్లు

- విభిన్న వాతావరణంతో పంటలపై తెగుళ్లు పురుగులు దాడి తీవ్రమైంది. దాదాపు 60వేల ఎకరాల్లో జిల్లాలో మిర్చి తోటలు కాయ, కోత దశలో ఉండగా మొక్కలపై కుచ్చు, బొబ్బర, ఎండుకొమ్ము తెగుళ్లు అధికంగా సోకాయి. మందులు పిచికారీ చేసినా తగ్గడం లేదు. దీంతో పంట దిగుబడి సగానికి సగం తగ్గిపోయే పరిస్థితి ఏర్పడింది. సాధారణంగా ఎకరాకు 25 క్వింటాళ్ల దిగుబడి వచ్చే మిర్చి తోటలు ఈ తెగుళ్లతో అందులో సగం కూడా వచ్చే అవకాశం లేదంటున్నారు.
- పొగాకు తోటలపై కూడా రసం పీల్చే పురుగు, లద్దె పురుగుతో పాటు మొక్కలు కాండం వద్ద మల్లె పురుగు మొక్క ఎదుగుదలను హరిస్తున్నాయి. దీనికి తోడు వర్షాలు అనంతరం ఎండలు లేక పొలాలు ఆరకపోవడంతో పొగ మొక్కకు కొత్త వేర్లు వచ్చే అవకాశం లేక ఎదుగుదల లోపించింది. జిల్లాలో 84వేల ఎకరాలలో పొగాకు సాగు జరగ్గా సగం విస్తీర్ణంలో ఈ తరహా పరిస్థితి ఉంది. సాధారణంగా ఎకరాకు 8 నుంచి 10 క్వింటాళ్ల దిగుబడి రావాల్సి ఉండగా ప్రస్తుత పరిస్థితితో ఆరు క్వింటాళ్లు మించి వచ్చే అవకాశం లేదని భయపడుతున్నారు.
- తాజాగా బంగాళాఖాతంలో నెలకొన్న అల్పపీడన ప్రభావంతో మంగు వాతావరణం మరింతగా పెరిగి పైర్లను దెబ్బతీస్తోంది. కాయదశలో ఉన్న కంది లేతగా ఉన్న శనగ పంటలను రసం పీల్చే పురుగులు, శనగ, మినుము, అలసందలను పండాకు తెగుళ్లు వ్యాపించే ప్రమాదముంది.

డీఎంహెచ్‌వోగా వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరణ

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): డీఎంహెచ్‌వోగా డాక్టర్ టి.వెంకటేశ్వర్లు కలెక్టరేట్‌లోని జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయంలో బుధవారం ఉదయం పది గంటలకు బాధ్యతలు స్వీకరించారు. బాపట్లలో డీఐఓగా పనిచేస్తున్న ఆయనను పదోన్నతిపై డీఎంహెచ్‌వోగా నియమించిన విషయం తెలిసిందే. కాగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లును జిల్లాలోని వైద్యాధికారులతోపాటు కార్యాలయ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి బొకేలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య పరంగా జిల్లాను రాష్ట్రంలో ప్రథమస్థానంలో నిలిపే విధంగా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అందుకోసం వైద్యాధికారులను సమన్వయం చేసుకుంటూ ముందుకు పోతానని ఆయన తెలిపారు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల సహకారంతో వైద్యశాఖ ప్రతిష్టను ఇనుమడింపజేసే విధంగా కృషిచేస్తానని తెలిపారు.


బాధ్యతలు స్వీకరిస్తున్న డీఎంఅండ్‌హెచ్‌వో వెంకటేశ్వర్లు

కవ్విస్తున్న వైసీపీ శ్రేణులు

- జగన్ బర్త్‌డే సందర్భంగా 'రాక్షస మూకలను అంతమొందిస్తాం' అని హెచ్చరికలతో ఫ్లెక్సీలు
- పొన్నలూరులో మీసాలు మెలేస్తూ ఫొటోలు
- కేసు నమోదు చేస్తామని ఎస్ఐ హెచ్చరిక

7


క్లాపేటలో ఆకట్టుకుంటున్న క్రీస్తు జననం సెట్టింగు


జేఎంబీ చర్చిలో పాస్టర్ ఆగస్టీన్ వాక్యోపదేశం


ఏసు గీతాలను ఆలపిస్తున్న విశ్వాసులు


దైవసందేశం ఇస్తున్న పాస్టర్ కెనడీ

భక్తిశ్రద్ధలతో క్రిస్మస్

- చర్చిలలో ప్రత్యే ప్రార్థనలు
- దైవ సందేశం ఇచ్చిన పాస్టర్లు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు


కొప్పోలురోడ్డులోని బృందావనకాలనీలో నృత్యప్రదర్శన


చీమకుర్తిలో మహిళలకు చీరలను పంపిణీ చేస్తున్న రాజసులోచన


దాసరెడ్డిపాలెంలో దుస్తులు అందజేస్తున్న పాస్టర్ సాల్మన్

ఒంగోలు(కల్చరల్), డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): ఒంగోలు నగరంలో బుధవారం క్రిస్మస్ సంబరాలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా పలు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. జ్యువెట్ మెమోరియల్ బాప్టిస్టు (జేఎంబీ) చర్చిలో సీనియర్ సంఘ కాపరి డీజే.ఆగస్టీన్ వాక్య పరిచయం చేయగా, నగరానికి చుట్టు పక్కల గ్రామాలకు చెందిన క్రైస్తవులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. పలువురు చిన్నారులు శాంతాక్లాజ్ వేషధారణలతో చూపరులను ఆకట్టుకున్నారు. మరోవైపు సంఘకాపరి తేళ్ల జాన్ కెనడి ఆధ్వర్యంలో సైతం వాక్య పరిచయం జరిగింది. ఇక పాత మార్కెట్ దగ్గర ఉన్న సెయింట్‌థెరిస్సా చర్చిలో పాస్టర్ డీఎస్.పాల్ వాక్యోపదేశం చేశారు. ఈ సందర్భంగా బాల ఏసుప్రభువును పలువురు ముద్దాడి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా నగరంలోని స్థానిక ఎన్టీఆర్ కాలనీ, ఇందిరమ్మకాలనీ, నెహ్రూనగర్, క్లాపేట, కబాడిపాలెం, నీలంపాలెం, మామిడిపాలెం, సంజయ్‌గాంధీ కాలనీ తదితర ప్రాంతాలలో ఉన్న చర్చిలలో క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పలు చోట్ల పేదలకు అన్నదానం జరిగింది.

ఒంగోలు(రూరల్): ఒంగోలు నగరం కొప్పోలురోడ్డులోని బృందావన గార్డెన్ కాలనీలో గల బేతస్తవర్షిప్ చర్చిలో బుధవారం క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పాస్టర్ చైతన్యప్రభుకుమార్ దేవుని సూక్తులు తెలిపారు. అనంతరం బాలబాలికలు నృత్యప్రదర్శన చేశారు. నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించి పంపిణీ చేశారు. పాస్టర్ అక్కాతెరసా పాల్గొన్నారు

నాగులుప్పలపాడు: క్రిస్మస్ పండుగను మండలంలో క్రైస్తవులు బుధవారం అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా సంఘకాపరులు దైవ సందేశం వినిపించారు. ఉప్పుగుండూరు ఎల్‌ఈఎఫ్ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాస్టర్ ఏసుప్రసాద్ దైవ సందేశం ఇచ్చారు. పండ్లు, స్వీట్లు పంచారు. రాత్రి పలు గ్రామాల్లోని చర్చిల వద్ద క్రిస్మస్ నాటికలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఉప్పుగుండూరు క్రిస్టియన్‌క్లబ్ ఆధ్వర్యంలో చిన్నారులు, యువత నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. తిరువూరు టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అందించిన దుస్తులను క్రీస్తు సంఘం చర్చిలోని బాలికలకు పాస్టర్ చేతులమీదుగా అందించారు.

చీమకుర్తి: క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని చీమకుర్తి పట్టణంలోని క్రిస్టియన్‌పాలెం బ్యూలా ప్రార్థనా మందిరంలో బుధవారం చీరలు పంపిణీ చేశారు. భారతి సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షురాలు పాటిబండ్ల రాజసులోచన ఆధ్వర్యంలో వాటిని అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పాటిబండ్ల గంగయ్య, శారద, దానమ్మ, సంఘకాపరి అట్లూరి జీవన్‌కుమార్, అబ్రహం పాస్టర్ పాల్గొన్నారు.


ఉప్పుగుండూరు, మద్దిపాడులో దైవసందేశం ఇస్తున్న పాస్టర్లు

కొండపి: క్రిస్మస్‌ను పురస్కరించుకుని మండలంలోని క్రైస్తవులు బుధవారం చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పాస్టర్లు ఏసుక్రీస్తు సందేశాన్ని వినిపించారు. పేదలకు దుస్తులు, దుప్పట్లు, ఆహారం అందజేశారు. కొండపి గ్రామ పంచాయతీలోని దాసరెడ్డిపాలెం హెచ్‌సీఎం చర్చిలో పాస్టర్ సాల్మన్ సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

మద్దిపాడు: మండలంలోని క్రైస్తవులు క్రిస్మస్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. మద్దిపాడు తెలుగు బాప్టిస్ట్ విఇలియం కేరి చర్చ్ పాస్టర్ రెబ్బవరపు అబ్రహం ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. కార్యక్రమంలో పాటిబండ్ల లాభాన్, సుజాతమ్మ, పాటిబండ్ల డేవిడ్ తదితరులు పాల్గొన్నారు. పెద్దకొత్తపల్లి చర్చిలో సుశాంత్ రావు ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు జరిగాయి. బసవన్నపాలెంలో పాస్టర్ శ్యాంబాబు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మద్దిపాడులో బూరగ ప్రసాద్ మాధవి ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి పిల్లలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఇమ్మానియేల్ చర్చ్ పాస్టర్ శ్యాంబాబు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. పలు గ్రామాల్లో క్రిస్మస్ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

జిల్లాలో 6.9 మి.మీ వర్షపాతం

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో జిల్లావ్యాప్తంగా ఒక మోస్తరు వర్షం కురిసింది. బుధవారం ఉదయానికి గడిచిన 24గంటల్లో 6.9 మి.మీ. వర్షపాతం నమోదైంది. కొండపి మండలంలో 17.2, పుల్లలచెరువు 16.0, కొత్తపట్నం 15.6, సంతనూతలపాడు 11.8, తాళ్ళూరు 11.6, ముండ్లమూరు 11.2, యర్రగొండపాలెం 10.6, ఒంగోలు 10.6, చీమకుర్తి 10.2, మిగిలిన మండలాల్లో 9.8 నుంచి 2.0 మి.మీ. వరకు వర్షం కురిసింది.

నేడు వంగవీటి రంగా వర్ధంతి


సమావేశంలో మాట్లాడుతున్న సంజీవరావు

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): కాపుల ఆశాజ్యోతి వంగవీటి మోహనరంగా 36వ వర్ధంతి కార్యక్రమాలు గురువారం జిల్లాకేంద్రమైన ఒంగోలులో ఘనంగా నిర్వహిస్తున్నట్లు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కిలరాల సంజీవ్‌కుమార్ తెలిపారు. స్థానిక సంఘ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రంగా వర్ధంతి సందర్భంగా భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి అనంతరం రామనగర్‌లోని రంగా విగ్రహానికి నివాళులర్పించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యఅతిథులుగా ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, జనసేన పార్టీ అధ్యక్షుడు షేక్ రియాజ్‌లు హాజరవుతారని పేర్కొన్నారు. కాపులందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు సంఘ నాయకులు పాల్గొన్నారు.

మోటార్‌సైక్లిస్టుకు గాయాలు


గాయపడిన సుబ్బారావు

నాగులుప్పలపాడు, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): లారీని, ద్విచక్ర వాహనం ఢీకొని ఒకరు గాయపడిన సంఘటన నాగులుప్పలపాడు సమీపంలోని ఇంకొల్లు మూల మలుపు వద్ద జరిగింది. అందిన వివరాల మేరకు, బుధవారం చదలవాడ గ్రామానికి చెందిన రావూరి సుబ్బారావు ఉప్పుగుండూరు నుంచి ద్విచక్రవాహనంపై స్వగ్రామం వెళుతున్నాడు. ఈ క్రమంలో నాగులుప్పలపాడు సమీపంలోని కోకిల కోల్డుస్టోరేజ్ వద్ద నుంచి ఇంకొల్లు వెళ్లేందుకు జాతీయ రహదారి దాటుతున్న లారీని ఢీకొని గాయపడ్డాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం 108వాహనంలో ఒంగోలు రిమ్స్‌కు తరలించి కేసు నమోదు చేశారు.

వైద్యశాఖ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): వైద్యశాఖ ఉద్యోగుల సంఘం ప్రచురించిన నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి టి.వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. స్థానిక కలెక్టరేట్‌లోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో బుధవారం రాష్ట్ర ఎన్‌హెచ్‌ఎం జేఏసీ జనరల్ సెక్రటరీ సీహెచ్.ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో క్యాలెండర్లు, డైరీని ఆయన విడుదల చేశారు. ఇదే స్ఫూర్తితో ఉద్యోగులు కష్టపడి పనిచేసి వైద్యశాఖకు మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.ఏడుకొండలు, సభ్యులు పాల్గొన్నారు.

మనుధర్మం ప్రతుల దహనం

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : కుల నిర్మూలనా పోరాట సమితి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మనుధర్మం శాస్త్ర ప్రతులను బుధవారం స్థానిక కలెక్టరేట్ ఎదురుగా ఉన్న అంబేడ్కర్ విగ్రహం వద్ద దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎం.జార్జి మాట్లాడుతూ 1927 డిసెంబరు 25న డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ గుక్కెడు మంచినీటి కోసం దళితులను సమీకరించి చెరువు పోరాటం నిర్వహించిన రోజని చెప్పారు. కార్యక్రమంలో ఓపీడీఆర్ రాష్ట్ర అధ్యక్షుడు చావలి సుధాకర్‌రావు, నాయకులు జె.కోటి, కరవది సుబ్బారావు, దాసరి సుందరం, బి.సుబ్బారావు, తోరటి ఆనంద్, జి.నరసింహారావు, అబ్దుల్‌సత్తార్, రాంబాబు, నరసింహారావు పాల్గొన్నారు. ముందుగా అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. అలాగే దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు ఆధ్వర్యంలో స్థానిక హెచ్‌సీఎం కళాశాల వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహం వద్ద 97వ మనుస్మృతి ప్రతుల దహన సంస్కారాలను నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సుబ్రహ్మణ్యం, కాకుమాను రవి, దేవరపల్లి వెంకటరమణయ్య, ముత్తన పోతురాజు, కసుకుర్తి ప్రసాద్ పాల్గొన్నారు.

డాక్టర్ నరసింహారావు సేవలు ఆదర్శనీయం


కుట్టుమిషన్లను అందజేస్తున్న క్లబ్ ప్రతినిధులు

చీమకుర్తి, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): చీమకుర్తి కంటి డాక్టర్‌గా పేరొందిన ఎంవీఎల్.నరసింహారావు అందించిన సేవలు ఆదర్శనీయమని డాక్టర్ బి.జవహర్ కొనియాడారు. చీమకుర్తిలోని జవహర్ ఆసుపత్రి ఆవరణలో నరసింహారావు 104వ జయంతి వేడుకలు బుధవారం లయన్స్‌క్లబ్ ఆఫ్ చీమకుర్తి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ చలువాది బదరినారాయణ, మాజీ డిస్ట్రిక్ గవర్నర్ విజయకుమార్‌రెడ్డిలు నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదుపరి పలుసేవా కార్యాక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మారం వెంకారెడ్డి, నూనె హేమసుందరం, చలువాది రమేష్, రహమాన్, ఏడుకొండలు, నరసింహారావు, గంగయ్య పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

మద్దిపాడు, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో యువకునికి గాయాలయ్యాయి. బుధవారం ఏడుగుండ్లపాడు సమీపంలో మేదరమెట్లకు చెందిన పి.శ్రీనివాసరావు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా అదుపు తప్పి కింద పడి గాయాలు కాగా ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

అనాథలకు దుప్పట్లు పంపిణీ


దుప్పట్లను పంపిణీ చేస్తున్న దాతలు

కొండపి, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): కొండపి గ్రామ పంచాయతీలోని కట్టావారిపాలెం గ్రామంలో స్థానిక స్వచ్ఛంద సేవాసంస్థ 'మన ఊరి వికాసం' ఆధ్వర్యంలో అనాథలకు బుధవారం దుప్పట్లు పంపిణీ చేశారు. వ్యవస్థాపక అధ్యక్షుడు ధర్మవరపు ప్రసాద్, సభ్యుడు చింతల వెంకటఅఖిల్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.

నేడు మండల సమావేశం

ఒంగోలు(రూరల్), డిసెంబరు25(ఆంధ్రజ్యోతి): ఒంగోలు మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 26వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు మండల సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీవో శేషుబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ మల్లికార్జునరెడ్డి అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీ, మండల అధికారులు హాజరుకావాలని ఆయన కోరారు.

ఘనంగా వాజ్‌పేయి శత జయంతి


నివాళులర్పిస్తున్న నాయకులు

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ అటల్ బిహారీ వాజ్‌పేయి 100వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక మౌర్యాఇన్ కాన్ఫరెన్స్‌హాలులో బుధవారం వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశానికి వాజ్‌పేయి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు షేక్ ఖలీఫాతుల్లాబాషా, తోగంటి శ్రీనివాస్‌చౌదరి, మాకినేని అమరసింహం, రాయపాటి అజయ్‌కుమార్, రావులపల్లి నాగేంద్రయాదవ్, కేసిన రమేష్, కొమ్ము శ్రీనివాసరావు, జైకృష్ణనాయుడు, హేమంత్‌వర్మ తదితరులు పాల్గొన్నారు. అలాగే బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వైసీ.యోగయ్యయాదవ్ ఆధ్వర్యంలో స్థానిక కేబీ కాన్ఫరెన్స్‌హాలులో జరిగిన వాజ్‌పేయి శత జయంతి వేడుకల్లో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శిరసనగండ్ల శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా హాజరై ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు సీతారామయ్య, గుర్రం రంగనాథ్, అనిల్, గ్రంధి సత్యనారాయణ, కాటా రాధాకృష్ణమూర్తి, తిరుమల, సుధాకర్, నాగేశ్వరరావు, ధనిశెట్టి రాము, పవన్‌కుమార్, మతంపల్లి దుర్గేష్, రాజశేఖర్, కోలా వాసు, సంజీవకుమార్ పాల్గొన్నారు.

నూతన వాహన చట్టాన్ని రద్దు చేసేలా చూడాలి


ఎంపీ మాగుంటకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): కేంద్రప్రభుత్వం మోటార్ వాహనాల చట్టం-1988ని సవరణలు చేస్తూ 2023లో బీఎన్ఎస్ క్లాజు ద్వారా ఏదైనా వాహనం ప్రమాదం జరిగి వ్యక్తి చనిపోతే ఎఫ్ఐఆర్‌లో డ్రైవర్ వాహనాన్ని నిర్లక్ష్యంగా నడపారని కేసులు నమోదు చట్టాన్ని రద్దు చేసేలా చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘాల నాయకులు కోరారు. ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక రామనగర్‌లోని మాగుంట కార్యాలయంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డిని కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. మోటార్ రంగం ద్వారా దేశంలోని 142 కోట్ల మంది తినేందుకు, రైతులు పండించిన ధాన్యం, కూరగాయలు, పండ్లు, సరుకులు, ప్రయాణికులను రోడ్డు మార్గాన రవాణా చేస్తున్న డ్రైవర్లను బాధ్యులను చేయడం తగదన్నారు. ఈ చట్టం వల్ల డ్రైవర్లకు తీవ్ర నష్టం జరిగే ప్రమాదం ఉన్నందున దానిని ఉపసంహరించుకునే చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి జి.శ్రీనివాసులు, ఎండీ.బేగ్, సుబ్బారావు, తంబి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

సంతనూతలపాడు, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): సంతనూతలపాడులో సేవా సంకల్ప్ ట్రస్టు ఆధ్వర్యంలో బుధవారం ఎన్ఆర్ఐ వి.పర్థిక జన్మదినం సందర్భంగా పలువురు పేదలకు అన్నదానం చేశారు. అలాగే అవసరమైన వారికి మందులను అందజేశారు. ట్రస్టు ఫౌండర్ పాతూరిసంపత్‌ను ట్రస్టు ప్రతినిధులు మొమెంటో అందజేసి ఘనంగా దుశ్శాలువతో సత్కరించి ఆయన సేవలను అభినందించారు. కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ శనగల వెంకటరమణ, ట్రస్టు సభ్యులు పీఎస్ఎస్.చౌదరి, హసీనాబేగం, కె.వెంకటేశ్వర్లు, మల్లారెడ్డి, శ్రీనివాసరావు, సుబ్బయ్య, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ భీష్ముడు పోతుల చెంచయ్య

వర్ధంతి సభలో కొనియాడిన వక్తలు ● నివాళులర్పించిన మంత్రి స్వామి, ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల, మారిటైం చైర్మన్ సత్య


నివాళులర్పిస్తున్న మంత్రి స్వామి, ఎంపీ మాగుంట, చైర్మన్ సత్య, ఎమ్మెల్యే దామచర్ల తదితరులు


నిత్యావసర సరకులు అందజేస్తున్న మంత్రి స్వామి

టంగుటూరు, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : రాజకీయ భీష్ముడు పోతుల చెంచయ్య అని పలువురు వక్తలు కొనియాడారు. టంగుటూరుకు చెందిన జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షుడు పోతుల చెంచయ్య 28వ వర్ధంతి టంగుటూరులో బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రివర్యులు డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఒంగోలు ఎంఎల్ఏ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దామచర్ల జనార్ధన్ హాజరయ్యారు. వీరు మాట్లాడుతూ ఆ రోజుల్లోనే చెంచయ్య జిల్లా పరిషత్ చైర్మన్‌గానూ, సమితి అధ్యక్షుడిగానూ ఉంటూ ఎందరో పేదలకు ఉద్యోగఅవకాశాలు కల్పించారని, ఆయన చేసిన ఈ సహకారంతో అనేక మంది జీవితాల్లో వెలుగులు విరజిమ్మాయని అన్నారు. తన సోదరుడు దివంగత మాగుంట సుబ్బరామిరెడ్డితో పోతుల చెంచయ్యకు మంచి అనుబంధం ఉండేదని, సుబ్బరామిరెడ్డి ఎంపీగా పోటీ చేసిన సందర్భంలో ఆయన విజయానికి ఎంతగానో పాటుపడ్డారని ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి తెలిపారు. తమ తాతగారైన దామచర్ల ఆంజనేయులుతో పోతులకు రాజకీయ, ఆర్థిక, వ్యాపార సంబంధాలు కొనసాగాయని, వారు జీవించి ఉన్నంతకాలం ఎలాంటి అసమానతలకు తావులేకుండా వారివురు తమ సంబంధాలు కొనసాగించారని దామచర్ల మనుమళ్లు సత్య, జనార్ధన్ వివరించారు. పోతుల గృహానికి రాగానే మంత్రి డాక్టర్ స్వామి, ఎంపీ మాగుంట, మారిటైబోర్డు చైర్మన్ సత్య, ఒంగోలు ఎమ్మెల్యే జనార్దన్ అక్కడే ఉన్న పోతుల చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఇంటి వద్ద కార్యక్రమం ముగియగానే అందరూ పురంసెంటర్, బస్టాండ్ సెంటర్‌లో ఉన్న పోతుల చెంచయ్య విగ్రహాల వద్దకు చేరుకుని నివాళులర్పించారు. కార్యక్రమంలో టంగుటూరు మాజీ సర్పంచ్ బెల్లం జయంత్‌బాబు, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్, టీడీపీ మండల అధ్యక్షుడు కామని విజయకుమార్ పాల్గొన్నారు.

కార్మికులకు నిత్యావసరాల పంపిణీ

పోతుల చెంచయ్య వర్ధంతి సందర్భంగా బుధవారం టంగుటూరులోని పోతుల రామారావు గృహంలో పారిశుధ్య కార్మికులకు, పలువురు పేదలకు నిత్యావసరాల పంపిణీ చేశారు. మొత్తం 100 మందికి అందజేశారు.

ఎమ్మెల్యే బీఎన్‌కు పలువురి క్రిస్మస్ శుభాకాంక్షలు


ఎమ్మెల్యే బీఎన్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న లక్ష్మీవరప్రసాద్, నాగేశ్వరరావు, నాయకులు

నాగులుప్పలపాడు, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): క్రిస్మస్ పురస్కరించుకుని ఎమ్మెల్యే బీఎన్. విజయ్‌కుమార్‌కు కూటమి నాయకులు, అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం ఒంగోలులోని బీఎన్ కార్యాలయంలో ఎమ్మెల్యే విజయ్‌కుమార్‌ను మండల టీడీపీ నాయకులు కాకర్ల లక్ష్మీవరప్రసాద్, కొల్లా ఆంజనేయులు, కరుణాకర్, జనసేన ఎంపీటీసీ పమిడిముక్కల శివకృష్ణ, నాగరాజు, నాగేశ్వరరావు, కొంజేటి ధనుష్, సాయిచరణ్, రూరల్ సీఐ ఎన్ శ్రీకాంత్‌బాబు, ఎస్ఐ శ్రీకాంత్ తదితరులు కలిసి బొకేలు అందించారు. అనంతరం వారి సమక్షంలో ఎమ్మెల్యే బీఎన్ క్రిస్మస్ కేక్‌ను కట్ చేశారు.

మద్దిపాడు: ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్‌ను క్రిస్మస్ సందర్భంగా టీడీపీ సీనియర్ నేతలు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, ఊదరగుడి ఆనందరావు, తలతోటి సుధాకర్ బాబు, రవికిరణ్‌లు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

చెస్ చాంపియన్‌షిప్‌లో తృతీయస్థానం



బహుమతిని అందుకుంటున్న కుమారస్వామి

ఒంగోలు విద్య, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : జంగారెడ్డిగూడెంలో ఈనెల 24, 25తేదీల్లో జరిగిన రాష్ట్ర స్థాయి రాపిడ్ చెస్ చాంపియన్ షిప్‌లో జిల్లాకు చెందిన సీనియర్ ప్లేయర్ పోలూరి కుమారస్వామి తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. గతంలో జిల్లా రాపిడ్ చెస్ చాంపియన్‌షిప్‌లో మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. కాగా వచ్చే ఏడాది ఫిబ్రవరి 20నుంచి 23వతేదీ వరకు ఝార్ఖండ్‌లో జరిగే రాపిడ్ నేషనల్ సీనియర్ చెస్ చాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొనున్నారు. రాష్ట్రస్థాయిలో తృతీయస్థానం సాధించిన కుమారస్వామిని పలువురు అభినందించారు.

చప్టాలు అధ్వానం

వరదలు వస్తే రాకపోకలు బంద్ ● తరచూ ప్రమాదాలు

హైలెవల్ వంతెన కోసం కొత్తమామిడిపాలెంవాసుల డిమాండ్


గోతులమయంగా మారిన చప్టా

ఒంగోలు(రూరల్), డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): ఒంగోలు నుంచి కొత్తమామిడిపాలెం వెళ్లే రోడ్డులోని చప్టాలు అధ్వానంగా మారాయి. ఈ చప్టా సుమారు ఒక్కోటి 100 మీటర్లు పొడవు ఉంటాయి. అయితే ఈ చప్టాలపై ప్రమాదకరంగా గుంతలు ఏర్పడటంతో వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ఈ చప్టాలపై పూర్తిగా పగుళ్లు ఏర్పడి భారీ గుంతలు ఏర్పడ్డాయి. దీంతో వాహనాల రాకపోకలు సాగించడానికి ఇబ్బందిపడుతున్నారు. ఇక వర్షాకాలంలో చిన్నపాటి వర్షం కరిసినా ఈ చప్టాలపై వరద ప్రవాహం ఎక్కువగా ఉంటుంది. పలుసార్లు నీటి ప్రవాహం జరిగే సమయంలో ఈ గుంతలు తెలియక వాహనదారులు వాగుల్లో పడి కొట్టుకు పోయిన సందర్భాలు ఉన్నాయని కొత్తమామిడిపాలెం గ్రామస్థులు చెబుతున్నారు. పలువురు మృత్యువాత పడ్డారని, అయినా అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదని వారు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చప్టాలను తొలిగించి హైలెవల్ వంతెనలు నిర్మించి తమ వెతలు తీర్చాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ఉత్సాహంగా క్రిస్మస్ సంబరాలు


సంతనూతలపాడులో జరిగిన ప్రార్థనలో పాల్గొన్న క్రైస్తవులు

సంతనూతలపాడు, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): సంతనూతలపాడుతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం పాస్టర్లు దేవుని వాక్యాన్ని వినిపించారు. తదనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. గుమ్మళంపాడు చర్చిలో జరిగిన వేడుకల్లో జడ్పీటీసీ డి.రమణమ్మ, మాజీ సొసైటీ అధ్యక్షులు యలమందారెడ్డి, శివరామయ్య, మండల కన్వీనర్ డి.చెంచిరెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు : ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్‌ను బుధవారం క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని ఒంగోలులోని ఆయన నివాసంలో రూరల్ సీఐ శ్రీకాంత్, మద్దిపాడు ఎస్ఐ శివరామయ్యలు కలిశారు. ఈ సందర్భంగా బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

పోరుబాట కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

సంతనూతలపాడు, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా రాష్ట్ర వైసీపీ ఆదేశాల మేరకు ఈనెల 27న మండలంలో వైసీపీ ఆధ్వర్యంలో జరుగుతున్న పోరుబాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల పార్టీ కన్వీనర్ డి.చెంచిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం సంతనూతలపాడులో వాల్‌పోస్టర్లు ఆయన ఆవిష్కరించారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరుకావాలని ఆయన కోరారు.

సొంత కుటుంబ సభ్యులు మృతి చెందితేనే కొద్దికాలానికి మరిచి పోయే పరిస్థితులు నెలకొన్న సమాజం ఇది..!

తమ కళ్లెదురు గెంతుతూ, ఆడుతూ ఉండి మృతి చెందిన కోతులకు సంయుక్తంగా సమాధులు కట్టించిన రెండు గ్రామాల ప్రజల కథ ఇది..!

అంతేగాదు.. ఏటా ఆంజనేయస్వామికి పూజలు చేయడమేగాక ఆయనకు ప్రతిరూపంగా భావించే వానరాల సమాధులకూ పూజలు చేసి తమ భక్తిని చాటుకుంటున్న గాథ ఇది...!



కుందుర్తి-పరిటావారిపాలెం మధ్య చెరువు కట్ట వద్దకోతుల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన సమాధులు(ఫైల్)



వానరాలకూ సమాధులు

- గ్రామంలో తిరిగి మృతి చెందిన మూడు కోతులకు గుర్తుగా సమాధులు
- వాటిపై అభిమానం చాటు కున్న రెండు ఊళ్ల ప్రజలు

సంతమాగులూరు మండలం లోని కుందుర్తి, పరిటాలవారిపా లెంల మధ్య చెరువే సరిహద్దు. ఆ అయితే ఆ రెండు గ్రామాలు ఓ ప్రత్యేకతను సొంతం చేసుకు న్నాయి. ఆ గ్రామాల్లో ఇరవైఏళ్ల క్రితం వరకు మూడు కోతులు ఉండేవి. ఐదారేళ్ల వ్యవధిలో మూడు కోతులు మృతి చెందాయి. తొలుత పరిటాలవారిపాలెంలో కోతి మృతి చెందటంతో గ్రామస్థులు అందరూ కలిసి ఊరేగించి రెండు గ్రామాల మధ్య చెరువు గట్టుపై ఉన్న ఆంజ నేయస్వామి దేవాలయం సమీ పంలో పూడ్చి పెట్టి సమాధి కట్టిం చారు. అనంతరం మరో రెండు కోతులు కుందుర్రు గ్రామంలో మృతి చెందటంతో వాటిని కూడా మొదట కోతి సమాధి పక్కనే పూడ్చిపెట్టి వాటికీ సమాధులు కట్టించారు.
పక్కపక్కనే మూడు సమాధులు ఉన్నాయి. ఏటా ఆంజనేయస్వామి తిరుణాళ్ల జరిగే సమయంలో ఆ సమాధులను కూడా శుభ్రం చేసి పూజలు చేస్తుంటారు. ప్రస్తుతం ఎన్ఆర్ఐ, దాతల సహకారంతో అంజనేయస్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేస్తున్నారు. చుట్టూ ప్రహరీ నిర్మాణం జరుగుతోంది. ఆ ఆ పనులు పూర్తయిన తరువాత కోతుల సమాధులు ఉన్న ప్రాంతాన్ని కూడా అభివృద్ధి చేసేం దుకు దాతలు సిద్ధం అవుతున్నారు. కోతులకు సమాధులు కట్టించడమే గాక ఏటా పూజలు చేస్తుండడం పట్ల ఆ గ్రామాల ప్రజలకు వాటిపై ఉన్న అభిమానం చాటుతుంది.

అద్దంకి, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి)

పావనమూర్తి

ఓ సర్పంచ్.. పర్యావరణ పరిరక్షణకు పరితపిస్తున్నాడు. గ్రామంలో రోజురోజుకూ క్షీణిస్తున్న పచ్చదనాన్ని పెంపొందించేందుకు కంకణం కట్టుకున్నాడు. చుట్టూ పరిశ్రమలతో గ్రామం అభివృద్ధి చెందుతున్నప్పటికీ.. అదే సమయంలో స్వచ్ఛమైన గాలి అరుదుగా మారింది. ఈ క్రమంలో సొంత నిధులు లక్ష రూపాయలు ఖర్చుపెట్టి గ్రామం చుట్టూ మొక్కలు పెంచే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దీనికి గ్రామస్థుల సహకారమూ తోడుకావడంతో రెండురోజుల నుంచి మొక్కలను విరివిగా నాటుతున్నారు.



వేమవరం వద్ద రోడ్ల వెంబడి పెద్ద ఎత్తున నాటిన మొక్కలు

- పచ్చదనం వైపు వేమవరం పంచాయతీ పరుగులు
- గ్రామం చుట్టూ మొక్కల పెంపకం
- పండ్లతో పాటు పూల మొక్కలు నాటిస్తున్న సర్పంచ్



రోడ్ల వెంబడి నాటిస్తున్న మొక్కలు

బల్లికురవ, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వేమవరం గ్రామం గ్రానైట్ పరిశ్రమల ఖిల్లాగా ఎదిగింది. చుట్టూ పరిశ్రమలు ఉండడంతో అదే స్థాయిలో కాలుష్యం కూడా పెరుగుతోంది. దీనికి విరుగుడుగా సర్పంచ్ ధూళిపాళ్ల వెంకటసుబ్బయ్యచౌదరి గ్రామం చుట్టూ పచ్చదనాన్ని పెంచాలని నిర్ణయించుకున్నాడు. సొంత నిధులు లక్ష రూపాయలతో జామ, నేరేడు, మామిడి, పలు రకాల పూల మొక్కలు 750కుపైగా తెప్పించి ఉపాధి హామీ పథకం కూలీలచేత గ్రామం నలువైపులా రోడ్లకిరువైపులా నాటిస్తున్నారు. సర్పంచ్ ఆశయానికి గ్రామస్థుల సహకారం తోడవడంతో రెండురోజుల నుంచి ఈ కార్యక్రమం దిగ్విజయంగా సాగుతోంది. రోజూ మొక్కలను నీరు పెట్టటంతో పాటు అవి పెరిగే వరకు పటిష్ఠ చర్యలు చేపడతామని సర్పంచ్ తెలిపారు. అవి పెరిగితే గ్రామంలో పొల్యూషన్ ప్రభావం కూడా తగ్గుతుందని చెప్పారు.



మరమ్మతుల కోసం మూతపడ్డ రైల్వేగేటు

ట్రాక్‌ల మరమ్మతులతో మూతపడ్డ రైల్వే గేటు

చీరాల, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : అగ్నిప్రమాదశాఖ కార్యాలయం సమీపంలోని రైల్వే ట్రాక్ మరమ్మతుల నేపథ్యంలో రైల్వే గేటును మూసివేశారు. ఈ నెల 30వ తేదీ వరకు మరమ్మతులు కొనసాగుతాయని రైల్వే అధికారులు చెప్తున్నారు. దీంతో రైల్వే గేటుకు ఆవతలవైపు ఉన్న పలు వార్డుల ప్రజల రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. మరమ్మతులకు సంబంధించే.. ఎక్కువ రోజులు రాకపోకలకు ఆటంకం ఏర్పడడంతో ప్రతిపాదనల దశలో ఉన్న ఆర్‌వోబీ (రైల్ ఓవర్ బ్రిడ్జి) నిర్మాణం ఎప్పుడు చేపడతారనే కోణంలో ఆయా ప్రాంతాల ప్రజలు చర్చించుకుంటున్నారు. అందుకు అనుగుణంగా ఆర్‌వోబీ నిర్మాణానికి సంబంధించి నిధులు మంజూరు ఇతరత్రా అనుమతులు తదితరాలకు సంబంధించి శీఘ్రగతిన చర్యలు చేపట్టి పూర్తి చేయాలన్నారు.

రోజు తిరిగి రావల్సి వస్తోంది

- సింహాద్రి, రిక్షాపుల్లర్, వైకుంఠపురం, చీరాల



రెక్కాడితేగానీ డొక్కాడని బడుగు జీవులం. రిక్షా కడితేనే పొయ్యిలో పిల్లి లేచేది. వయస్సు ఆరు పదులు దాటింది. రైల్వే ట్రాక్ మరమ్మతుల కోసం గేటును మూసివేశారు. చుట్టూ తిరిగి టౌన్‌లోకి రావడం కష్టంగా ఉంది. 30వ తేదీ వరకు పనులు చేస్తారని చెప్తున్నారు. అప్పటి వరకు మాకు ఈ తిప్పలు తప్పవు.

పరీక్షా పే చర్చ కార్యక్రమానికి పేర్లు నమోదు చేసుకోవాలి

సంతనూతలపాడు, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పరీక్షా పే చర్చ కార్యక్రమంలో జిల్లాలోని 6 నుంచి 12వ తరగతి వరకు చదివే విద్యార్థులు తమ పేర్లను నమోదు చేయించుకోవాలని మైనంపాడు డైట్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.సుబ్బారావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. నమోదు చేయించుకుంటే ప్రధాన మంత్రి నరేంద్రమోదీతో జరిగే చర్చలో పాల్గొన వచ్చన్నారు. ఇందుకోసం ప్రభుత్వం ఇచ్చిన వెబ్‌సైట్ లింకు ద్వారా వచ్చే ఏడాది జనవరి 14లోపు నమోదు చేసుకోవాలని కోరారు. అన్ని మండలాల ఎంఈవోలు, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు విద్యార్థులకు తెలిపి కేంద్రప్రభుత్వం ఇచ్చిన వెబ్‌సైట్ లింకుద్వారా రిజిస్టర్ చేసుకునేలా చూడాలన్నారు. హెచ్‌టీటీపీఎస్:// ఐఎన్ఎన్ఓవీఏటీఐఎన్‌డీఐఏ/ఎంవైజీవోవీ.ఇన్‌లో పేర్లు నమాదు చేసుకోవాలి.

కవ్విస్తున్న వైసీపీ శ్రేణులు

- జగన్ బర్త్‌డే సందర్భంగా 'రాక్షస మూకలను అంతమొందిస్తాం' అని హెచ్చరికలతో ఫ్లెక్సీలు
- పొన్నలూరులో మీసాలు మెలేస్తూ ఫొటోలు
- నిలువరించి తొలగించిన ఎస్సై
- కేసు నమోదు చేస్తామని హెచ్చరిక



రెచ్చగొట్టే విధంగా ఫ్లెక్సీలపై రాసిన రాతలు

పొన్నలూరు, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పలు గ్రామాల్లో వైసీపీ కార్యకర్తలు రెచ్చిపోతున్నారు. టీడీపీ శ్రేణులను రెచ్చగొడుతూ పలు గ్రామాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారు. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెడుతున్న వైసీపీ శ్రేణులపై పోలీసులు కేసులు నమోదు చేస్తుండటంతో రూటు మార్చి ఫ్లెక్సీలపై తప్పుడు రాతలు రాసి రెచ్చగొట్టే కార్యక్రమాలకు తెరదీశారు. గతంలో వైసీపీ పాలనలో ప్రెస్ మీట్ పెట్టిన అప్పటి తెలుగు మహిళా సంఘం నాయకురాలు, ఇప్పటి హోం మంత్రి వంగలపూడి అనితపై కూడా ఫేస్‌బుక్ లైవ్‌లో ఈ మండలానికి చెందిన వైసీపీ ప్రజాప్రతినిధి అసభ్య పదజాలంతో పోస్టు పెట్టిన సందర్భం కూడా ఉంది. అప్పట్లో టీడీపీ శ్రేణులు పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. తాజాగా మాజీ సీఎం జగన్ పుట్టిన రోజు సందర్భంగా మండలంలోని వేంపాడుకు చెందిన వైసీపీకి చెందిన యువకులు అధికార పార్టీ నాయకులను ఉద్దేశించి 'రాక్షసమూకలను అంతమొందిస్తాం' అంటూ ఫ్లెక్సీలపై రాసి, మీసాలు మెలేస్తూ రెచ్చగొట్టే విధంగా ఫొటోలు వేసుకుని ఫ్లెక్సీలను పొన్నలూరులో అంటించబోయారు. సమాచారం అందుకున్న ఎస్సై అనూక్ ఫ్లెక్సీలను తీసేయించారు. పదిహేను రోజుల కిందట కూడా మండలంలోని చవటపాలెంలో వైసీపీ నాయకులు 'నేడు మీది - రేపు మాది' అంటూ రెచ్చగొట్టే రాతలు రాసి ఫ్లెక్సీలు తయారు చేయగా ఎస్సై వాటిని తీసేయించారు. ఇలా మండలంలో పలు గ్రామాల్లో వైసీపీ శ్రేణులు రెచ్చగొడుతూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తుండటాన్ని అధికార పార్టీ కార్యకర్తలు ఆక్షేపిస్తున్నారు. ఆర్నెల్ల క్రితం వరకు తమ పార్టీ రాష్ట్ర నాయకుల నుంచి, స్థానిక నాయకుల వరకు అందరినీ సోషల్ మీడియాలో అసభ్య పదజాలంతో పోస్టులు పెట్టి, ప్రత్యక్షంగా దాడులకు పాల్పడిన వైసీపీ శ్రేణులకు ప్రజలు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పినా వారిలో మార్పు రాలేదంటూ టీడీపీ శ్రేణులు దుమ్మెత్తిపోస్తున్నాయి.

రెచ్చగొట్టే ఫ్లెక్సీలు కడితే కఠిన చర్యలు

గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా రెచ్చగొడుతూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే ఉపేక్షించేది లేదని, కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై అనూక్ ఒక ప్రకటనలో తెలిపారు. పొన్నలూరులో ఒక పార్టీకి చెందిన వ్యక్తులు రెచ్చగొడుతూ ఫ్లెక్సీలు కడుతున్నారన్న సమాచారం రావడంతో వాటిని తొలగించామని చెప్పారు. అందుకు బాధ్యులైన మండలంలోని వేంపాడుకు చెందిన దాసరి రవి, ఎర్రగోపాల్ మరో పదిమందిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



జగన్ పుట్టినరోజు సందర్భంగా వైసీపీ శ్రేణులు తయారు చేయించిన కేక్‌లు

బంధువుల ఇంట్లో చోరీ కేసులో మహిళ అరెస్టు

రూ.12.50లక్షలు సొత్తు రికవరీ వివరాలు వెల్లడించిన ఎస్పీ



మాట్లాడుతున్న ఎస్పీ దామోదర్, స్వాధీనం చేసుకున్న ఆభరణాలు

ఒంగోలు క్రైం, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి) : బంధువుల ఇంట్లో ఉన్న నగలపై మోజుపడిన ఓ మహిళ వాటిని చోరీ చేసి జైలు పాలైయింది. ఈ సంఘటన గత నెల 4న కనిగిరిలో జరిగింది. పోలీసులు ఆ కేసులో నిందితురాలిని మంగళవారం అరెస్టు చేసి బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. స్థానిక ఎస్పీ కార్యాలయంలో గెలాక్సీ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఎస్పీ ఏఆర్.దామోదర్ ఆ కేసు వివరాలను వెల్లడించారు. కనిగిరిలోని పాతకూచంపూడిపల్లికి చెందిన వేముల అఖిల ప్రస్తుతం పామురులో నివాసం ఉంటుంది. ఆమెకు పాతకూచిపూడిపల్లికి చెందిన బత్తుల వెంకటరమణ బంధువు. నిత్యం వెంకటరమణ ఇంటికి అఖిల వచ్చి వెళుతుంటుంది. దీంతో వెంకటరమణ వద్ద ఉన్న బంగారు నగలను చూసి ఎలాగైనా వాటిని కాజేయాలని ప్లాన్ వేసింది. గత నెల 4న వెంకట రమణ ఇంట్లో లేని విషయం అఖిల తెలుసుకుంది. తాళాలు మెట్ల కింద ఉండగా తీసుకొని లోపలకు ప్రవేశించి బీరువా తెరిచి నగలు అపహరించుకెళ్లింది. బాధితురాలు ఫిర్యాదు మేరకు కనిగిరి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. మంగళవారం ఉదయం నిందితురాలు అఖిల దొంగిలించిన బంగారాన్ని అమ్ముకునేందుకు ఒంగోలు వెళుతుండగా సీఐ ఖాజావలి, ఎస్సై శ్రీరామ్‌లు తన సిబ్బందితో వెళ్లి ఆమెను అదుపులోకి తీసుకొని విచారించారు. నేరం అంగీకరించడంతోపాటు 25 సవర్ల బంగారు ఆభరణాలను రికవరీ చేశారని ఎస్పీ తెలిపారు.

అభినందనలు

దొంగతనం కేసును ఛేదించడంలో సీఐ ఎస్.కె. ఖాజావలి, ఎస్సైలు శ్రీరామ్, మాధవరావు, హెడ్ కానిస్టేబుల్ శోభన్‌బాబు, కానిస్టేబుళ్లు బాలగురవయ్య, కాశీరామ్, హోంగార్డు ఎస్.రమణయ్యలను ఎస్పీ అభినందించారు.

ఆ చిన్నారులు విధి వంచితులు

- కండరాల వ్యాధి బారినపడిన ముగ్గురు అన్నదమ్ములు
- చికిత్స కోసం 20 లక్షలకు పైగా ఖర్చు
- అమ్మమ్మ కూలి సొమ్ముతో నడుస్తున్న కుటుంబం
- సాయం కోసం ఎదురు చూపులు

ప్రేమించి, సమాజాన్ని ఎదిరించి కులాంతర వివాహం చేసుకున్న ఆ భార్యాభర్తలపై విధి పగబట్టింది. పుట్టిన ముగ్గురు బిడ్డలకూ కండరాల వ్యాధి సోకడంతో అచేతనంగా మంచానికే పరిమితమయ్యారు. అప్పోసప్పో చేసి దాదాపు రూ.20 లక్షలు ఖర్చు పెట్టి వైద్యం చేయించినా వీసుమంతైనా మార్పురాలేదు. డాక్టర్లు కూడా చేతులెత్తేయడంతో చేసేదేమిలేక ఇంటి వద్దే ఉండి ఆ బిడ్డలకు సపర్యలు చేస్తున్న ఆ నిరుపేద దంపతుల దీనగాథ ఇది..



కండరాల వ్యాధితో మంచం పట్టిన ముగ్గురు అన్నదమ్ములు

ముండ్లమూరు, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : ముండ్లమూరు మండలం పులిపాడు పంచాయతీ పరిధిలోని బంగారమ్మగుట్టకు చెందిన ఎస్తేరు రాణి, కర్ణాటక రాష్ట్రం చిందనూరు పట్టణ సమీపంలోని గాంధీనగర్‌కు చెందిన కోలాపల్లి రాఘవేంద్రలు 2009లో కులాంతర వివాహం చేసుకున్నారు. వీరికి 2010లో హర్షవర్ధన్‌నాయుడుతోపాటు 2012లో విజయభవాని, విరాట్ అనే కవలలు జన్మించారు. వీరు దర్శిలోని అంగన్‌వాడీ పాఠశాలలో, అనంతరం ప్రాథమిక పాఠశాలలో కొంతకాలం చదువులు కొనసాగించారు. 2018లో పెద్ద కుమారుడు హర్షవర్ధన్‌బాబు ఆడుకుంటుండగా కాళ్లు నొప్పులు వచ్చాయి. దీంతో తల్లిదండ్రులకు స్థానిక వైద్యశాలలో చూపించారు. అయినా తగ్గలేదు. మెరుగైన చికిత్స కోసం ఒంగోలులోని పలు ప్రైవేట్ హాస్పటళ్లలో చేర్పించారు. మెరుగైన వైద్యం అవసరమని డాక్టర్లు చెప్పడంతో సొంత రాష్ట్రమైన కర్ణాటకలోని బళ్లారి, హుబ్లీ పట్టణాలలో ప్రముఖ వైద్యుల వద్ద చూపించారు. ఆ బాలుడు చికిత్స పొందుతున్న తరుణంలోనే కవలలుగా జన్మించిన విజయభవాని, విరాట్‌లకు కూడా కండరాల వ్యాధి సోకింది. వీరు కూడా నడవలేని స్థితిలోకి రావడంతో ఆ కుటుంబానికి ఒక్కసారిగా భరించలేని కష్టం వచ్చిపడింది. దీంతో రాఘవేంద్ర, ఎస్తేరురాణిలు పుట్టినకాడిక అప్పులు తెచ్చి రూ.20 లక్షల మేర ఖర్చుపెట్టిన ముగ్గురు కుమారులను ముంబయి తదితర ప్రాంతాలకు తీసుకెళ్లి వైద్యం చేయించారు. పిల్లలకు సోకింది కండరాల వ్యాధని, ఇది తగ్గే అవకాశం లేదని వైద్యులు చెప్పారు. చేతిలో డబ్బులు అయిపోవడంతో చేసేది ఏమీలేక ముగ్గురు పిల్లలను ఇంటివద్దే ఉంచి సపర్యలు చేస్తున్నారు. ప్రస్తుతం ఎస్తేరురాణి తల్లి బానావతు లక్ష్మీబాయి కూలిపనికివెళ్లి తెచ్చిన డబ్బుతో కుటుంబం జీవనం సాగిస్తున్నారు. ప్రభుత్వం కాని, దాతలుగాని సహకరించి ఆదుకోవాలని వారు వేడుకుంటున్నారు. సాయం అందించే దాతలు దర్శి యూనియన్‌బ్యాంక్ నెంబరు 134510100131459 ఐఎఫ్‌సీ కోడ్ (యూబీఐఎన్0813451) లేదా మొబైల్ నెంబరు 9611606555 కు సమాచారం అందించాలని వేడుకున్నారు.



ఆదుకోవాలని ప్రార్థిస్తున్న పిల్లల తల్లిదండ్రులు

అవీ..ఇవీ

మద్యం దుకాణంలో చోరీ



చోరీ జరిగిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ నాగరాజు, ఎస్సై సైదుబాబులు

మార్కాపురం, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కళాశాల రోడు లోని డీఎస్ఆర్ వైన్‌షాప్‌లో బుధవారం వేకువజామున చోరీ జరిగింది. సుమారు రూ.50వేల విలువైన మద్యం సీసాలు చోరీకి గురయ్యాయి. పట్టణ ఎస్సై సైదుబాబు కథనం మేరకు స్థానిక డీఎస్ఆర్ వైన్‌షాప్ నిర్వాహకులు ఎప్పటిలాగే బుధవారం ఉదయం 10.00 గంటలకు షెట్టర్ తెరిచారు. లోపలికి వెళ్లి పరిశీలించగా మద్యం సీసాలు చిందరవందరగా పడి ఉన్నాయి. దీంతో దొంగతనం జరిగినట్లు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న డీఎస్పీ డాక్టర్ యు.నాగరాజు, టౌన్ ఎస్సై సైదుబాబులు వైన్‌షాప్ వద్దకు వెళ్లి పరిశీలించారు. దొంగలు వెనుకవైపు నుంచి లోపలికి ప్రవేశించి సీసీ కెమెరాల తీగలు కట్ చేశారు. ఉత్తరం వైపువున్న మరో షెట్టర్ తాళాన్ని కోసం లోపల చోరీకి పాల్పడ్డారు. దుకాణంలో విలువైన మద్యం సీసాలు 20కి పైగా తీసుకుని వెనుకవైపు నుంచి పారిపోయారని పోలీసులు తెలిపారు. క్లూస్ టీం సభ్యులు ఆధారాలు సేకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నామని ఎస్సై సైదుబాబు దర్యాప్తు చేస్తున్నారు.

చెస్ చాంపియన్‌షిప్‌లో కుమారస్వామికి మూడో స్థానం



బహుమతిని అందుకుంటున్న కుమారస్వామి

ఒంగోలువిద్య, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : జంగారెడ్డిగూడెంలో ఈనెల 24, 25తేదీల్లో జరిగిన రాష్ట్ర స్థాయి రాపిడ్ చెస్ చాంపియన్ షిప్‌లో జిల్లాకు చెందిన సీనియర్ ప్లేయర్ పోలూరి కుమారస్వామి తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. గతంలో జిల్లా రాపిడ్ చెస్ చాంపియన్ షిప్‌లో మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. కాగా వచ్చే ఏడాది ఫిబ్రవరి 20నుంచి 23వతేదీ వరకు జార్ఖండ్‌లో జరిగే రాపిడ్ నేషనల్ సీనియర్ చెస్ చాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొనున్నారు. రాష్ట్రస్థాయిలో తృతీయస్థానం సాధించిన కుమారస్వామిని పలువురు అభినందించారు.

డాక్టర్ నరసింహారావు సేవలు ఆదర్శనీయం



కుట్టుమిషన్లు అందజేస్తున్న క్లబ్ ప్రతినిధులు

చీమకుర్తి, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : చీమకుర్తి కంటి డాక్టర్‌గా పేరొందిన ఎంవీఎల్. నరసింహారావు అందించిన సేవలు ఆదర్శనీయమని డాక్టర్ బి.జవహర్ కొనియాడారు. చీమకుర్తిలోని జవహర్ ఆసుపత్రి ఆవరణలో నరసింహారావు 104వ జయంతి వేడుకలు బుధవారం లయన్స్‌క్లబ్ ఆఫ్ చీమకుర్తి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ చలువాది బదరినారాయణ, మాజీ డిస్ట్రిక్ గవర్నర్ విజయకుమార్‌రెడ్డిలు నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదుపరి పలుసేవా కార్యాక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మారం వెంకారెడ్డి, నూనె హేమసుందరం, చలువాది రమేష్, రహమాన్, ఏడుకొండలు, నరసింహారావు, పాటిబండ్ల గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు

- చర్చీలలో ప్రత్యేక ప్రార్థనలు
- పలుచోట్ల సేవా, సాంస్కృతిక కార్యక్రమాలు
- క్రీస్తు సందేశం వినిపించిన పాస్టర్లు



మార్కాపురంలో క్రీస్తు సందేశం ఇస్తున్న ఫాదర్ జాన్



ప్రార్థనల్లో పాల్గొన్న క్రైస్తవులు



పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న చర్చి సభ్యులు

మార్కాపురం వన్‌టౌన్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): క్రిస్మస్ వేడుకలు మార్కాపురం పట్టణంలో బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పాస్టర్లు కరుణ, ప్రేమ, క్షమ, సహనం, దాతృత్వం, త్యాగం ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలన్నారు. క్రిస్మస్ సందర్భంగా స్థానిక ఏబీఎం కాంపౌండ్‌లోని తెలుగు బాపిస్టు టౌన్ చర్చిలో పాస్టర్ పులుకూరి అమృత్ తేజ్ వాఖ్య సందేశం అందించారు. క్వయర్ ప్రత్యేక పాటలు యవ్వనస్తులు ఆలపించారు. చర్చి అధ్యక్షుడు డి.శ్యామ్యూల్, ఉపాధ్యక్షులు ఆర్థర్, కార్యదర్శి జయరావు, కోశాధికారి రామస్వామి, యూత్, మహిళలు పాల్గొన్నారు. స్థానిక ఆర్‌సీఎం చర్చిలో ఫాదర్ జాన్ ఆధ్వర్యంలో క్రిస్మస్ ప్రార్థనలు నిర్వహించారు. పట్టణంలోని లూథరన్ దేవాలయం, హల్లెలూయ మందిరం, తెలుగు బాప్టిస్ట్ నగర్ చర్చి తదితర చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం, హిందులు క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

గిద్దలూరు : మండలంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వివిధ చర్చిలతోపాటు ముండ్లపాడులోని సీఎస్ఐ చర్చి, కెఎస్‌పల్లి, పలు గ్రామాలలోని చర్చీలలో క్రిస్మస్ వేడుకల సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రైస్తవులు ఆయా చర్చీలలో జరిగిన సామూహిక ప్రార్థనల్లో పాల్గొని ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. క్రీస్తు జననం గురించి పలు చర్చిలలో వివరించారు.

తర్లుపాడు : క్రిస్మస్ సందర్భంగా మండలంలోని క్రైస్తవ ప్రార్థన మందిరాలను విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అర్థరాత్రి నుంచే చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రిస్మస్ సందర్భంగా పలుసేవా కార్యక్రమాలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

పొదిలి : క్రిస్మస్ సందర్భంగా పురాతన తెలుగు బాప్టిస్టు చర్చిలో క్రీస్తుబోధనలను పాస్టర్లు చదివి వినిపించారు. ప్రతి ఒక్కరూ క్రీస్తు బోధనలను అనుసరించాలని పిలుపునిచ్చారు. ప్రేమ, కరుణ కలిగిన వ్యక్తి క్రీస్తు అని అన్నారు. స్థానిక బాపిస్టు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

కంభం : కంభం, అర్ధవీడు మండలాలలో పలు చర్చిలలో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కంభం ఎబీఎం చర్చి, ఆర్‌సీఎం చర్చి, తదితర చర్చిలలో ఫాదర్లు కేకు కట్ చేశారు. క్రీస్తు బోధించి ఆదరించిన శాంతిమార్గం అందరికీ ఆదర్శనీయమన్నారు. ప్రతిఒక్కరూ సాటి మానవుల పట్ల, జీవుల పట్ల దయ, కరుణ, సేవాగుణం కలిగి ఉండాలన్నారు. చిన్నారులకు క్రిస్మస్ కానుకలు అందచేశారు.

త్రిపురాంతకం : క్రిస్మస్ పర్వదినం సందర్భంగా మంగళవారం రాత్రి నుంచే మండలంలోని అన్ని చర్చిలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. త్రిపురాంతకంలోని లూథరన్, ఆర్‌సీఎం, హెబ్రోను, బిలీవర్స్, తెలుగు బాప్టిస్టు, బేతేలుచర్చి, కర్మేలు, హోసన్నా, పెంతెకోస్తు, షారోను చర్చిలలో ప్రత్యేక ప్రార్థలను చేశారు. ఈ సందర్భంగా పాస్టర్లు క్రీస్తు సందేశాలను వినిపించారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

పెద్దదోర్నాల,డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): క్రిస్మస్ సందర్భంగా మండలంలోని పలు చర్చీలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ క్రమంలో స్థానిక క్రైస్ట్ చర్చిలో పాస్టర్ పాల్‌సర్జన్ ఆధ్వర్యంలో క్రిస్మస్ ఆరాధన భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం పాస్టర్‌పాల్ మాట్లాడుతూ క్రీస్తుజననం సర్వమానవాళికి సంతోషం, సంరక్షణ, సమాదానం కలిగిస్తుందన్నారు. అనంతరం కేకును కత్తిరించి శుభాకాంక్షలు తెలిపారు.

కొమరోలు, డిసెంబరు25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని గ్రామాల్లోని క్రైస్తవ ప్రార్థనా మందిరాల్లో బుధవారం క్రిస్మస్ పర్వదినాన్ని క్రైస్తవులు భక్తిశ్రద్ధలో నిర్వహించారు. మండలంలోని ఆర్‌సీఎం చర్చి, సీఎస్‌ఐ చర్చి, క్రీస్తు సంఘం, సియోను ప్రార్థనా మందిరాల్లో క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రీస్తు మానవాళికి చూపిన ప్రేమా, కరుణ, దయ, శాంతి వంటివి ప్రతి వ్యక్తి అలవరుచుకోవాలని పాస్టర్లు సందేశం వినిపించారు. ఆయా ప్రార్థనా మందిరాల్లో క్రీస్తు పుట్టుక సూచికగా పాకలు వేశారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

ఎర్రగొండపాలెం రూరల్, : క్రిస్మస్ సందర్భంగా మండలం వ్యాప్తంగా వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. పవిత్ర అపోస్తలుల దేవాలయం, లుథరన్ బాప్టిస్టు చర్చి, హోసన్న మందిరాలతో పాటు పలు చర్చిలలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఆయా చర్చీలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చిన్నారులు, పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. క్రీస్తు జననం గురించి ఆలపించిన పాటలకు చిన్నారులు నృత్యంతో ఆలరించారు.

పుల్లలచెరువు : మండలంలోని అన్ని గ్రామాల్లో క్రిస్మస్ పండుగను క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. పుల్లలచెరువు, కవలకుంట్ల, కోమరోలు చాపలమడుగు, నాయుడుపాలెం, మల్లాపాలెం, ఉమ్మడివరం, ఐటివరం, యంద్రపల్లి, ముటకుల, మర్రివేములతో పాటు అన్ని గ్రామాల్లోని క్రైస్తవ ప్రార్థన మందిరాలు ప్రత్యేక ప్రార్థనలతో మారుమ్రోగాయి. కార్యక్రమంలో మత పెద్దలు, క్రైస్తవులు పాల్గొన్నారు.







త్రిపురాంతకంలో ప్రార్థనలలో పాల్గొన్న క్రైస్తవులు, దోర్నాల చర్చిలో నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న మహిళలు, ఎర్రగొండపాలెంలో చిన్నారుల ప్రార్థనలు

చిరుజల్లులతో రైతుల్లో ఆందోళన



తర్లుపాడులో సాగుచేసిన శనగపంట

తర్లుపాడు, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): అల్పపీడన ప్రభావంతో రెండు రోజుల నుంచి కురుస్తున్న చిరుజల్లులతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు పంటలపై తెగుళ్లు విజృంభిస్తున్నాయి. ముఖ్యంగా శనగపైరు ప్రస్తుతం పూతదశలో ఉంది. ప్రస్తుతం పడుతున్న వర్షాలకు పులుసు కారిపోయి శనగ దిగుబడి తగ్గుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. పొగాకు కూడా ఆకు కొట్టు దశలో ఉంది. ఈ వర్షానికి ఆకుపై ఉండే మడ్డి కారిపోయి పూర్తిగా మాడు వస్తుందని రైతులు వాపోతున్నారు. కంది ప్రస్తుతం పూత, పిందె దశలో ఉంది. ఈ వర్షానికి పూత రాలితే దిగుబడి తగ్గే అవకాశం ఉంది. దీంతో రైతులు భారీగా నష్టపోవాల్సిన పరిస్థితి నెలకొంది. మిర్చి పంట ఇప్పటికే కుచ్చుముడత తెగుళ్లతో కాయలు కుచించుకు పోయి చిన్నగా వస్తున్నాయి. దీనికి తోడు ఈ వర్షంతో నష్టపోవాల్సిన వస్తుందని రైతన్నలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.

నేడు గీతాపారాయణం

గిద్దలూరు, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని గాయత్రిమాత ఆలయంలో ఈ నెల 26న గురువారం ఉదయం 9.30 గంటలకు సామూహిక గీతా పారాయణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గాయత్రి పరివార్ సభ్యులు తెలిపారు. భక్తులు పెద్దఎత్తున గీతాపారాయణంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

అనాథలకు దుప్పట్ల పంపిణీ

కొండపి, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): కొండపి గ్రామ పంచాయతీలోని కట్టావారిపాలెం గ్రామంలో స్థానిక స్వచ్ఛంద సేవాసంస్థ 'మన ఊరి వికాసం' ఆధ్వర్యంలో అనాథలకు బుధవారం దుప్పట్లు పంపిణీ చేశారు. వ్యవస్థాపక అధ్యక్షుడు ధర్మవరపు ప్రసాద్, సభ్యుడు చింతల వెంకట అఖిల్ పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపు సరే
కాలువల పరిస్థితేంటి?

ఎక్కడికక్కడ మురుగు నిలిచిపోతున్న వైనం



కంభం బస్టాండ్‌లో, కోర్టు సెంటర్‌లో, గర్ల్స్ హైస్కూల్ వద్ద కాలువలో పేరుకుపోయిన మురుగు

మార్కాపురం, డిసెంబర్ 25 (ఆంధ్రజ్యోతి) : ఒకవైపు ముసురు వాతావరణంతో చిరుజల్లులు, మరోవైపు రోగాలు వెంటాడుతున్నాయి. ఈ నేపథ్యంలో పారిశుద్య కార్యక్రమాలు సక్రమంగా నిర్వహిస్తేనే వ్యాధులు ప్రబలకుండా ఉంటాయి. కానీ మున్సిపాలిటీ అధికారులు తీరుచూస్తే అందుకు భిన్నంగా ఉంది.

పట్టణంలో నవంబరు మొదటివారంలో ఆక్రమణల తొలగింపు కార్యక్రమం చేపట్టారు. రహదారులపై ఉన్న ఆక్రమణలు తొలగించారు. వ్యర్థాలను ఎప్పటికప్పుడు ఎక్సకవేటర్‌తో ట్రాక్టర్‌లకు నింపి బయటకు పంపేశారు. ఇంతవరకు బాగానేవున్నా కాలువల్లో చేరిన వ్యర్థాలను మాత్రం తొలగించకుండా వదిలేశారు. వీటికి తోడు చెత్తాచెదారం కాలువల్లో చేరడంతో మురుగు ముందుకు కదలడంలేదు. నెల రోజుల్లో రెండు తుపాన్లు ఏర్పడటంతో వర్షాల ప్రభావంతో పట్టణంలోని ప్రధానరోడ్లపై నీరు నిలుస్తోంది. కొన్నిచోట్ల కాలువల్లో మురుగు కదలక రోడ్లపైకి చేరుతోంది. దీంతో పట్టణంలో ప్రస్తుతం సీజనల్ జ్వరాలు విజృంభిస్తున్నాయి. డెంగీ, మలేరియా, టైఫాయిడ్ జ్వరాలు ఉధృతంగా ఉన్నాయి. మున్సిపల్ శానిటరీ విభాగం అధికారులు పారిశుధ్యంపై దృష్టిపెట్టకుంటే జ్వరాల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉంది.

రూ.25 లక్షల నిధులేమయ్యాయి..

వర్షాకాలం ఆరంభానికి ముందే మున్సిపల్ అధికారులు పట్టణం మొత్తం మురుగు కాలువలు శుభ్రం చేసేందుకు రూ.25 లక్షలతో టెండర్ పిలిచారు. పట్టణంలో కొన్ని ప్రాంతాల్లో మాత్రమే కాలువల్లో మురుగు తొలగించి మమ అనిపించారు. అప్పట్లో ప్రధాన పట్టణం మినహా మిగిలిన చోట్ల ఎక్కడా కాలువల్లో చెత్తను తొలగించిన పాపానపోలేదు. ఆ నిధులను ఏ మేరకు సద్వినియోగం చేశారో తెలియడంలేదు. ప్రస్తుతం మురుగు కాలువల్లో పేరుకుపోయిన వ్యర్థాలు, చెత్తాచెదారాలను తొలగించేందుకు యుద్ధప్రాతి పదికన పనులు చేపట్టాల్సి ఉంది. కానీ అటు పాలకులు, ఇటు అధికార యంత్రాంగం పట్టీపట్ట నట్లు వ్యవహరిస్తున్నారు. గత నెలలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో మరో రూ.12.75 లక్షలతో ప్రతిపాదనలను పెట్టారు. కౌన్సిల్ ఆమోదం తెలిపినా పనులు ప్రారంభించేందుకు అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. మున్సిపాలిటీలో వైసీపీ పాలకవర్గం ఉండటంతో వర్క్‌ఆర్డర్‌ను ఈ నెలాఖరులో జరిగే కౌన్సిల్ సమావేశంలో ఆమోదిస్తారో లేదో తెలియక కాంట్రాక్టరు పనులు మొదలు పెట్టడంలేదని తెలుస్తోంది. అత్యంత త్వరగా యుద్ధప్రాతిపదికన చేయాల్సిన పనులు రాజకీయ కారణాలతో ఆగిపోయాయి. కౌన్సిల్ సమావేశం తర్వాత అయినా పనులు వెంటనే మొదలు పెట్టాలని పురప్రజలు కోరుతున్నారు.

In the Court of the Senior Civil Judge :: Kandukuru
O.S.No.19/2023
Smt. Thanigundala alias Tadigundala, Papijenni Aruna ... Plaintiff
Vs
1)The District Collector Ongole City, Prakasam District and 14 Others ...Defendants
Notice to 14th Defendant
Gonuguntla Yasebu S/o. Venkataiah, R/o. Harijanapalem, Seetharamapuram Post & Village, Hanumanthunipadu Mandal, Prakasam District, Pin-523 227.
పై నెంబరున వాది దావా షెడ్యూలు ఆస్తులు గురించి డిక్లరేషన్ఆఫ్‌టైటిల్, రిజిష్టరు విక్రయ పత్రమును రద్దు పరచి ఆస్తులను స్వాధీన పరచమని మరియు ఇతర పరిహారములు కోరుతూ పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం తే. 06-01-2025దికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
G.Jaya Chandra Raju., B.Com., B.L., K.Shafie., B.A., B.L.,
వాది తరపు అడ్వకేట్స్, నెల్లూరు

In the Court of the Senior Civil Judge :: Kandukuru
I.A..No.693/2023
O.S.No.19/2023
Smt. Thanigundala alias Tadigundala, Papijenni Aruna ... Petitioner/Plaintiff
Vs
1) Kandula Chinnammi
2) Gonuguntla Yasebu
3) Jaldi Rosaiah
...Respondents/Defendants 8,14&15
Notice to 2nd Respondent
Gonuguntla Yasebu S/o. Venkataiah, R/o. Harijanapalem, Seetharamapuram Post & Village, Hanumanthunipadu Mandal, Prakasam District, Pin-523 227.
పై నెంబరున పిటిషనరు/వాది దావాను పరిష్కరించే వరకు 3వ పక్షానికి లేదా ఎవ్వరికైనా షెడ్యూలు ఆస్తులను అన్యాక్రాంతము చేయకుండా 1,2 మరియు 3 రెస్పాండెంట్లు పై తాత్కాలిక ఇంజక్షన్ ఉత్తర్వులు కోరుతూ పై తెలిపిన కోర్టులో ఆర్డర్ 39 రూల్స్ 1 & 2 ఆఫ్ సి.పి.సి ప్రకారం పిటిషన్ దాఖలు చేసి యున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం తే.06-01-2025దికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
G.Jaya Chandra Raju., B.Com., B.L., K.Shafie., B.A., B.L.,
పిటిషనరు/వాది తరపు అడ్వకేట్స్, నెల్లూరు

In the Court of the Senior Civil Judge :: Kandukuru
I.A..No.737/2023
O.S.No.19/2023
Smt. Thanigundala alias Tadigundala, Papijenni Aruna ... Petitioner/Plaintiff
Vs
1)The District Collector Ongole City, Prakasam District and 14 Others ...Respondents/Defendants
Notice to 14th Respondent
Gonuguntla Yasebu S/o. Venkataiah, R/o. Harijanapalem, Seetharamapuram Post & Village, Hanumanthunipadu Mandal, Prakasam District, Pin-523 227.
పై నెంబరున పిటిషనరు/వాది సవరణ ప్లీయింగ్ పత్రమును కోర్టు వారిని తీసుకోమని పర్మిషన్ కోరుతూ పై తెలిపిన కోర్టులో ఆర్డర్ 1 రూల్ 14 ఆఫ్ సి.పి.సి ప్రకారం పిటిషన్ దాఖలు చేసి యున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం తే.06-01-2025దికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
G.Jaya Chandra Raju., B.Com., B.L., K.Shafie., B.A., B.L.,
పిటిషనరు/వాది తరపు అడ్వకేట్స్, నెల్లూరు

ప్రపంచం గర్వించదగిన వ్యక్తి వాజ్‌పేయి



కంభంలో వాజ్‌పేయి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న బీజేపీ నాయకులు

పొదిలి, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : ప్రపంచం గర్వించదగిన వ్యక్తి మాజీ ప్రధాని అటల్‌బిహారీ వాజ్‌పేయి అని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మీ అన్నారు. బుధవారం స్థానిక బీజేపీ కార్యాలయంలో వాజ్‌పేయి శతజయంతి కార్యక్రమాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భరతమాత ముద్దుబిడ్డ రాజకీయ భీష్ముడిగా పేరొందిన వాజ్‌పేయి ప్రజాసేవే పరమావధిగా ప్రజాజీవితంలో కొనసాగారన్నారు. గ్రామసడక్ యోజన, సర్వశిక్షా అభియాన్‌లకు రూపశిల్పి అన్నారు. పోఖ్రాన్ అణుపరీక్షలు నిర్వహించడం ద్వారా విశ్వవేదికపై భారత సత్తాను తెలియజెప్పారన్నారు. దేశప్రజలకు సుపరిపాలన అందించిన వ్యక్తి అన్నారు. కేంద్రప్రభుత్వం అటల్‌బిహారీ వాజ్‌పేయి జయంతిని సుపరిపాలన దినోత్సవంగా ప్రకటించడం శుభ పరిణామమన్నారు. మున్సిపాలిటి పరిధిలో వాజ్‌పేయి విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు. నాడు నందమూరి తారక రామారావు, చంద్రబాబునాయుడితో వాజ్‌పేయికి విడదీయరాని సంబంధం ఉందన్నారు. అనంతరం వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాగులూరి రామయ్య, బీజేపీ మండల అధ్యక్షులు సూరెడ్డి శ్రీనివాసరెడ్డి, నాయకులు సయ్యద్ ఖాదర్‌భాష, చంద్రశేఖర్, మండల కన్వీనర్ పువ్వాడ నారాయణ, మురళీ, నాగేశ్వరరావు, నాగరాజారావు, ఆకుపాటి లక్ష్మన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



గిద్దలూరులో బీజేపీ నాయకుల నివాళి

మార్కాపురం వన్‌టౌన్ : రాజకీయవేత్త మాత్రమే కాక రాజనీతిజ్ఞుడు అటల్ బీహరి వాజుపేయి అని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పీవీ కృష్ణారావు అన్నారు. స్థానిక బీజేపీ కార్యాలయంలో వాజ్‌పేయి శతజయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మిరియాల వాసవిప్రియ, మద్దెల లక్ష్మీదేవి, దేవిశెట్టి చంద్రశేఖర్, కరీమ్, సతీష్, నాగరాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కంభం : కూటమి ప్రభుత్వంలో భాగంగా భారతీయ జనతాపార్టీ , తెలుగుదేశం, జనసేన నాయకుల ఆధ్వర్యంలో బుధవారం కంభం పట్టణం మెయిన్ బజారులో అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. బీజేపీ సీనియర్ నాయకులు పల్లెం శ్రీనివాసులు, శెట్టెం సాయిరెడ్డిలను సన్మానించారు. అటల్ బిహారీ వాజ్‌పేయి దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్గిల్ యుద్ధసమయంలో తనవంతు కృషి చేసి విజయం సాధించడంలో ప్రముఖ పాత్ర పోషించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గిద్దలూరు : మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పాయి శత జయంతి ఉత్సవాలను బీజేపీ ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మానసిక దివ్యాంగుల పాఠశాలలో వాజ్‌పాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కేక్‌కట్ చేసి పిల్లలకు పంచిపెట్టారు. దివ్యాంగ పిల్లలు నిద్రించేందుకు వీలుగా చాపలు అందజేశారు. దేశాభివృద్ధికి ఆయన చేసిన కృషిని పలువురు వివరించారు. దేశ ఆర్థికాభివృద్దిని ప్రపంచ స్థాయిలో 8వ స్థానానికి నిలిపాడని, పోఖ్రాన్ అణుపరీక్షలు నిర్వహించి దేశం సత్తాను ప్రపంచానికి తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు ఎ.ఉదయ్‌శంకర్, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జేవీ.నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు బి.వి. రామాంజనేయులు, కిసాన్‌మోర్చ నాయకులు పిడతల రమేష్‌రెడ్డి, బీజేపీ నాయకులు కె.చంద్ర మోహన్, మారుతీప్రసాద్, బాదుల్లా పాల్గొన్నారు. ముండ్లపాడులో బీజేపీ ఆధ్వర్యంలో వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కోకన్వీనర్ గుమ్మా రాములు, రూరల్ అధ్యక్షులు కె.తిరుపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల : స్థానిక శివ సదనులో మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పాయ్ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షులు సురవరం గండి వీరారెడ్డి ఆధ్వర్యంలో వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మల్లారెడ్డి, అల్లూరి రెడ్డి, శ్రీను, గాలెయ్య పాల్గొన్నారు.

కొమరోలు : స్థానిక గ్రామీణ బ్యాంకు బజార్‌లోని బీజేపీ కార్యాలయంలో బుధవారం వాజ్‌పేయి శతజయంతి వేడుకలను ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. జిల్లా బీజేపీ ప్రధానకార్యదర్శి పాతకోట బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని వాజ్‌పేయి జీవితాంతం నీతి, నిజాయితీలతో నిరాడంబరంగా భారతదేశంలో రాజకీయాలు చేసి దేశాన్ని పరిపాలించిన ఘనత ఆయదేన్నారు. ఆయన హయాంలో ప్రపంచ ముఖచిత్రంపై భారతదేశం అన్నివిధాల అభివృద్ధి పదంలో నిలిచిందన్నారు. పోఖ్రాన్ అణుపరీక్షలు, కార్గిల్ యుద్ధం, వంటి సాహసోపేత నిర్ణయాలను అమలుచేశాడని కొనియాడారు. వాజ్‌పేయి దేశప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, రాజేంద్ర ప్రసాదు, వేణుగోపాల్, రామచంద్రుడు, సాంబ, బాలగురవయ్య, జాలాది సాయి తదితరులు పాల్గొన్నారు.

గిద్దలూరు టౌన్ : మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి కార్యక్రమాన్ని స్థానిక టీడీపీ కార్యాలయంలో నిర్వహించారు. వాజ్‌పాయి చిత్రపటానికి టీడీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నీతి, నిజాయితీ, నిరాడంబరత, నైతిక విలువలు పాటిస్తూ దేశ రాజకీయాలలో చెరగని ముద్రవేసిన వాజ్‌పాయిని నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండలశాఖ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, కాపు సంఘం నాయకులు దుత్తా బాలీశ్వరయ్య, ఉలాపు బాలచెన్నయ్య, టీడీపీ నాయకులు గుంటక కొండయ్యయాదవ్, కె.గోపాల్‌రెడ్డి, బాలనాగిరెడ్డి, మండ్ల శ్రీనివాసులు, మద్దులేటి, దూదేకుల దస్తగిరి, బొర్రా రాఘవేంద్రయాదవ్, జిల్లెల్ల సంపత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మార్కాపురంలో బీజేపీ నాయకుల నివాళి

అవీ..ఇవీ



హైందవ శంఖారావం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న గ్రామస్థులు

హైందవ శంఖారావం పోస్టర్ ఆవిష్కరణ

కురిచేడు, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): కురిచేడు మండలంలో బుధవారం హైందవ శంఖారావం పోస్టర్‌ను హిందువులు ఆవిష్కరించారు. నూతన సంవత్సరం జనవరి 5న గన్నవరం వద్ద హిందూ దేవాలయాలు హిందువుల చేతుల్లోనే ఉండాలన్న నినాదంతో సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ సమావేశానికి హిందువులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని బుధవారం మండలంలోని కాటంవారిపల్లె, పేరుంబొట్లపాలెం, బోదనంపాడు గ్రామాలలోని దేవాలయాలలో గ్రామ సభలు ఏర్పాటు చేసి గ్రామస్థులను చైతన్య పరచారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ సభ్యులు పాల్గొన్నారు.



ఆటోడ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై విజయ్‌కుమార్

జరిమానాలు చెల్లించని వాహనాలు సీజ్

దొనకొండ, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): పోలీసుల తనిఖీల్లో పట్టుబడిన సమయంలో జరిమానాలు వేస్తే వాటిని చెల్లించకుండా తిరుగుతున్న వాహనాలు రెండోసారి పట్టుబడిన సమయంలో వాటిని సీజ్ చేస్తామని ఎస్సై విజయ్‌కుమార్ తెలిపారు. దొనకొండలో వాహనాల తనిఖీ, ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు భద్రతతో ప్రయాణం సాగించేలా, ఖచ్చితమైన నిబంధనలు పాటిస్తూ, వాహన రికార్డులు క్రమబద్ధీకరించుకొని ప్రయాణం సాగించాలన్నారు. ఆటో డ్రైవర్లు పరిమితికి మించిన ప్రయాణికులను ఎక్కించుకోవటం నేరమన్నారు. ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని లేనిచో వారికి విధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పలువురు వాహన చోదకులు పాల్గొన్నారు.



వాజ్‌పేయి చిత్రం వద్ద నివాళి అర్పిస్తున్న బీజేపీ నాయకులు, కార్యకర్తలు

వాజ్‌పేయి శత జయంతి వేడుకలు

పామూరు, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : బీజేపీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారి వాజ్‌పేయి శత జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళి అలర్పించారు. వాజ్‌పేయి జన్మదినోత్సవాన్ని కేంద్ర ప్రభుత్వం సుపరిపాలన దినంగా ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమంలో యు. శ్రీను, పి. విజయకుమార్, ఎస్. శివకృష్ణ, డివి చరణ్, కే సతీష్, పటాన్ అంజాద్, రమణ, వెంకట మణికంఠ, పవన్ తదితరులు పాల్గొన్నారు.

కురిచేడులో..

కురిచేడు :వాజ్‌పేయి శత జయంతి వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక బీజేపీ కార్యాలయంలో అటల్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండల బీజేపీ నాయకులు కురంగి నాగేశ్వర రావు, కతమం సుధాకర్, కటకం లక్ష్మయ్య, వెంకట రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆధార్ నమోదు

పామూరు, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : పామూరు, మండలంలోని బొట్లగూడూరు సచివాలయాల్లో బలిజపాలెం, బోడవాడ, అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలకు ఆధార్ నమోదు చేయనున్నట్లు సూపర్‌వైజర్ జి. పద్మజ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా కేంద్రాల్లోని పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆధార్ నమోదు చేయించుకోవాలని సూచించారు.

గ్రామీణ రోడ్లకు మహర్దశ

గత వైసీపీ ప్రభుత్వంలో అంతర్గత రోడ్లు అధ్వానం

ఐదేళ్లలో తట్టమట్టి కూడా పోయని పాలకులు

కూటమి ప్రభుత్వం రావడంతో మరమ్మతులకు నిధులు

శరవేగంగా పూర్తయిన సిమెంట్‌రోడ్ల నిర్మాణం



నేరేడుపల్లిలో సీసీరోడ్డుగా మారిన ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే రోడ్డు

పీసీపల్లి,డిసెంబరు25(ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం కారణంగా అస్తవ్యస్తంగా మారిన గ్రామీణ రోడ్లకు కూటమి ప్రభుత్వంలో మహర్దశ కలిగింది.ఎంతో కాలంగా సిమెంట్ రోడ్లకు నోచుకోకుండా నిర్లక్ష్యానికి గురైన పలు గ్రామాల్లోని అంతర్గత రోడ్లు సిమెంట్‌రోడ్లుగా మారాయి. గడిచిన ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో దెబ్బతిన్న రోడ్లపై తట్టమట్టి కూడా పోయకపోవడంతో అంతర్గతరోడ్లలో అడుగుకో గుంత మూరకో గొయ్యిలా తయారై అధ్వానస్థితికి చేరాయి. ప్రధానంగా పీసీపల్లి, కమ్మవారిపల్లి, తలకొండపాడు, లక్ష్మక్కపల్లి, గుంటుపల్లి, మురుగుమ్మి, నేరేడుపల్లి గ్రామాల్లోని పలు అంతర్గత రోడ్లు ఛిద్రమయ్యాయి.వర్షాకాలంలో కొద్దిపాటి చినుకులు పడినా ప్రజలు అడుగు తీసి అడుగు కూడా వేయలేని పరిస్థితి. ముఖ్యంగా పీసీపల్లిలో బ్యాంకుసెంటరు నుంచి తహసీల్దార్ కార్యాలయ జంక్షన్ వరకు ఉన్న రోడ్డు మోకాలులోతు గుంతలుపడ్డాయి.వివిధ పనులపై ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే ప్రజలు, విధులు నిర్వహించేందుకు వెళ్లే ఉద్యోగులు అనేక అవస్థలు పడ్డారు.

100 రోజుల్లో నిధులు మంజూరు

గ్రామాల్లో అధ్వానంగా ఉన్న అంతర్గత రోడ్లను సిమెంట్‌రోడ్లుగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా మండలంలోని వివిధ గ్రామాలకు 3కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించారు. పీసీపల్లి బ్యాంకు సెంటరు నుంచి తహసీల్దార్ కార్యాలయ జంక్షన్ వరకు రూ. 80లక్షలు, ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి కేజీబీవీ విద్యాలయం వరకు రూ. 35లక్షలు, ఆదర్శ కాలనీకి రూ. 20లక్షలు, విజయనగర్ కాలనీకి రూ. 15లక్షలు, పెట్రోల్‌బంకు సమీపంలోని ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి పోలీసుస్టేషన్‌కు వెళ్లే రోడ్డుకు రూ. 15లక్షలు, కమ్మవారిపల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ. 25లక్షలు మొత్తం ఒక్క పీసీపల్లి పంచాయతీకే రూ. 1.9కోట్ల నిధులు మంజూరయ్యాయి. నేరేడుపల్లిలో సీసీరోడ్డుకు రూ. 20లక్షలు, తురకపల్లిలో సీసీరోడ్డుకు రూ. 25లక్షలు, చిరుకూరివారిపల్లిలో సీసీరోడ్లకు రూ. 20లక్షలు, జంగాలపల్లి నుంచి పీసీపల్లికి వచ్చే రోడ్డులోని కల్వర్టులకు రూ. 15లక్షలు, లక్ష్మక్కపల్లి నుంచి అయ్యావారిపల్లికి పోయే రోడ్డులోని కల్వర్టులకు రూ. 30లక్షలు మొత్తం 3కోట్ల రూపాయలు ఉపాధిహామీ ద్వారా నిధులు మంజూరయ్యాయి. పల్లె పండుగ వారోత్సవాలలో భాగంగా అక్టోబరు 17వతేదీన కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సీసీరోడ్లకు శంకుస్థాపన చేశారు.శంకుస్థాపన అనంతరం మొదలు పెట్టిన రోడ్లనిర్మాణ పనులు శరవేగంగా పూర్తయ్యాయి. వైసీపీ ప్రభుత్వంలో అధ్వానరోడ్లతో అవస్థలు పడ్డ ఆయా గ్రామాల ప్రజలు కూటమి ప్రభుత్వంలో సీసీరోడ్ల నిర్మాణం పూర్తి కావడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.



నాడు గుంతలు పడి అధ్వానంగా తయారైన ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే రోడ్డు(ఫైల్)



నేడు పీసీపల్లిలో నిర్మించిన ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే సీసీరోడ్డు

దళిత కాలనీలకు రూ. 2.45కోట్లు మంజూరు

తొలుత సీసీరోడ్లకు రూ. 3కోట్లు మంజూరు చేయించిన ఎమ్మెల్యే ఉగ్ర రెండో విడత దళిత కాలనీల్లో అప్రోచ్ రోడ్లను సీసీరోడ్లుగా మార్చేందుకు దృష్టి సారించారు. అందు కోసం రూ. 2.45కోట్లు నిధులు మంజూరు చేయించారు. ఈ నిధులతో సీసీరోడ్ల నిర్మాణానికి రామాపురం ఎస్సీ కాలనీకి రూ. 35లక్షలు, లక్ష్మక్కపల్లి ఎస్సీ కాలనీకి రూ. 35లక్షలు, జంగాలపల్లి ఎస్సీ కాలనీకి రూ. 35లక్షలు, నేరేడుపల్లి ఎస్సీ కాలనీకి రూ. 35లక్షలు, బుడ్డారెడ్డిపల్లి ఎస్సీ కాలనీకి రూ. 35లక్షలు, పెదయిర్లపాడు ఎస్సీ కాలనీకి రూ. 40లక్షల రూపాయలను కేటాయించారు. ఈ నిధులతో ఆయా గ్రామాల్లో ప్రధాన రోడ్డు నుంచి అప్రోచ్ రోడ్లను సీసీరోడ్లుగా నిర్మాణం చేపట్టనున్నారు.

సంతోషంగా ఉంది



గ్రామాల అభివృద్ధి జరగాలంటే రోడ్లు కూడా ఒకభాగం.గత ప్రభుత్వ పుణ్యమా అని పీసీపల్లిలోని ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాలంటే రోడ్డులోని గుంతల్లో నరక యాతన పడేవాళ్లం.ఇప్పటి ప్రభుత్వం ఆ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. అది మాకెంతో సంతోషంగా ఉంది.

- కొండ్రెడ్డి అప్పిరెడ్డి, బుడ్డారెడ్డిపల్లి

అధ్వాన రోడ్లతో అవస్థలు పడ్డాం



గత ఐదేళ్లలో గ్రామంలోని హైస్కూల్ రోడ్డు అధ్వానంగా తయారవడంతో విద్యార్థులతో పాటు తామంతా ఎన్నో అవస్థలు పడ్డాం. ఆ రోడ్డు నిర్మాణానికి శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి చొరవతో రూ. 20లక్షల నిధులు మంజూరయ్యాయి. త్వరలో రోడ్డు నిర్మాణం జరగనుంది. ఐదేళ్లు అవస్థలు పడిన తమకు రోడ్డు మంజూరు అవడం ఆనందంగా ఉంది.

- వెన్నపూస చినమాలకొండయ్య, నేరేడుపల్లి

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

దైవ సందేశాలనిచ్చిన ఫాదర్‌లు



కనిగిరి దుర్గం బాప్టిస్ట్ చర్చిలో క్రిస్మస్ సందర్భంగా కేకును కట్ చేస్తున్న ఎస్ఐ టీ శ్రీరాం

కనిగిరి, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి) : క్రిస్మస్ పండుగను బుధవారం అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఎంతో పురాతన చరిత్ర, వైభవం కలిగిన కనిగిరి దుర్గం బాప్టిస్టు చర్చిలో ప్రత్యేక కార్యక్రమాలు, ప్రార్థనలు నిర్వహించారు. క్రిస్మస్ సందర్భంగా యువతీ యువకులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కనిగిరి ఎస్ఐ టీ శ్రీరాం క్రిస్మస్ కేకును కట్ చేసి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ యేసు మార్గాన్ని ఎంచుకుని శాంతి మార్గంలో నడవాలని ఆకాంక్షించారు. చర్చి ఫాదర్ యేసు బోధనలు చేశారు. బాప్టిస్టు చర్చిలో ఎంపీపీ దంతులూరి ప్రకాశంతో పాటు క్రైస్తవులు పాల్గొని ప్రార్థనలు చేశారు. నక్కలతిప్ప, కొత్తపేటలో గల బెరూకా, పెంతికోస్త్, కనిగిరి దుర్గం బాప్టిస్ట్ చర్చి, పాతూరు చర్చిలతో పాటు సెయింట్ జోసఫ్ స్కూల్‌లో కేకులు కట్ చేసి పంపిణీ చేశారు. కనిగిరి, వెలిగండ్ల, హనుమంతునిపాడు, పీసీపల్లి,



విద్యుత్ దీపాల వెలుగుల్లో పామూరులోని ప్రార్థనా మందిరం

పామూరు, సీఎస్‌పురం తదితర మండలాల్లోని అనేక గ్రామాల్లోని చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి.

పామూరులో..

పామూరు : పామూరుతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లోని చర్చిలలో బుధవారం ప్రత్యేక ప్రార్థనలు జరుపుకొన్నారు.అనంతరం ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. మండలంలోని పడమట కట్టకిందపల్లి గ్రామంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో టీడీపీ నాయకులు యారవ శ్రీను పాల్గొన్నారు.

పీసీపల్లిలో

పీసీపల్లి : మండలంలోని తలకొండపాడు, నేలపాటిపల్లి, పీసీపల్లి, గుంటుపల్లి, శంకరాపురం, మర్రికుంటపల్లి, నేరేడుపల్లి, పాతముద్దపాడు, వరిమడుగు, చింతలపాలెం, రామాపురం, మురుగుమ్మి గ్రామాల్లో ప్రార్థనా మందిరాలలో బుధవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఉపాధికోసం చెన్నై, బెంగళూరు, తెలంగాణ, బిలాయి తదితర ప్రాంతాలకు వెళ్లినవారంతా ఈ క్రిస్మస్ పండుగకు సొంత గ్రామాలకు చేరుకున్నారు.బంధువులు కూడా రావడంతో ఆయా గ్రామాల్లో పండుగ సందడి కనిపించింది.

తాళ్లూరులో..

తాళ్లూరు : మండలంలోని పలుగ్రామాల్లోని చర్చిల వద్ద క్రైస్తవులు బుధవారం ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. మంగళవారం అర్థరాత్రి నుంచే చర్చిల వద్దకు వెళ్లి క్రీస్తు జన్మదినాన్ని స్వాగతిస్తూ కీస్తు సూక్తులను వివరిస్తూ ప్రార్థనలు చేశారు. చర్చిలు జీసస్ నామస్మరణలతో మార్మోగాయి. తాళ్లూరులోని బేతేలు ఫెలోషిప్, బాప్టిస్ట్ ,హోలీచర్చి , తూర్పుగంగవరం, బొద్దికూరపాడు, రమణాలవారిపాలెం, నాగంబొట్లపాలెం,మాధవరం,శివరాంపురం,లక్కవరం,దారంవారిపాలెం, దోసకాయలపాడు, రజానగరం, కొర్రపాటివారిపాలెం తదితర గ్రామాలలోని చర్చిలలో పాస్టర్‌లు దేవ సందేశం, కీస్తు పుట్టుక, బైబిల్ నీతిని వివరించారు.



తాళ్లూరు చర్చిలో సందేశం ఇస్తున్న సీనియర్ పాస్టర్ ప్రభుదాసు

దొనకొండలో..

దొనకొండ : మండలంలోని అన్ని గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం అర్ధరాత్రి నుంచి చర్చిలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. సంఘకాపరులు క్రిస్మస్ పండుగ ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. అనంతరం క్రిస్మస్ కేకులు కట్ చేసి పంపిణీ చేశారు.

కురిచేడులో..

కురిచేడు: క్రిస్మస్ సందర్భంగా బుధవారం ఉదయం నుంచి పిల్లలు నూతన వస్త్రాలు ధరించి ఉత్సాహంగా పండుగ వాతావరణంలో గడిపారు. చర్చిలకు వెళ్లి ప్రార్థనలు చేశారు.

ముండ్లమూరులో..

ముండ్లమూరు : క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని పలు చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చర్చిలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మండలంలోని చిన ఉల్లగల్లు తెలుగు బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్లు పీ డేవిడ్ హార్సన్, క్రాంతి కిరణ్‌ల ఆధ్వర్యంలో దైవ సందేశం వినిపించారు.

దుస్తుల పంపిణీ

ముండ్లమూరులో 150 మంది వృద్ధులకు, 12 మంది పాస్టర్ల కుటుంబాలకు క్రిస్మస్ పండుగ సందర్భంగా దాతలు, టీడీపీ నాయకులు బేతపూడి రామారావు, రాగిపిండి నాగేశ్వరరెడ్డిలు బుధవారం పంపిణీ చేశారు. ముండ్లమూరు, వేంపాడు గ్రామాల్లో ఉన్న 12 మంది పాస్టర్లకు, వారి కుటుంబాలకు దుస్తులు పంపిణీ చేశారు.



ముండ్లమూరు మండలం చిన ఉల్లగల్లు తెలుగు బాప్టిస్ట్ చర్చిలో ప్రార్థనల్లో క్రైస్తవులు (ఇన్‌సెట్లో) సందేశం ఇస్తున్న పాస్టర్లు డేవిడ్ హార్సన్, క్రాంతికిరణ్‌లు

మైనింగ్ సమస్యలపై దృష్టి సారించాలి

పామూరు, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): మైనింగ్ యజమానుల సమస్యలను పరిష్కరించాలని ఇనిమెర్ల లక్ష్మీబాలాజీ స్టోన్ క్రషర్ ఎండీ వడ్లమూడి నాగేంద్రబాబు ఎక్సైజ్, భూగర్భ గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్రను బుధవారం కలిసి వినతి పత్రం అందజేశారు. అమరావతిలోని మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసిన ఆయన ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో మైనింగ్ క్వారీ వాపారంలో ఉన్న పలు సమస్యలను వినతిపత్రం రూపంలో వివరించినట్లు తెలిపారు.



మంత్రి కొల్లుకు సమస్యలను వివరిస్తున్న వడ్డమూడి

కురిచేడులో వర్షం

కురిచేడు, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): అల్పపీడన ప్రభావంతో కురిచేడు మండలంలో రెండు రోజుల నుంచి వర్షాలు కురుస్తున్నాయి. చిరు జల్లులు ఆగకుండా కురుస్తున్నాయి. మెట్టపైర్లకు నష్టం అని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కోతకు వచ్చిన వరి పైరు నేలవాలుతున్నదని రైతులు భయపడుతున్నారు. ఇప్పటికే నాలుగు రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి పంటలు నష్టపోయి రైతులు తేరుకోలేదు. పులిమీద పుట్రలా ఈ వర్షం వారిని మరింత నష్టపరుస్తున్నదని ఆందోళన పడుతున్నారు. పొగాకు, మిర్చి పంటలు సాగుచేసిన రైతులు సైతం ఈ వర్షం తమ పంటలను నష్టాల పాలు చేస్తుందని భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు

దొనకొండ, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): స్థానిక నాల్గురోడ్ల కూడలిలోని ఆనంద ఆశ్రమంలో ధర్మకర్త కాకర్ల భైరవానందస్వామి పర్యవేక్షణలో బుధవారం అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వాములు, ఆలయ అర్చకులు పంచామృత అభిషేకాలు, అష్టోత్తర సహస్రనామ పూజలు. పడిపూజ, మహ నైవేద్యాలు, మంగళహారతులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికసంఖ్యలో భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

వెటర్నరీ ప్రొఫెసర్ అంగలకుదిటి మృతి

ముస్సోరీలో శిక్షణకు వెళ్లి నిద్రలోనే మృత్యువు ఒడికి..

తాళ్లూరులో విషాదచాయలు



జగదీష్ (ఫైల్)

తాళ్లూరు,డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) :గన్నవరం వెటర్నరీ కాలేజీలో ప్రొఫెసర్‌గా పని చేస్తున్న తాళ్లూరు గ్రామానికి చెందిన అంగలకుదిటి జగదీష్(58) బుధవారం ముస్సోరీ లో మృతిచెందారు. రెండు రోజుల శిక్షణకోసం ముస్సోరీకి ఆయన కుటుంబంతో సహా ఆదివారం వెళ్లారు. అక్కడ రూమ్‌లో మంగళవారం రాత్రి నిద్రపోయిన జగదీష్ తెల్లవారినా లేవలేదు. దీంతో భార్య చంద్రకళ, కుటుంబీకులను పిలిచి చూడగా చలించని స్థితిలో ఉన్నారు. వెంటనే వైద్యులనుపిలిచి పరీక్షలు చేయించగా మృతి చెందినట్లు వారు నిర్ధారించారు. తాళ్లూరు గ్రామానికి చెందిన అంగలకుదిటి జగదీష్ ఉన్నతవిద్యనభ్యసించి తిరుపతి వెటర్నరీ కాలేజీలో లెక్చరర్‌గా,అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహించారు. కుమార్తె ఇంటర్ చదువు కోసం ఐదేళ్ల క్రితం గన్నవరం వెటర్నరీ కాలేజీకి మారి అక్కడ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. విధుల్లో భాగంగా ఆదివారం ముస్సోరీలో శిక్షణకు వెళ్లారు. 25 వ తేదీ బుధవారం మ్యారేజీ డే కావటంతో అక్కడ జరుపుకునేందుకు కుటుంబీకులు సన్నద్ధమయ్యారు. ఇంతలో మంగళవారంరాత్రి నిద్రపోయిన జగదీష్ తెల్లవారేసరికి విగత జీవుడుగా మారడంతో స్నేహితులు, బంధువులు విషణ్ణవదనంలో మునిగిపోయారు.

క్రైం సమాచారం

రైలు ప్రమాదంలో ఉపాధ్యాయురాలు మృతి



సాయి లక్ష్మి (ఫైల్)

ముండ్లమూరు, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వేముల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎస్‌జీటీ ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్న పృధ్వీ సాయి లక్ష్మి(55) అనే ఉపాధ్యాయురాలు మంగళవారం రాత్రి రైలు ప్రమాదంలో మృతి చెందారు. వివరాల్లోకి వెళితే చీరాలకు చెందిన పృధ్వీ సాయి లక్ష్మి ఎనిమిది సంవత్సరాలుగా మండలంలోని వేముల పాఠశాలలో పని చేస్తోంది. క్రిస్మస్ సెలవులు కావటంతో స్వగ్రామం చీరాల వెళ్లింది. ఒంగోలులో రిమ్స్ కళాశాలలో పీజీ చేస్తున్న తన కుమార్తెను చూసేందుకు వెళ్లిన ఆమె తిరుగుప్రయాణంలో జాండ్రపేట వద్ద రైలు దిగి ట్రాక్ దాటుతుండగా మరో రైలు ఢీకొనడంతో మృత్యువాత పడ్డారు. మృతివిషయం తెలుసుకున్న వెంటనే మండల ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు లెవి ప్రసాదు, ఎస్‌కే మస్తాన్‌వలి, గోపీ వెళ్లి సాయి లక్ష్మి మృత దేహానికి నివాళులర్పించారు. మండల విద్యాశాఖ అధికారులు ఎం. సుబ్బారావు, కే వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

ఆలయానికి వెండి బహూకరణ

సీఎస్‌పురం(పామూరు) డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : సీఎస్‌పురం మండలంలోని శ్రీ మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థాన మూలవిరాట్‌కు రజిత వాకిలి నిర్మాణానికి పామూరు మండలం లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు బుధవారం వెండిని బహూకరించారు. ఈ సందర్భంగా దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నేడు తాళ్లూరులో భూకంపంపై అవగాహన సదస్సు

తాళ్లూరు, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : మూడురోజుల క్రితం మండలంలోని పలుగ్రామాల్లో భూకంపం వచ్చి భయాందోళనలో ఉన్న ప్రజలను అప్రమత్తం చేసేందుకు ఈనెల 26వ తేదీ సాయంత్రం 4గంటలకు స్థానిక మండల పరిషత్ సమావేశం హాలులో అవగాహన సదస్సు జరుగనున్నట్లు తహసీల్దార్ కె.సంజీవరావు బుధవారం తెలిపారు. భూకంపాలపై ప్రజల్లో ఉన్న భయాందోళనను తొలగించేందుకు కలెక్టర్ ఆదేశానుసారం అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏపీ విపత్తుల నిర్వహణ శాఖప్రాజెక్ట్ మేనేజర్ డాక్టర్ బస్వంత్‌రెడ్డి, హైదరాబాద్ నుంచి డాక్టర్ శశిధర్, డాక్టర్ సురేష్‌లు హాజరుకానున్నట్లు తెలిపారు.

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

బాపట్ల జిల్లా వార్తలు

5

గురువారం 26 డిసెంబరు 2024





బాపట్లలోని సీబీజెడ్ చర్చిలో ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ తదితరులు



రేపల్లె: లూథరన్ చర్చిలో ఏర్పాటుచేసిన విద్యుత్ అలంకరణతో క్రైస్తవ నిలయం



బాపట్లలోని సీబీజెడ్ చర్చిలో ప్రార్థనల్లో పాల్గొన్న క్రైస్తవ సోదరులు



వేమూరు రక్షణ సైన్యం చర్చిలో ప్రార్థనలో పాల్గొన్న క్రైస్తవ మహిళలు



కొల్లూరు ప్రార్థనాలయంలో క్రీస్తు జన్మవృత్తాంతాన్ని వివరిస్తున్న దైవజనులు

సంబరంగా క్రిస్మస్

బాపట్ల, చీరాల, డిసెంబరు 25: క్యాండిల్స్ వెలుగులు.. కేక్ కటింగ్‌లు.. క్రీస్తు సంగీత కార్యక్రమాలు.. పాస్టర్ల సందేశాలు.. భక్తుల కేరింతల మధ్య క్రిస్మస్ వేడుకలు సంబరంగా జరిగాయి. మంగళవారం అర్ధరాత్రి పూజలతో వేడుకలు ప్రారంభమయ్యాయి. బుధవారం ఉదయం నుంచి క్రిస్మస్ సంబరాలు ఆనందోత్సాహాల మధ్య జరిగాయి. జిల్లా వ్యాప్తంగా అన్ని చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు, పూజలు నిర్వహించారు. క్రైస్తవులు అత్యంత ఘనంగా జరుపుకునే క్రిస్మస్ సంబరాలు జిల్లా వ్యాప్తంగా అంబరాన్ని అంటాయి. ఈ సందర్భంగా చర్చిల్లో పాస్టర్లు క్రిస్మస్ సందేశం ఇచ్చారు. క్రీస్తు ప్రబోధనలు ఆచరణీయమని భక్తులకు వివరించారు. ప్రత్యేక ప్రార్థనలకు అధిక సంఖ్యలో క్రైస్తవులు హాజరవడంతో చర్చిలు కిటకిటలాడాయి. చర్చిల్లో కేక్ కట్ చేసి క్రీస్తు జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. పలుగ్రామాల్లో గ్రామోత్సవాలు కూడా నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనలు, పూజలు, భక్తి గీతాలతో ఆలయాలు మార్మోగాయి. ఆయా ప్రార్థనలు, పూజల్లో మత పెద్దలు, రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఫిరంగిపురం, నరసరావుపేట, రావిపాడు, సత్తెనపల్లి, పాటిబండ్ల, తాళ్ల చెరువు, పాటిబండ్ల, అత్తలూరు, కనపర్రు, గురజాల, రెంటచింతల, మాచర్ల, నాగార్జున సాగర్, వినుకొండ, పిడుగురాళ్ల, తెనాలి, దుగ్గిరాల, బాపట్ల, రేపల్లె, చీరాల, అద్దంకి, మార్టూరు, చిలకలూ రిపేట, యడ్లపాడు, నాదెండ్ల, పొన్నూరు, చేబ్రో లు, పాతరెడ్డి పాలెం, ముట్లూరు, ప్రత్తిపాడు, పెద నందిపాడు, మంగళగిరి, తాడేపల్లి, పెదవడ్ల పూడి, పెదపరిమి, తుళ్లూరు, తాడికొండ, అమరావతి, క్రోసూరు, అచ్చంపేటలతో పాటు పలు గ్రామాలు, మండల కేంద్రా ల్లోనూ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి.



అచ్చంపేట : తాళ్ళచెరువులోని బాల ఏసు దేవాలయంలో దివ్యబలి పూజ చేస్తున్న బిషప్ చిన్నాబత్తిని భాగ్యయ్య (ఇన్‌సెట్లో) ఫిరంగిపురం చర్చిలో బాల ఏసుతో భాగ్యయ్య

ఆదర్శవంతంగా జీవించాలి : బిషప్ భాగ్యయ్య

అచ్చంపేట, ఫిరంగిపురం: క్రైస్తవులు ఇతరులకు ఆదర్శంగా జీవిస్తూ శాంతి సమాధానంతో మెలగాలని బిషప్ చిన్నాబత్తిని భాగ్యయ్య తెలిపారు. బుధవారం అచ్చంపేట మండలం తాళ్లచెరువు గ్రామంలో జరిగిన క్రిస్మస్ వేడుకలకు హాజరైన బిషప్ బాలఏసు దేవాలయం వద్ద దివ్య బలిపూజ నిర్వహించారు. అనంతరం ఆయన క్రిస్మస్ సందేశం ఇస్తూ ప్రతి క్రైస్తవుడు ప్రేమ తత్వంతో మెలిగి ఇతరులకు ఆదర్శవంతంగా ఉండటమే నిజమైన క్రిస్మస్ అని తెలిపారు. రక్షకుడైన ఏసుక్రీస్తు ఈ ప్రపంచానికి ప్రేమ సందేశాన్ని అందించారన్నారు. ఉద యం జూబ్లీ విజయోత్సవ పతాక స్థూపం శంకుస్థాపన


1 భక్తులతో కిటకిటలాడిన చర్చిలు 1 ప్రత్యేక ప్రార్థనలకు హాజరైన ప్రముఖులు

చేశారు. సాయంత్రం కొవ్వొ త్తుల ప్రదర్శన, తేరు ఊరేగింపు జరిగింది. ఫిరంగిపురంలోని బాలఏసు కథెడ్రల్ దేవాలయంలో క్రిస్మస్ జాగరణ సమిష్టి దివ్య పూజాబలి జరగ్గా బిషప్ భాగ్యయ్య పాల్గొన్నారు. దేవుడి కుమారుడైన జీసెస్ మనుష్య కుమారుడిగా ఈ లోకంలో ఆదర్శవంతమైన జీవితాన్ని ఆచరించి అందరికీ ఆదర్శప్రాయులుగా నిలిచారన్నారు. నీతి, నిజాయితీలతో ఉండాలని, అప్పుడే సమాజం శాంతి సమాధానాలతో విలసిల్లుతుందన్నారు. తొలుత బిషప్ చర్చిలో కొవ్వొత్తులు వెలిగించి, బాలఏసు స్వరూపాన్ని ముద్దాడారు. భక్తులకు దివ్య సత్ప్రసాదాన్ని పంపిణీ చేశారు.




విద్యుత్ దీపాలతో కాంతులీనుతున్న ఫిరంగిపురం బాల ఏసు చర్చి

సాగు సంఘాలకు సవాళ్లు



పెదనందిపాడు బ్రాంచ్ కెనాల్‌లో పెరిగిన కంప చెట్లు



షట్టర్లు లేని తూములు

సంఘాలదే బాధ్యత

సాగునీటి సంఘాలు నీటి సరఫరాలో కీలకం కానున్నాయి. నీటి సరఫరా సమస్యలపై అధికారుల పర్యవేక్షణ అంతంత మాత్రమే. సంఘాలు నిత్యం రైతులకు అందుబాటులో ఉంటాయి. ఏ కాల్వపై సమస్య తలెత్తినా వెనువెంటనే అధికారుల కంటే ముందు సంఘాలు హాజరయ్యే అవకాశం ఉంటుంది. ఎక్కడైనా కాల్వలకు గండి పడినా, కట్టలు పగిలిపోయినా.. నీటి పారుదలకు అవరోధాలు ఏర్పడినా వెంటనే సంఘాలు స్పందించి సమస్యలను పరిష్కరించాలి. మైనర్.. సబ్ మైనర్.. చిన్న చిన్న కాల్వలకు ఏ సమయంలో నీరు విడుదల చేయాలి, ఎప్పుడు నిలుపుదల చేయాలన్న అవగాహన సంఘాలదే. సంఘాలు పటిష్ఠంగా పనిచేస్తే నీటి కష్టాల నుంచి రైతులు గట్టెక్కే అవకాశం ఉంటుంది.

కాల్వలన్నీ శిథిలం

మేజర్లు, మైనర్‌లు, సబ్‌మైనర్ కాల్వలు శిథిలస్థితికి చేరుకున్నాయి. కాల్వల్లో కంప చెట్లు పెద్దఎత్తున పెరిగాయి. సాగునీటి కాల్వల నిండా జమ్ము, తూటుకాడ, రబ్బరు మొక్కలు అల్లుకుపోయాయి. కాల్వల నిండా నాచు పెరుగుతున్నది. నీటి సరఫరాకు అవరోధంగా ఉంది. డ్రాపులు పగిలిపోయాయి. షట్టర్లు దెబ్బతిన్నాయి. మైనర్లకు నీటిని సరఫరా చేసే తూములకు కనీసం షట్టర్లు కూడా లేవు. నీటి సరఫరాలో నియంత్రణ లేక నీరంతా వృథాగా పోతోంది. ఐదేళ్లు నిధుల లేక మరమ్మతులు జరగక కాల్వలన్నీ పాడుబడ్డాయి. తట్ట పూడిక తీసిన పాపాన పోలేదు. ఎన్నికలు నిర్వహించకుండా నీటి సరఫరాలో సాగు నీటి సంఘాల భాగస్వామ్యం లేకుండా చేయడంతో కాల్వల అధ్వానంగా మారాయి.

కాల్వలు శిథిలం.. సాగునీటి పారుదల వ్యవస్థ అధ్వానం.. ఐదేళ్లు... ఒక్క కాల్వపై మరమ్మతులు చేసింది లేదు. కట్టలకు గండ్లు పడినా.. షట్టర్లు దెబ్బతిని నీరు వృథాగా పోతున్నా.. తూములు, కల్వర్టులు శిథిలమైపోయినా పాలకులకు పట్టలేదు. కాల్వల నిండా నీరున్నా చివరి భూములకు అందక రైతులు అల్లాడుతున్నారు.. పంటలకు ఊపిరిపోసే నీరంతా వృథా.. ఐదేళ్ల వైసీపీ పాలనలో సాగునీటి కోసం రైతులు అల్లాడిపోయారు. నీటి పారుదల వ్యవస్థను విస్మరించిన పాలకులు సాగునీటి సంఘాల ఎన్నికలను మరిచారు. దీంతో రైతులు సాగునీటి కష్టాలతో ఐదేళ్లు అల్లాడిపోయారు. ఈ పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం సాగునీటి సంఘాలకు ఇటీవలే ఎన్నికలు నిర్వహించింది. దీంతో రైతులు తమ కష్టాలు తీరినట్లేనని భావిస్తున్నారు. అయితే సాగునీటి సంఘాలకు ఎదురవుతున్న సవాళ్లను పరిష్కరించి రైతుల ఆశలను నెరవేర్చాల్సిన బాధ్యత వారిపై ఉంది.

షట్టర్లు లేవు.. పూడికతీత మరిచారు

ఐదేళ్లుగా కాల్వలకు పైసా విదల్చలేదు

నీటి పారుదలపై గత పాలకుల నిర్లక్ష్యం


కాల్వల నిండా నీరున్నా పంటల సాగు జాప్యం

కాల్వల బాగుకు నీటి సంఘాలు నడుం కట్టాలి

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

కాల్వల ఎగువన పుష్కలంగా నీరున్నా చివరి భూములకు చుక్క నీరందిందిలేదు. సాగునీరులేక రైతులు పొలాలను ఎడారిగా వదిలేశారంటే కాల్వల దుస్థితి ఏవిధంగా అర్థం చేసుకోవచ్చు. ఐదేళ్లలో కాల్వల్లో పూడికతీత తీసిన దాఖలాలే లేవు. ఎక్కడా ఒక్క కరకట్ట పటిష్ఠతకు చర్యలు తీసుకున్న జాడే లేదు. పైగా వాగులు, వంకలను కూడా వదిలిపెట్టకుండా మట్టి మాఫియా తయారై కట్టలను కూడా యథేచ్ఛగా లూటీ చేసిన ఘనత గత పాలకులది. సకాలంలో నీరందక వేల ఎకరాల్లో పంట ఎండిపోతున్నా చూస్తూ మౌనంగా రోధించాల్సిన స్థితినే అన్నదాత ఎదుర్కొన్నాడు. చిన్నపాటి వర్షాలకే మురుగు కాల్వలు పొంగి చేలను ముంచేసినా పట్టించుకున్న వారు లేరు. కాల్వల అత్యవసర మరమ్మతుల కోసం ఐదేళ్లలో ఒక్క పైసా కూడా మంజూరు చేసిందేలేదు. రైతులు చెల్లించే నీటితీరువా మొత్తాలలో దామాషా ప్రకారం విడుదల చెయ్యాల్సిన నిధులనుకూడా ఇచ్చిందిలేదు. జలాశయాల్లో నీటి నిల్వలూ అంతంతమాత్రంగా ఉంటే, కనీసం పట్టిసీమను కూడా సరిగా వినియోగించుకోలేని అసమర్థత రైతుల పాలిట శాపంగా మారింది. ఆ ఐదేళ్ల పాపం ఇప్పుడు సాగునీటి సంఘాలకు కొత్తగా ఎన్నికైన అధ్యక్షుల ముందు సవాళ్లను నిలిపింది. కృష్ణా పశ్చిమ డెల్టాలో కొమ్మమూరు, పశ్చిమ బ్యాంక్ కెనాల్, తూర్పు, పశ్చిమ కాల్వలు, నిజాంపట్నం కాల్వల ద్వారా, వాటి పంటకాల్వల ద్వారా నీరందుతుంది. అయితే ప్రధాన కాల్వలే కాకుండా ప్రతి పంట కాల్వపైనా మరమ్మతులు చెయ్యాల్సిన పరిస్థితి ఏర్పడింది. గతంలో సాగునీటి సంఘాలకు ప్రతి కాల్వపైనా అజమాయిషీ ఉండేది. ప్రతి అడుగు వదలకుండా రైతులు కాల్వలపై ఇబ్బందులను చెప్పేవారు కనుక మరమ్మతులు చేయడం కూడా తేలికయ్యేది. రైతులే పనులు

(మిగతా 6వ పేజీలో)



పర్చూరు మండల పరిధిలోని నూతలపాడు ఎస్ఎస్‌పీ మైనర్ కాలువ నిర్వహణ తీరు ఇలా...



రేపల్లె మండలం ఉప్పూడి డ్రెయిన్ దుస్థితి ఇది..



నిజాంపట్నం దగ్గర పంట కాల్వ కట్ట దుస్థితి

సా..గుతున్న పనులు

బాపట్ల జిల్లాలో పంట కాల్వలు అధ్వానంగా ఉండడంతో ముందుగా వాటి బాగుపైనే కూటమి ప్రభుత్వం దృష్టి సారించి నిధులు మంజూరు చేసింది. వేమూరు నియోజకవర్గ పరిధిలో 21 పనులకు రూ.1.10 కోట్లు, పర్చూరు నియోజకవర్గ పరిధిలో 8 పనులకు రూ.48 లక్షలు, బాపట్ల నియోజకవర్గంలో 12 పనులకు రూ.80 లక్షలు మంజూరు చేసింది. రేపల్లె నియోజకవర్గ పరిధిలో 10 పనులకు రూ.49 లక్షలు, చీరాలలో రెండు పనులకు రూ.12లక్షలు కూడా పరిపాలనా అనుమతులు ఇచ్చారు. నీటి సంఘాలు తొలుత ఆయా పనులను పూర్తి చేయడాన్ని అత్యంత ప్రాధాన్య అంశంగా భావించాలి. పర్చూరు వాగు కట్టలు తెగిపోవడం సర్వ సాధారణంగా మారి వేల ఎకరాల్లో పంట నీట మునుగుతోంది. సెప్టెంబరులో వరదల ధాటికి వేమూరు, రేపల్లె పరిధిలో కరకట్టలు రైతులను వణికించాయి. కొల్లూరు పరిధిలోని అరవింద వారధికి గండ్లు పడడంతో వేల ఎకరాల పంట వరదార్పణమైంది. భట్టిప్రోలు మండల వెల్లటూరు, పెదపులివర్రు, రావిఅనంతవరం కరకట్టలు బలహీనంగా ఉండడంతో వరదల సమయంలో ప్రజలు బిక్కు బిక్కుమంటూ గడిపారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోయినా నిధులు మంజూరు చేయలేని దీనావస్థ గత పాలనలో నెలకొంది. వీటన్నింటినీ సంఘాలు చక్కదిద్దాలి.

నీటి పథకం పూర్తయ్యేదెప్పుడో?

అద్దంకి, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): అద్దంకి.. పంచాయతీ స్థాయి నుంచి మేజర్ పంచాయతీగా.. ఆ తర్వాత నగరపంచాయతీగా.. రెండేళ్ల కిందట మున్సిపాలిటీగా మారింది. అయితే ప్రజలు ఇప్పటికీ గుండ్లకమ్మ నదిలోని ఊటబావుల నుంచి వచ్చిన నీటినే నేరుగా వినియోగించుకోవాల్సి వస్తోంది. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో సమగ్ర మంచినీటి పథకానికి గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేక దృష్టి సారించి సుమారు రూ.85 కోట్ల మంజూరు చేయించారు. గుండ్లకమ్మ రిజర్వాయర్ నీటిని తమ్మవరం వద్ద ఇన్‌టేక్ వెల్ ఏర్పాటు చేసి అక్కడ నుంచి నీటిని పంపింగ్ చేసి పట్టణంలోని ఐదు ఓవర్‌హెడ్ ట్యాంక్‌లు నిర్మించి పంపింగ్ చేసేలా ప్లాన్ రూపొందించి పనులు ప్రారంభించారు. అయితే వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రివర్స్ టెండరింగ్ పేరుతో పనులను నిలిపివేశారు. 5 ఓవర్ హెడ్ ట్యాంక్‌లను మూడింటికి పరిమితం చేశారు. మెయిన్ పైప్‌లైన్‌ను మార్కెట్ యార్డు వరకే పరిమితం చేశారు. పనులు పునఃప్రారంభించి ట్యాంక్‌లు నిర్మాణం, అంతర్గత పైప్‌లైన్ పనులు కొంత మేర చేపట్టారు. చేసిన పనులకు బిల్లులు చెల్లించకపోవడంతో ఎన్నికలకు ఏడాది ముందుగానే కాంట్రాక్టర్ పనులు అర్థాంతరంగా నిలిపివేశారు. పైప్‌లైన్ల కోసం పగలగొట్టిన సీసీ రోడ్లు పునఃనిర్మాణం చేయకుండా వదిలేయడంతో వాహనచోదకులు ఇబ్బంది పడుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పనులు ప్రారంభమవుతాయని ప్రజల ఆశించారు. అయితే ఆరు నెలలైనా పనులు ప్రారంభం కాకపోవడంతో ప్రజలు నిరుత్సాహానికి లోనయ్యారు.

- గత టీడీపీ హయాంలో పనులు ప్రారంభం
- రివర్స్ టెండరింగ్ పేరుతో వైసీపీ కాలయాపన
- బిల్లులు చెల్లించకపోవడంతో పనులు ఆపేసిన కాంట్రాక్టర్
- కూటమి ప్రభుత్వం వచ్చి ఆరు నెలలైనా ప్రారంభం కాని పనులు



అద్దంకిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఆగిన ఓవర్‌హెడ్ ట్యాంక్ పనులు



అద్దంకిలోని ఎన్నెస్పీ కార్యాలయం ఆవరణలో ఆగిన ఓవర్‌హెడ్ ట్యాంక్



అద్దంకి మార్కెట్‌యార్డు ఆవరణలో ఉన్న మంచినీటి పథకం పైప్‌లు



అద్దంకిలోని ఆయిల్ మిల్ రోడ్డులో పైప్‌లైన్‌లు వేసి పునర్నిర్మాణం చేయకుండా వదిలివేసిన సీసీ రోడ్డు


సెయింట్ మార్క్స్ లూథరన్ చర్చిలో ప్రార్థనల్లో ఎంపీ కృష్ణప్రసాద్

ఘనంగా క్రిస్మస్ పండుగ

» ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ఎంపీ కృష్ణప్రసాద్, ఎమ్మెల్యే కొండయ్య, లిడ్‌క్యాప్ చైర్మన్ మాణిక్యాలరావు

చీరాల, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : చర్చిల్లో క్రిస్మస్ ప్రార్థనలు, సంబరాలు అంబరాన్నంటాయి. బుధవారం సెయింట్ మార్క్స్ లూథరన్ చర్చిలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య, లిడ్‌క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు, బాపట్ల పార్లమెంట్ సభ్యుడు, లోక్‌సభ ప్యానెల్ స్పీకర్ తెన్నేటి కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పలు చర్చిల వద్ద వెలసిన చిరు దరుకాణాలతో రద్దీ ఏర్పడింది. పలుచోట్ల కేక్ కటింగ్‌లు జరిగాయి.

చీరాలటౌన్ : చీరాల పట్టణం, గ్రా మీణ ప్రాంతాల్లోని చర్చిల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఈసందర్భంగా మత బోధకులు ప్రార్థనలు ని ర్వహించారు. క్రైస్తవులు పాల్గొని క్రీస్తుని ఆరాధించారు. క్యాండిల్ సర్వీసు చే శారు. చిన్నారులు క్రీస్తు పుట్టుక నాటికతో పాటు పలు గానాలతో ఏసుని ఘనపరిచారు.

అద్దంకి : క్రిస్మస్ సందర్భంగా బుధవారం అద్దంకి పట్టణంలోని అన్ని చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పట్టణంలోని పసుమర్తిపాలెం, కట్టకింద పాలెం, బెరకానగర్, సంజీవనగర్, ఎన్టీఆర్‌నగర్, గరటయ్యకాలనీ, రామ్‌నగర్, ఎల్‌ఈఎఫ్ నగర్, మొండితోకపాలెం తదితర ప్రాంతాలలో ఉన్న చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. స్థానిక క్రిస్టియన్‌లు పెద్ద సంఖ్యలో ప్రార్థనల్లో పాల్గొన్నారు. కేక్‌ను కట్ చేసి పంచారు. మండలంలోని అన్ని గ్రామాలలో చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి.

బల్లికురవ : మండలంలోని అన్ని గ్రామాలలో క్రిస్మస్ పండగను క్రిస్టియన్‌లు ఆనందంగా జరుపుకున్నారు. చర్చిల వద్ద ప్రత్యేక ప్రార్థనల్లో కుటుంబమంతా పాల్గొన్నారు. కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. పా త మల్లాయపాలెంలో చిన్నారులతో కలిసి కేక్ కట్ చేశారు. వ ల్లాపల్లి, కొణిదెన, చెన్నుపల్లి, ఉప్పుమాగులూరు, గుంటుపల్లి, అంబడిపూడి, కొమ్మినేనివారిపాలెం, కొప్పెరపాడు, వైదన, గంగపాలెం, గొర్రెపాడుచ కూకట్లపల్లి, వెలమవారిపాలెం, కొత్తూరు, కొప్పెరపాలెం గ్రామాల్లో చర్చిలను లైటింగ్, పూలతో అలంకరించారు.


ఆరికట్లవారిపాలెం లైటింగ్‌తో ఏర్పాటు చేసిన క్రిస్మస్ ఆర్చి

పంగులూరు : గ్రామాల్లో విద్యుత్ లైటింగ్ స్టార్‌లు ఆకర్షణగా నిలిచాయి. పంగులూరు, ఇంకొల్లు ప్రధా న రహదారిలో ఆరికట్లవారిపాలెం వద్ద క్రిస్మస్ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రవేశ ద్వారం ప్రత్యేకతను సంతరించుకుంది. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చిన్నారులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

పర్చూరు : క్రిస్మస్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. చర్చిల్లో మంగళవారం అర్థరాత్రి నుంచి ప్రత్యేక ప్రార్థనలతో క్రీస్తు జననానికి స్వాగతం పలికారు. లూథర్ చర్చిలో రెవరెండ్ జోసఫ్ కేరీ సువార్తను విన్పించారు. నాగులపాలెంతో పాటు అ న్ని చర్చిల్లో ప్రార్థనలు జరిగాయి. నాగులపాలెం లూథరన్ చర్చ్ ప్రాంగణంలో స్వామి, మేరీ రోజ్ దంపతులు 100 మంది నిరుపేద వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు.

మార్టూరు : క్రిస్మస్ పండుగను వేడుకగా నిర్వహించారు. మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధ వారం తెల్లవారే వరకూ చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అందరూ ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు.


లూథరన్ చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కొండయ్య, లిడ్‌క్యాప్ చైర్మన్ మాణిక్యాలరావు


పసుమర్తిపాలెం డాక్టర్ క్లౌ మెమోరియల్ సెంటినరీ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో కేక్‌ను కట్ చేస్తున్న పాస్టర్ ఏసుబాబు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ రవికుమార్


బల్లికురవలో కొవ్వొత్తులతో ర్యాలీ చేస్తున్న క్రైస్తవులు


క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్న క్రైస్తవులు


పర్చూరు లూథరన్ చర్చిలో సందేశమిస్తున్న జోసఫ్ కేర్


పర్చూరు బొమ్మల సెంటర్ కూడలిలో డ్రైనేజీ కాలువపై ప్రమాదకరంగా ఉన్న గుంత వద్ద పెట్టిన ట్రాఫిక్ బోర్డులు

మరమ్మతుపై నిర్లక్ష్యం

» నెలలు గడుస్తున్నా పట్టించుకోని వైనం
» ట్రాఫిక్ బోర్డుతో సరిపెట్టారు
» నిర్మాణం మరిచారు

పర్చూరు, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : నిత్యం వందల సంఖ్యలో వాహనాలతో రద్దీగా ఉండే పర్చూరు బొమ్మల సెంటర్ కూడలిలో డ్రైనేజీ కాలువపై మురుగు నీరు పారుదలకు ఏర్పాటు చేసిన గుంట ప్రమాదాలకు నిలయంగా మారింది. దీంతో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు ప్రజలు భయపడాల్సిన పరిస్థితి. దీనిపై ఆంధ్రజ్యోతిలో ప్రమాదకరమైన గుంట పొంచి ఉన్న ప్రమాదం అనే బోర్డు వెలిసింది. దీనిపై స్పందించిన పంచాయతీ అధికారులు యుద్ధప్రాతిపదికన కుంట కనిపించకుండా ట్రాఫిక్ బోర్డులను ఏర్పాటు చేసి మమా అనిపించారే తప్ప ఎలాంటి చర్యలు చేపట్టక పోవడం సర్వత్రా విమర్శలకు తావు ఇచ్చేలా పరిస్థితి ఉంది. ప్రజలకు ప్రమాదకరంగా ఉన్న తక్షణ చర్యలు చేపట్టాల్సిన అధికారులు ఇలా ప్రకటన బోర్డులతో సరిపెట్టడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి ప్రమాదకంగా మారిన గుంట ప్రాంతంలో డ్రైనేజ్ కాలువ నిర్మాణం చేపట్టాలని ప్రజలు వాహన దారులు కోరుతున్నారు.

కోరమాండల్ నూతన ఉత్పత్తిపై రైతులకు అవగాహన



సదస్సులో మాట్లాడుతున్న ఆర్‌బీహెచ్ చక్రవర్తి

ఆటోనగర్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : కోరమాండల్ నూతన ఉత్పత్తి ఎస్‌ఏఎస్‌వో డీఏపీ వినియోగంపై బుధవా రం బాపట్ల జిల్లా ఇంకొల్లు గ్రామంలో కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా సంస్థ ఆర్‌బీహె చ్ కేఎస్ఆర్ చక్రవర్తి, డివిజన్ అగ్రోనామిస్ట్ మోహన్ సేంద్రియ ఎరువు మట్టి పరీక్షలు, గ్రోమోర్ న్యూట్రిక్లినిక్ సేవల గురించి వివరించారు. గ్రోమోర్ ఉత్పత్తుల ప్రాధాన్యతను జోనల్ మేనేజర్ హరి వెల్లడించారు. ఈ సదస్సులో సీనియర్ అగ్రోనామిస్ట్ తిరుపతిరావు, హుస్సేన్, వెంకటేశ్, రజాన్, హరినాథరెడ్డి, కంపెనీ ప్రతినిధులు, 600 మంది రైతులు పాల్గొన్నారు.

వర్షాలతో నేల వాలిన వరి పంట

ఆందోళనలో రైతులు

బల్లికురవ, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : గత రెండు రోజుల నుంచి అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న చెదురు మదురు వర్షాలతో కోత దశలో ఉన్న వరి పంట నేల కొరిగింది. ఇప్పుడు భారీ వర్షాలు పడితే పడి పోయిన పంటకు తీవ్ర నష్టం అని రైతులు ఆందోళన చెందుతున్నారు. బల్లికురవ మండలంలోని వల్లాపల్లి, కొమ్మినేనివారిపాలెం, వైదన, ఎస్ఎల్ గుడిపాడు, అంబడిపూడి, గుంటుపల్లి గ్రామాలలో రైతులు సాగు చేసిన వరి పంట కోత దశకు వచ్చింది. వర్షాలు లేకుంటే పంట నూర్పిడి చేసేందుకు రైతులు సన్నాహాలు చేస్తున్నారు. కొన్ని గ్రామాలలో వరి పంట మోను బరువు చిన్న పాటి వర్షానికే కింద పడిపోతుందని రైతులు తెలిపారు. కొందరు రైతులు వరి కోత కోయగా ఓదెలు పొలంలో ఉన్నాయని రైతులు తెలిపారు. మబ్బులతో వాతావరణంలో మార్పుతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఇదిలావుంటే చేతికి అందే పంట నేల పాలవుతుందని రైతులు తెలిపారు. కొందరు రైతులు వర్షాలు తగ్గితే వరి కోతల కోసేందుకు సిద్ధం అవుతున్నారు.


వల్లాపల్లి గ్రామం వద్ద వర్షాలతో పడిపోయిన వరి పంట

అబ్బురపరిచిన నృత్యం

యద్దనపూడిలో ఎన్ఆర్ఐ కళాకారుల ప్రదర్శన

యద్దనపూడి, (మార్టూరు) డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : యద్దనపూడిలోని వేణుగోపాల స్వామి దేవస్థానంలో బుధవారం రాత్రి ప్రవాసాంధ్రులు కూచిపూడి నృత్యప్రదర్శన అబ్బురపరిచింది. అమెరికా నుంచి విచ్చేసిన అమేయ కింగ్ బృందంలోని కళాకారులు నృత్య ప్రదర్శన చేశారు. ఈ బృందంలో యద్దనపూడి గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ నాగండ్ల వింధ్య అనే 16 ఏళ్ల అమ్మాయి ఉంది. ఈ అమ్మాయి ప్రోద్బలంతో యద్దనపూడిలో ఈ బృందం నృత్యప్రదర్శన ఏర్పాటు చేశారు. ఎన్నారై బృందం శ్రీ సాయి డాన్స్ అకాడమీ పేరుతో నిర్వాహకులు జమ్మి శారద ఆధ్వర్యంలో గత ఆరేళ్ల నుంచి ఎన్నారై కళాకారుల బృందంతో మన రాష్ట్రంలో నృత్యప్రదర్శనలు ఇస్తున్నట్లు బృంద సభ్యులు తెలిపారు. ఈ ప్రదర్శనను గ్రామస్థులు ఆసక్తిగా తిలకించారు. నృత్య ప్రదర్శనలో 19 ఏళ్ల చలువాది అనూష్, 18ఏళ్ల తోట ఉదిత, 18 ఏళ్ల సహాజ్ సాగిరాజు కూచిపూడి ప్రదర్శన ఇచ్చారు.


కూచిపూడి ప్రదర్శన చేస్తున్న ఎన్ఆర్ఐ నృత్యకారులు


యద్దనపూడికి చెందిన నాగండ్ల వింధ్య

మందుబాబులకు అడ్డా ఆ సచివాలయం

» కొప్పెరపాడు నూతన భవనంలో అసాంఘిక కార్యకలాపాలు
» పగలు, రాత్రి అక్కడే మందు పార్టీలు

బల్లికురవ, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : ప్రజలకు ఉపయోగ పడాల్సిన గ్రామ సచివాలయ భవనం మందుబాబులకు అడ్డాగా మారింది. ప్రతి రోజు పగలు రాత్రి అన్న తేడా లేకుండా మందు బాబులు పార్టీలు చేసుకోవడంతో నూతన సచివాలయ భవనం అసాంఘిక కార్యకలాపాలకు నెలవుగా మారింది. నూతన భవనం ప్రారంభించక పోవడం వలనే ఇలాంటి పరిస్థితి వచ్చిందని ప్రజలు వాపోతున్నారు. బల్లికురవ మండలం వి.కొప్పెరపాడు గ్రామంలో రాష్ట్రీయ రహదారి పక్కనే గత ప్రభుత్వ హయంలో సుమారు రూ.40లక్షల మేర నిధులు వెచ్చించి నూతన సచివాలయ భవనాన్ని నిర్మాణం చేపట్టారు. పనులు తుది దశకు చేరాయి. సచివాలయ భవనం ప్రారంభం కావాల్సి ఉంది. గ్రామానికి కొంచెం దూరంగా ఉండడంతో ఈ భవనంలో విధులు నిర్వహించేందుకు ఉద్యోగులు సైతం ఆసక్తి చూపడం లేదు. దీంతో ఇప్పుడు సచివాలయ భవనం మందుబాబులకు విడిదిగా మారింది. సాయంత్రం అయితే చాలు కొందరు యువకులు మద్యం బాటిళ్లు తెచ్చుకొని సచివాలయ భవనం ముందే కుర్చొని మద్యం సేవిస్తున్నారు. ప్రజలందరికి ఉపయోగ పడాలనే ఉద్దేశ్యంతో నిర్మించిన సచివాలయ భవనం ఇప్పుడు మందు బాబులకు అడ్డాగా మారిందని ప్రజలు అరోపిస్తున్నారు. అధికారులు ఈ భవనాన్ని వెంటనే ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు. రాష్ట్రీయ రహదారి పక్కనే ఉండడంతో కొందరు లారీల డ్రైవర్లు కూడా సచివాలయ భవనం వద్దే సేద తీరి అక్కడే మద్యం సేవిస్తున్నారు. ప్రభుత్వ నిధులతో నిర్మించిన భవనం వృథాగా ఉందని ప్రజలు వాపోతున్నారు. మందు బాబులను అరికట్టకుంటే ముందు ముందు సచివాలయ భవనం ప్రాంగణం మెత్తం మందు బాటిళ్లతో నిండి పోతుందని వారు తెలిపారు. ఇప్పటికే నూతన భవనం నలువైపులా ఖాళీ మద్యం బాటిళ్లు, వాటర్ బాటిళ్లు ఉన్నాయని వారు తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి నూతన సచివాలయ భవనాన్ని ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు



కొప్పెరపాడులో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న గ్రామ సచివాలయ భవనం


సచివాలయం ముందు ఉన్న ఖాళీ మందు బాటిళ్లు

నేడు తాళ్లూరులో భూకంపంపై అవగాహన

తాళ్లూరు, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : మూడురోజుల క్రితం మండలంలోని పలుగ్రామాల్లో భూకంపం వచ్చి భయాందోళనలో ఉన్న ప్రజలను అప్రమత్తం చేసేందుకు ఈనెల 26వ తేదీ సా యంత్రం 4గంటలకు స్థానిక మండల పరిషత్ సమావేశం హాలులో అవగాహన సదస్సు జరుగునున్నట్లు తహసీల్దార్ కె.సంజీవరావు బుధవారం తెలిపారు. భూకంపాలపై ప్రజల్లో ఉన్న భయాందోళనను తొలగించేందుకు కలెక్టర్ ఆదేశానుసారం అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏపీ విపత్తుల నిర్వహణ శాఖప్రాజెక్ట్ మేనేజర్ డాక్టర్ బస్వంత్‌రెడ్డి, హైదరాబాద్ నుంచి డాక్టర్ శశిధర్, డాక్టర్ సురేష్‌లు హాజరుకానున్నట్లు తెలిపారు.


శ్రీరామవృద్ధాశ్రమంలో బియ్యంను అందజేస్తున్న నాయకులు

మాజీ ప్రధాని వాజ్‌పేయికి ఘన నివాళి

అద్దంకి, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా బుధవారం శింగరకొండలోని శ్రీరామ వృద్ధాశ్రమంలో బీజేపీ నాయకులు వాసవీ ధన్వంతరీ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వృద్ధులకు భోజనాలు ఏర్పాటు చేశారు. వృద్ధాశ్రమంలో 5వేల రూపాయల నగదు, బస్తా బియ్యం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ నేత, వాసవీ ధన్వంతరీ ట్రస్ట్ అధ్యక్షుడు తమ్మన శ్రీనివాసరావు, బంగారుబాబు, యలమందరావు, శ్రీనివాసరావు, రూపాంజలి, కోటేశ్వరరావు, సాయి, సుబ్రహ్మణ్యం, రోటరీ సభ్యులు షేక్ మహ్మద్‌రఫీ, అంజాద్‌బాషా పాల్గొన్నారు.

గన్నవరం రోడ్డులో పండుగ రద్దీ


రద్దీగా ఉన్న గన్నవరం రోడ్డు

మార్టూరు, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : క్రిస్మస్ పండుగ సందడితో బుధవారం మార్టూరులోని గన్నవరం రోడ్డు రద్దీగా మారింది. ఈ రోడ్డులో ఉన్న వస్త్రదుకాణాలు, సెల్‌షాపులు, ఫ్యాన్సీషాపులు ఇతరత్రా కొనుగోలుదారులతో కిక్కిరిసాయి. ఆ రోడ్డుపై ద్విచక్రవాహనాలు నిలపడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. గత మూడు రోజులుగా క్రిస్మస్ పండుగ కొనుగోళ్లు అంత లేవని వ్యాపారులు చెప్పారు. అయితే బుధవారం ఉదయం పెద్ద సంఖ్యలో చుట్టుపక్కల గ్రామాల వారు రావడంతో షాపులన్నీ కిక్కిరిసాయి.

మనుస్మృతి దహనం

మార్టూరు, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : మనుస్మృతిని బుధవారం వివిధ సంఘాల నాయకులు తగులబెట్టారు. తొలుత గన్నవరం రోడ్డు నుంచి స్టేట్ బ్యాంక్ రోడ్డు వరకు అంబేడ్కర్ ఆశయ సాధన కమిటీ, కుల ని ర్మూలన ఉద్యమం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మహమ్మద్‌బాషా, ఉప్పలపాటి అచ్యుతరామరాజు, ఖాదర్‌బాషా, మేకా ఇర్మియా, సుబ్బారావు, బాలకృష్ణ, జీవరత్నం, సుజాత, తస్లిమా నస్రీన్ పాల్గొన్నారు.

సాగు సంఘాలకు.. సవాళ్లు

(5వ పేజీ తరువాయి)

చేయించుకుంటారు కనుక నిధుల దుర్వినియోగం విషయం అటుంచితే, ప్రతి రూపాయి సద్వినియోగమయ్యేది. డెల్టా కాల్వల ఆధునికీకరణ సమయంలో కొమ్మమూరు కాల్వపై రూ.400 కోట్ల విలువైన పనులు జరగనే లేదు. ఆ నిధులు అప్పట్లో మురిగిపోయాయి. అయితే తర్వాత కాల్వ కట్టలు చిద్రమైపోయి గండ్లు పడటం, పంటలు దెబ్బతినటం షరామామూలైంది. బాపట్ల ప్రాంతంలో భారీ గండిపడినప్పుడు ప్రభుత్వం నిధులు సరిపడా ఇవ్వలేకపోవడం, పనులు సరిగా జరగక ఏటా ఇబ్బందులు ఎదురవుతూనే ఉన్నాయి. గండ్లు పడ్డాక పూడ్చడానికి మళ్లీ నిధులు కేటాయించి వాటినీ గత ప్రభుత్వంలో వైసీపీ నేతలే జేబుల్లో వేసుకునే పరిస్థితి. దీంతో రైతులకు ఐదేళ్ల కడ'గండ్లు' మాత్రం తప్పలేదు. నాగార్జున సాగర్ జవహర్ కుడి కాలువ 203 కిలోమీటర్ల పొడవున పల్నాడు, ప్రకాశం, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో విస్తరించింది. 11,11,410 ఎకరాలకు సాగు నీటిని అందిస్తోంది. అనేక బ్రాంచ్.. మేజర్.. మైనర్ కాల్వల ద్వారా 11,000 క్యూసెక్కుల నీరు సరఫరా చేసే సామర్థ్యం. ఇంతటి ప్రాధాన్యం ఉన్న సాగర్ కాల్వ పరిధిలో కూడా చివరి భూములకు సాగునీరు అందక రైతులు అల్లాడిపోయారు. ఈ పరిస్థితుల్లో ఇటీవల ఎన్నికైన సాగునీటి సంఘాలు ఎంతో బాధ్యతతో రైతుల ప్రయోజనాలను కాపాడుకుంటూ చివరి భూమి వరకు నీరు అందించే బృహత్తర కార్యక్రమం సంఘాలపై ఉంది. వైసీపీ హయాంలో నిర్వీర్యం అయిన సాగు నీటి వ్యవస్థను గాడిలో పెట్టేందుకు నీటి సంఘాలు కృషి చేయాలి. అప్పుడే ప్రభుత్వ ఏర్పాటు చేసిన నీటి సంఘాల లక్ష్యాలు నెరవేరుతాయి. సాగునీటి సంఘాల ద్వారా రైతులే కాల్వలను కాపాడుకునేలా నిధులు ఖర్చు చేసుకునే స్వేచ్ఛ వచ్చింది. తమ ముందున్న పనుల్లో ఏవి అత్యవసరమో! నిర్ణయించుకుని ప్రతి పైసాను సద్వినియోగం చేసుకునే వెసులుబాటు కూడా వచ్చింది. అయితే సంఘాల అధ్యక్షులు కూడా తమ ముందున్న సవాళ్లను అధిగమించేందుకు ఒక ప్రణాళిక సిద్ధం చేసుకోవాల్సిన అవసరం ఉంది. నీటి వృధాను అరికట్టేందుకు కాల్వలకు షట్టర్ల ఏర్పాటు తక్షణావసరంగా ఉంది. కాల్వల మరమ్మతుల్లో షట్టర్లకు ప్రాధాన్యం కల్పించాల్సి ఉంది. పూడిక తీతకు కాల్వలు నోచుకోవడంలేదు. కట్టలు దెబ్బతిన్నాయి. దీంతో నీరు ఊటరూపంలో వృథా అవుతున్నది.

తీరువా వసూలు.. నిర్వహణ మరిచారు


సాగునీటి కాల్వల నిర్వహణను వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల గాలికొదిలేసింది. కాల్వల మరమ్మతులకు ఇవ్వాల్సిన నిధులను వైసీపీ ప్రభుత్వం దారి మళ్లించుకుంది. రైతులు ఏటా నీటి తిరువా చెల్లిస్తారు. సాగు నీటి సంఘాలకు వైసీపీ ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించకపోవడంతో సంబంధిత అధికారులకే నీటి సంఘాల బాధ్యతలను అప్పగించారు. నీటి తీరువాకు సంబంధించిన నిధులను కాడా కమిటీల వారీగా కేటాయించాలి. వసూలైన నీటి తీరువాలో 80 శాతం నిధులను నీటి సంఘాలకు కేటాయించాలి. ఈ నిధుల్లో సగం మేజర్, సగం మైనర్ ఇరిగేషన్లకు కేటాయించాలి. 10 శాతం పరిపాలనకు వినియోగిస్తారు. 15 శాతం నిధులను డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు, 14 శాతం నిధులను ప్రాజెక్టు కమిటీకి కేటాయించాలి. ఇలా కేటాయింపులు గత ఐదేళ్లుగా జరగలేదు. ఏటా సాగర్ ఆయకట్టు పరిధిలో నీటి తీరువా ఏటా రూ 20 నుంచి 21 కోట్లు వస్తుందని అంచనా. రైతులు చెల్లించే నీటి తీరువాపై ఈ నిధులు ఆధారపడి ఉంటాయి. ఈ నిధులు కాడాకు చేరకుండా నేరుగా ప్రభుత్వ ఖజానాకు జమ చేసుకోవడంతో కాల్వల నిర్వహణకు నిధుల కొరత ఏర్పడింది. తీరువా నిధులు మరమ్మతులకు కేటాయించి ఉంటే కాల్వలు ఇంత అధ్వానంగా ఉండేవి కాదని రైతులు చెబుతున్నారు.

పండుగ వేళ వ్యక్తి అదృశ్యం


కావూరివారిపాలెం(చీరాలటౌన్), డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : క్రిస్మస్ పండుగ నాడు వ్యక్తి అదృశ్యంపై ఎస్సీ కాలనీలో ఆందోళన నెలకొంది. మండల పరిధిలోని కావూరివారి పాలెం పంచాయతీ ఆంధ్రకేసరినగర్‌కు చెందిన డీ ఆనంద్‌బాబు చిల్లర దుకాణంతో కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఇతనికి భార్య, ఇద్దరు పిల్లలు. అందరితో సరదాగా ఉండే ఆనంద్‌బాబు హఠాత్తుగా మంగళవారం మధ్యా హ్నం నుంచి కనిపించడం లేదు. ఇతనికి ఎటువంటి దురలవాట్లు కూడా లేవని పోలీస్ విచారణలో తేలింది. ఆనంద్ అదృశ్యంతో గ్రామంలో ఆందోళన వాతావరణం నెలకొంది. పండుగనాడు గ్రామమంతా అన్ని ప్రాంతాల్లో వేడుకలాట ప్రారంభించారు. ఫలితం లేకపోవడంతో ఈపూరుపాలెం పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇతనికి అతికొద్ది మొత్తంలో యాప్ లోన్ ఉండగా, గతంలో బెదిరింపులకు గురైనట్లు తెలిసింది.

రైలు ఢీకొని ఉపాధ్యాయిని దుర్మరణం

జాండ్రపేట(చీరాలటౌన్), డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : హాస్టల్లో ఉంటున్న కుమార్తెను చూసుకుని ఇంటికి తిరిగి వస్తున్న ఉపాధ్యాయరాలిని ప్రమాదవశాత్తు రైలు ఢీకొనడంతో ఆమె అక్కడికక్కడే దుర్మరణం చెందారు. అందిన వివరాల ప్రకారం జాండ్రపేటకు చెందిన పృథ్వీ సాయిలక్ష్మి (56) కుమార్తె ఒంగోలులో హాస్టల్లో ఉంటూ చదువుతోంది. ఈక్రమం లో బిడ్డను చూసుకుని రాత్రి సమయంలో రైలు మార్గంలో జాండ్రపేటకు చేరుకున్నారు. ఈక్రమంలో చూసుకోకుండా పట్టాలు దాటుతుండగా ఒం గోలు వైపు వెళ్ల రైలు ఢీకొంది. దీంతో ఆమె అక్కడిక్కడే మృతిచెందగా, రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని బుధవారం పోస్ట్‌మార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. సాయిలక్ష్మి ముండ్లమూరు మండలంలోని వేముల ప్రభుత్వ పాఠశాలలో టీచర్‌గా పనిచేస్తున్నారు.



'సోమశిల'కు 3 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో



అనంతసాగరం, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): సోమశిల జలాశయానికి ఎగువ నుంచి బుధవారం 3వేల క్యూసెక్కుల ప్రవాహం కొనసాగుతోంది. డ్యాంలో 71.983 టీఎంసీల నీరు నిల్వ ఉండగా, దిగువ డెల్టాకు 1,550, కండలేరుకు 1,200, ఉత్తర కాలువకు 650, దక్షిణ కాలువ 350 క్యూసెక్కులు సరఫరా చేస్తున్నారు.

హ్యాపీ.. హ్యాపీ... క్రిస్మస్!

భక్తిశ్రద్ధలతో యేసు జన్మదిన వేడుకలు

జిల్లావ్యాప్తంగా చర్చిలలో ప్రార్థనలు



భక్తులను ఆశీర్వదిస్తూ..



నెల్లూరు : డౌనీహాలులో భక్తులు



రథంపై కొలువుదీరిన బాలయేసు



రథం లాగుతున్న మంత్రి నారాయణ తదితరులు

నెల్లూరు (సాంస్కృతికం), డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : హ్యాపీ.. హ్యాపీ.. క్రిస్మస్ అంటూ క్రైస్తవులు యేసుక్రీస్తు జన్మదిన వేడుకలను భక్తిశ్రద్ధలతో ఉత్సాహంగా జరుపుకున్నారు. జిల్లావ్యాప్తంగా క్రైస్తవ ప్రార్థనా మందిరాల్లో దైవ ప్రార్థనలు, బైబిల్ పఠనంతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా కేకు కట్ చేసి ఒకరినొకరు తినిపించుకుంటూ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. నగరంలోని బిషప్ హౌస్‌లోని రోమన్ క్యాథలిక్ చర్చిలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, ఆయన కుమార్తె డాక్టర్ భరత్ శరణి పాల్గొని దైవప్రార్థనలు చేసి, క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేశారు. క్రీస్తుప్రభువు ఆశీస్సులతో రాష్ట్రం, జిల్లా సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే జిల్లావ్యాప్తంగా ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు తమ తమ పరిసర ప్రాంతాల్లోని చర్చిలలో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు.

● బాల యేసు రథం ఊరేగింపు

క్రిస్మస్ పర్వదినం సందర్భంగా బుధవారం సాయంత్రం నగరోత్సవం జరిగింది. బాల యేసు కొలువుదీరిన రథం సుబేదారుపేట, కపాడిపాళెం సంతపేటల మీదుగా బిషప్ హౌస్‌కి చేరింది. మంత్రి నారాయణ రథంలాగి ప్రసంగించారు. జోరుగా కురుస్తున్న వర్షంలోనూ క్రైస్తవులు రథం వెంట నడిచారు.



కొవ్వొత్తులు వెలిగిస్తూ..



జోరుగా కురుస్తున్న వర్షంలోనూ సాగుతున్న బాలయేసు రథం, ఉత్సవంలో భక్తులు

రేషన్ కార్డుల విభజన

- డీలర్లకు నోటీసుల అందజేత
- షాపుల తగ్గింపుపై ఆందోళన
- గిట్టుబాటు కాదంటున్న నిర్వాహకులు
- కొత్తగా 397 దుకాణాల ఏర్పాటు

నెల్లూరు (హరనాథపురం), డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి) : రేషన్ కార్డుల విభజన ప్రక్రియ జిల్లాలో ప్రారంభమైంది. కార్డులను విభజించిన తరువాత కొత్త షాపులు ఏర్పాటు చేసి, కొత్తగా డీలర్లను నియమించనున్నారు. ప్రస్తుతం పని చేస్తున్న, ఎక్కువ కార్డులు కలిగి ఉన్న డీలర్లకు సివిల్ సప్లయిస్ అధికారులు నోటీసుల జారీ చేశారు. వారికున్న కార్డుల వివరాలు పేర్కొంటూ, నిబంధనల ప్రకారం ఎక్కువ ఉన్న కార్డులను తొలగించి, కొత్త షాపులు కేటాయిస్తామని పేర్కొన్నారు.

● కార్డుల విభజనతో రచ్చ

నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో ఒక్కో డీలర్‌కు 600-650 కార్డులు ఉండేలా అధికారులు చర్యలు చేపట్టారు. దీనిపై డీలర్లు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. తమకు 600 కార్డులు కేటాయిస్తే తీవ్రంగా నష్టపోతామని వాపోతున్నారు. ఇక మున్సిపాలిటీల్లో ఒక్కో డీలర్‌కు 500-550 కార్డులు, గ్రామాలలో 400-450 కార్డులు ఉండేలా చర్యలు చేపట్టారు.

● చాలీచాలని కమీషన్‌తో..

నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో రేషన్ షాపులకు ఇంటి అద్దె సమస్య ప్రధానాంశంగా ఉంది. చిన్న గదిని అద్దెకు తీసుకున్నా రూ.7వేలకు తక్కువ ఉండటం లేదు. గుమాస్తాను నియమించుకుని, కరెంటు వాడితే రూ.6500 ఖర్చవుతుంది. ఉదాహరణకు ఒక డీలరుకు 650 కార్డులు ఉంటే, అతనికి కార్డుకు 15కిలోల వంతున బియ్యం అలాట్‌మెంట్ ఇచ్చినప్పుడు 9750 కేజీల బియ్యం అందుతుంది. కిలోకి రూపాయి వంతున రూ.9750 కమీషన్ వస్తుంది. ఇంటి అద్దె, గుమాస్తా, కరెంటు ఖర్చులు సుమారు రూ.13,500 అవుతుంది. ఈ లెక్కన డీలరే తన సొంత డబ్బును ఖర్చుచేసి రేషన్ షాపు నడుపుకోవాలి. 40 ఏళ్లుగా జిల్లాలోని డీలర్లు రేషన్ షాపులనే నమ్ముకుని పనిచేస్తున్నారు. చాలీచాలని కమీషన్‌తో షాపులను నెట్టుకొస్తున్నారు. కార్డుల సంఖ్య తగ్గిస్తే తమకు ఇబ్బందికర పరిస్థితులు తప్పవని డీలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

● కొత్తగా 397 షాపులు

జిల్లాలో 1,513 రేషన్ షాపులు ఉండగా, 7.33 లక్షల కార్డులు ఉన్నాయి. మృతులు, షాపులను నిర్వహించలేక వెళ్లి పోయిన వారి వల్ల 269 ఖాళీలు ఉన్నాయి. కొత్తగా 128 షాపులను ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. మొత్తం 397 షాపులకు డీలర్ల నియామకానికి త్వరలో నోటిఫికేషన్ ఇచ్చి పరీక్ష నిర్వహించనున్నారు.

850 కార్డులు ఉండేలా చూడాలి



నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో ఒక్కొక్క డీలర్‌కు 850 కార్డులు ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. 600-650 కార్డులు కేటాయిస్తే డీలర్లు తీవ్రంగా నష్టపోతారు. అధికారులు ఆలోచించి నిర్ణయం తీసుకుని డీలర్లను ఆదుకోవాలి.

- శేగు కుమారస్వామి, అధ్యక్షుడు, నెల్లూరు నగర చౌకధరల దుకాణ డీలర్ల సంక్షేమ సంఘం



ఆరు నెలల క్రితం వరకూ రోడ్ల దుస్థితి ఎలా ఉందో గుర్తుందా? ఏ రోడ్డుపై ఎక్కడ గుంత ఉందో కూడా తెలియని పరిస్థితి. ఎంతో మంది ఆ గుంతల్లో పడి ఒళ్లు హూనం చేసుకున్నారు. కొందరు ప్రాణాలు కూడా కోల్పోయారు. ఎన్నో కుటుంబాల్లో విషాదం నెలకొన్నా.. నాటి వైసీపీ ప్రభుత్వం గుంతల రోడ్లను పట్టించుకున్న దాఖలాలు లేవు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గుంతల రోడ్లపై దృష్టి పెట్టింది. ఇప్పటికిప్పుడు రోడ్డు మొత్తాన్ని బాగు చేయడం సాధ్యపడదు కాబట్టి వెంటనే గుంతలను పూడ్చాలని నిర్ణయించింది. నిధులు కూడా మంజూరు చేయడంతో మరమ్మతు పనులు వేగంగా జరుగుతున్నాయి. ఇక గ్రామాల్లో మట్టి రోడ్ల కష్టాలను తీరుస్తూ సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టింది. ఐదేళ్ల తర్వాత మళ్లీ గ్రామీణ ప్రాంతాల్లో కాంక్రీట్ రోడ్ల శోభ కనిపిస్తుండటం విశేషం. అదే సమయంలో కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు చెల్లిస్తుండటంతో ఏళ్ల తరబడి అర్ధంతరంగా ఆగిపోయిన రోడ్ల పనుల్లోనూ కదలిక మొదలైంది.

- నెల్లూరు, (ఆంధ్రజ్యోతి)



నాడు ఇలా..

జలదంకి మండలం 9వ మైలు-బ్రాహ్మణక్రాక మధ్య వైసీపీ హయాంలో గుంతలమయంగా ఉన్న ఆర్‌అండ్‌బీ రోడ్డు. ఈ రహదారిపై ప్రయాణించాలంటే వాహనదారులు హడలిపోయేవారు.



నేడు ఇలా..

ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చాక ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఈ రోడ్డుకు మరమ్మతులు చేయించారు. రెండు నెలల్లోనే రూ. 1.6 కోట్లతో రహదారులను మరమ్మతులు చేయించగలిగారు.

గుంత పూడింది..

కష్టం తీరింది

- కూటమి ప్రభుత్వంలో రోడ్లకు మహర్దశ
- రూ.18 కోట్లతో ప్యాచ్ వర్కులు
- రూ.67.8 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం
- పెండింగ్ బిల్లుల చెల్లింపుతో మొదలైన పనులు
- వైసీపీ ప్రభుత్వంలో నరకం చూసిన ప్రజలు
- గగ్గోలు పెట్టినా నాడు పట్టించుకున్నవారే లేరు

వైసీపీ హయాంలో గ్రామీణ రోడ్ల మాట అటుంచితే ప్రధాన రోడ్లు కూడా దారుణంగా దెబ్బతిన్నాయి. కనీసం ప్యాచ్‌లు కూడా వేయకపోవడంతో గుంతలు కాస్తా గోతులుగా మారిపోయాయి. ఇప్పుడు రోడ్డు మొత్తాన్ని బాగు చేయాల్సిన దుస్థితి దాపురించింది. ప్రజల కష్టాలను అప్పట్లోనే వైసీపీ జడ్పీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ వేదికలపై పలుమార్లు మాట్లాడినా స్పందన లేదు. ఎన్నికల సమయంలో అనేక ప్రాంతాల్లో వైసీపీ నాయకులను ప్రజలు నిలదీశారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. అయితే కూటమి ప్రభుత్వాన్ని తెచ్చుకున్న ప్రజలు.. రోడ్ల కష్టాలను తీర్చుకుంటున్నారు. ప్రజల కష్టాలను అత్యవసరంగా తొలగించేందుకు ముందుగా ప్యాచ్‌లు వేయాలని నిర్ణయించింది అందుకుగానూ జిల్లాకు రూ.18 కోట్లు మంజూరు చేసింది. మొత్తం 800 కిలోమీటర్ల పొడవున ఆర్‌అండ్‌బీ రోడ్లపై ఉన్న గుంతలను పూడుస్తున్నారు. సంక్రాంతిలోపు గుంతల పూడ్చే కార్యక్రమం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అలాగే రోడ్లకు ఇరువైపులా అల్లుకుపోయిన కంప చెట్లను కూడా తొలగిస్తుండటం విశేషం. కాగా మరో 125 కి.మీ రోడ్లను పూర్తిగా అభివృద్ధి చేసేందుకు రూ.84 కోట్లతో ఆర్‌అండ్‌బీ అధికారులు ప్రతిపాదనలు పంపారు.

● పల్లెలకు సిమెంటు రోడ్ల కళ

గ్రామీణ ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి పట్టిన గ్రహణం కూటమి ప్రభుత్వం రాకతో వీడింది. గత ప్రభుత్వంలో మాదిరి ఉపాధి హామీ పథకం నిధులను అనవసర ఖర్చులకు ఉపయోగించకుండా ఈ నిధులతో గ్రామాల్లో సిమెంటు రోడ్ల నిర్మాణం చేపట్టాలని సంకల్పించింది. అందులో భాగంగా ఈ ఏడాది జిల్లాలో 147 కిలోమీటర్ల మేర సీసీ రోడ్ల నిర్మాణానికి సెప్టెంబరులో అనుమతులు మంజూరు చేసింది. అందుకు రూ.67.8 కోట్లతో అంచనాలు రూపొందించి అనుమతించింది. ఒక్క నెల్లూరు అర్బన్ మినహా మిగిలిన 37 మండలాల్లోనూ ఈ వర్కులు మంజూరయ్యాయి. మొత్తం 1157 వర్కులు మంజూరవగా ఇప్పటికే 998 వర్కులను పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు టెండర్లు పిలిచి పనులు మొదలుపెట్టించారు. పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి. ఇప్పటికే 53 కిలోమీటర్ల మేర సీసీ రోడ్లను పూర్తి చేశారు. అందుకు గానూ రూ.22 కోట్లను ఇప్పటికే ఖర్చు చేశారు. మిగిలిన రోడ్లను కూడా వచ్చే ఏడాది మార్చిలోపు పూర్తి చేసేలా టార్గెట్ పెట్టుకున్నారు. వైసీపీ ప్రభుత్వం ఉన్నన్ని రోజులూ బిల్లులు ఇవ్వరన్న కారణంతో కాంట్రాక్టర్లు పనులు చేసేందుకు ముందుకు వచ్చేవారు కాదు. ఇప్పుడు చేసిన సీసీ రోడ్ల పనులకు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించేందుకు ప్రభుత

● మొదలైన రోడ్ల పనులు

గత ప్రభుత్వం అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందనడానికి నిదర్శనం రోడ్లు. ఐదేళ్లలో అనేక రోడ్లకు టెండర్లు పిలిచినా వాటిలో పూర్తి చేసిన వాటిని వేళ్ల మీద లెక్కపెట్టవచ్చు. ఆఖరుకు కేంద్ర ప్రభుత్వం తన భాగస్వామ్యంతో మంజూరు చేస్తున్న రోడ్లను కూడా బాగు చేయలేకపోయారు. కొంత పనులు చేశాక కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో ఈ పనులను అర్ధాంతరంగా నిలిపేశారు. ఏళ్ల తరబడి బిల్లులు చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్లు కూడా పనులు చేయాలంటే భయపడి పోయారు. జిల్లాలోనే రూ.వందల కోట్ల బిల్లులను వైసీపీ ప్రభుత్వం పెడింగ్ పెట్టింది. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పెండింగ్ బిల్లులను క్రమపద్ధతిలో చెల్లిస్తూ వస్తోంది. జిల్లాలోని కాంట్రాక్టర్లకు కూడా బిల్లులు అందడంతో కొన్ని రోడ్డు వర్కుల్లో కదలిక వచ్చింది. ఎన్డీబీ ప్రాజెక్ట్ కింద ఆగిపోయి ఉన్న బుచ్చి-దగదర్తి, కావలి-తుమ్మలపెంట వంటి రోడ్డు నిర్మాణ పనులు మొదలయ్యాయి. రాజుపాలెం-ఇస్కపల్లి రోడ్డు పనులను తిరిగి ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. సీఆర్ఐఎఫ్ కింద మంజూరైన రోడ్ల పనులు కూడా ఇప్పుడిప్పుడే మొదలవుతున్నాయి. మొత్తంగా ఈ ఏడాది మొదటి ఆరు నెలలు గుంతల రోడ్లతో నరకం అనుభవించిన ప్రజలకు ఆ తర్వాత కొంచెం కొంచెంగా ఉపశమనం కలుగుతోంది.



అనంతసాగరం మండలం సోమశిల గ్రామంలో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణం



వేసిన కొద్దిరోజులకే..

రాపూరు-గూడూరు ప్రధాన రోడ్డు ఇది. వైసీపీ హయాంలో ఈ రోడ్డుపై తట్టెడు మట్టిపోసిన దాఖలాలులేవు. అయితే ఎన్డీఏ కూటమి అధికారంలోకి రాగానే రాపూరు-గూడూరు రోడ్డు మద్దిలమడుగు జంక్షన్ నుంచి మరమ్మతులు చేపట్టారు. అయితే, రోడ్డు వేసిన కాంట్రాక్టర్ నాసిరకంగా పనులు చేపట్టడంతో ఇదిగో ఇలా మళ్లీ మొదటికి వచ్చింది. చిన్నపాటి వర్షానికే గోతుల్లో నీరు చేరడంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు పనులు నాణ్యతగా చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

- రాపూరు, (ఆంధ్రజ్యోతి)

చలి.. వర్షం



నెల్లూరు : వెంకటేశ్వరపురం వంతెనపై మంచు

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో జిల్లావ్యాప్తంగా రెండురోజులుగా చిరుజల్లులు పడుతున్నాయి. కొన్నిప్రాంతాల్లో మోస్తరు వర్షం కురిసింది. బుధవారం ఉదయం నుంచి 11 గంటల వరకు పొగమంచు కమ్మేసింది. రహదారులపై వాహనాలు కూడా కనిపించనంత స్థాయిలో మంచుదుప్పటి పరుచుకుంది. దీంతో వాహనదారులు అవస్థలు పడ్డారు. వాతావరణం చల్లబడి చలిగాలులు వీస్తుండటంతో వృద్ధులు, పిల్లలు వణికిపోతున్నారు. మరో రెండురోజులపాటు వర్షం వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.



నెల్లూరు : జొన్నవాడ రోడ్డులో వర్షంలోనూ హహనదారులు

మాజీ ప్రధాని వాజ్‌పేయికి ఘన నివాళులు



కావలిటౌన్: వాజ్‌పేయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీజేపీ శ్రేణులు

కావలిటౌన్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో బుధవారం మాజీ ప్రధాని వాజ్‌పేయి శత జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు బ్రహ్మానందం అధ్యక్షతన జరిగిన వేడుకల్లో నేతలు పాల్గొని వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్రకమిటీ సభ్యుడు భరత్‌కుమార్, ఏపీ జీఎస్టీ బోర్డు మెంబరు అమరా సుబ్బారావు, వీవీ రంగారెడ్డి, మాధవి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

● బిట్రగుంట : నేటి యువతకు ఆదర్శమూర్తి మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి అని బీజేపీ మండల అధ్యక్షుడు నూకసాని శ్రీనివాసయాదవ్ అన్నారు. బోగోలులోని బీజేపీ కార్యాలయంలో బుధవారం వాజ్‌పేయి శతజయింతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు నూకసాని రాజ్యలక్ష్మి, నాయకులు గుర్రం వెంకటేశ్వర్లు, ప్రసూనాంబ, పసుపులేటి సూరిబాబు, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

● దుత్తలూరు(ఉదయగిరి) : మండలంలోని నర్రవాడ గ్రామంలో బుధవారం మాజీ ప్రధాని అటల్‌బిహారీ వాజపేయి శత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల కన్వీనర్ చుండి హరిగోపాల్‌రెడ్డి, కిసాన్‌మోర్చా జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు మేకపాటి మాల్యాద్రినాయుడు, నాయకులు లెక్కల వెంకట్‌రెడ్డి, పెసల కృష్ణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

● ఉదయగిరి: స్థానిక బీజేపీ కార్యాలయంలో బుధవారం మాజీ ప్రధాని అటల్‌బిహారీ వాజపేయి శత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆవుల రోశయ్య యాదవ్, చల్లా సుబ్బరత్నం, దుర్గయ్య, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

రాళ్లపాడు చివరి ఆయకట్టు వరకు నీరిస్తాం

● ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

లింగసముద్రం, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): రాళ్లపాడు ప్రాజెక్టు ఆయకట్టు చివరి భూముల వరకు సాగు నీరు అందజేస్తామని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం సాయంత్రం ఆయన రాళ్లపాడు ప్రాజెక్టును సందర్శించి కుడి కాలువ తూము వద్ద జరుగుతున్న నీటి సరఫరాను పరిశీలించారు. ఈ సందర్భంగా కాలువలో ఎంతమేర నీరు ప్రవహిస్తున్నదీ అధికారులతో, మెకానిక్ నిపుణులు షేక్ షమీంబాషాతో మాట్లాడారు. రైతులెవరూ సాగునీటి కోసం ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు. రైతులకు నిరంతరం నీరందించేందుకు కృషి చేస్తామన్నారు. అలాగే కాలువలో నీటి సరఫరా జరగకుండా రైతులు అడ్డుకట్టలు వేయవద్దని చెప్పారు. రైతులు కాలువలో అడ్డుకట్టలు వేయకుండా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. అలాగే రైతులు కూడా చివరి ఆయకట్టు వరకు నీరు చేరేలా అధికారులకు సహకరించాలని కోరారు. కాలువలో ఇంజన్లు ఏర్పాటు చేసినా, అడ్డుకట్టలు వేసినా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఈ ఎం వెంకటేశ్వర్లు, ఏఈ చంద్రమౌళి, టీడీపీ నాయకులు సోంపల్లి మనోహర్, మద్దెల రామారావు, అడపా రంగయ్య, బింకం శేషయ్య, గాలంకి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అసత్య ప్రచారాలు నమ్మొద్దు

లింగసముద్రం, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): రాళ్లపాడు రైతులకు సాగునీరు అందించే క్రమంలో వస్తున్న వదంతులను నమ్మొద్దని, కందుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుని విశ్వసించడం మన బాధ్యత అని జిల్లా జనసేన నాయకుడు కొణిదెన శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో రైతులకు విజ్ఞప్తి చేశారు. కుడికాలువ గేటు మరమ్మతుల కోసం ఎమ్మెల్యే తన సొంత నిధులు ఖర్చు చేసి ఆయకట్టు రైతులకు నీరు అందించేందుకు శతవిధాలా ప్రయత్నించారని, నిద్రహారాలు మాని రేయింబవళ్లు ప్రాజెక్టు వద్దనే రైతులతోపాటు జాగారం చేసిన విషయం రైతులు మర్చిపోకూడదన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో గేట్లుకు గ్రీజు పూసిన దాఖలాలు లేవని, ప్రాజెక్టును చేపల చెరువుగా వాడుకున్నారని మండల జనసేన అధ్యక్షుడు అంగులూరి నరసింహారావు విమర్శించారు. ఎమ్మెల్యేపై విమర్శలు చేయడం తగదన్నారు.

ఎమ్మెల్యే దగుమాటి పరామర్శ

కావలి, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): కావలి రూరల్ మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త మద్దులూరి రవి అనారోగ్యంతో ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా బుధవారం ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి ఆయన్ను పరామర్శించారు. అదేగ్రామంలో టీడీపీ సభ్యుడు పెద్దినేని వెంకటసుబ్బయ్య ఉత్తర క్రియల్లో పాల్గొని, కుటుంబ సభ్యులను పరామర్శించారు. కావలి పుల్లారెడ్డినగర్‌లో సమాధి యశోదమ్మ ఉత్తర క్రియల్లో పాల్గొని నివాళులు అర్పించారు.

బోరుకు మోటారు ఏర్పాటు

వలేటివారిపాలెం, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని అయ్యవారిపల్లె గ్రామ సచివాలయంలో ప్రభుత్వం వేసిన బోరుకు గ్రామస్థులు బుధవారం మోటారు ఏర్పాటుచేశారు. బోరుకు మోటారు లేక సవాలయానికి వచ్చే ప్రజలు పడుతున్న ఇబ్బందులను స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన ఆదేశాల మేరకు మోటారు ఏర్పాటు చేసినట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు వేమూరి రాజా, యల్లంపల్లి భరత్‌కుమార్, పాలేటి రవి, పాలేటి కొండయ్య, మంచాల పెదకొండయ్య, మంచాల మాలకొండ్రాయుడు మంచాల మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పేరు మార్పు.. ఇంకెన్నాళ్లు!?



ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చి ఆరు నెలలైనా పంచా యతీ అధికారులు, వ్యవసాయ శాఖాధికారులు ఇంకా గుర్తించనే లేదు. ఇందుకు వలేటివారిపాలెం లోని ఆర్‌బీకే నిదర్శనం. మండలం లోని అంకభూపాలపురం, వలేటివారి పాలెం, శింగ మనేనిపల్లె, నలదల పూరు గ్రామాల్లోని ఆర్‌బీకేలను రైతు సేవా కేంద్రాలుగా ఇప్పటికీ పేరు మార్చ లేదు. అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ ఆదేశాలను పట్టించుకోలేదు. ఇప్పటికైనా పేరు మార్చాలని ప్రజలు కోరుతున్నారు.

-వలేటివారిపాలెం, (ఆంధ్రజ్యోతి)



కావలి: మతపెద్దలతో కలిసి కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారెడ్డి



కందుకూరు: క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి

ఊరూరా క్రిస్మస్ వేడుకలు

కావలిటౌన్, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి) : క్రీస్తు మార్గం సన్మార్గమని ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం క్రిస్మస్‌ను పురస్కరించుకుని ఆయన పట్టణ పరిధిలోని అన్ని చర్చిలకు వెళ్లి ప్రార్థనల్లో పాల్గొని, కేక్‌కట్ చేశారు. పట్టణంలో ప్రధానమైన తెలుగు బాప్టిస్ట్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. సదరన్ తెలుగు బాప్టిస్ట్ చర్చి, ఇందిరా నగర్‌లోని షారోమ్ ప్రార్థనామందిరం, క్రిస్టియన్‌పేటలోని చర్చి ఆఫ్ క్రైస్ట్, సొసైటీకాలనీలోని హోరేబు ప్రార్థనామందిరంలో, సత్యసువార్తిక మందిరంలో వేడుకలు ఘనంగా జరిగాయి.

● జలదంకి : క్రిస్మస్‌ను మండలంలోని క్రైస్తవులు బుధ వారం ఘనంగా జరుపుకున్నారు. అన్ని గ్రామాలలోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పంపిన స్వీటుబాక్సును కాకర్ల ట్రస్టు సభ్యులు పాస్టర్లకు అందచేశారు.అలాగే మాజీ ఎమ్మెల్యే వంటేరు కూడా బ్రాహ్మణ క్రాక పంచాయతీలోని అన్ని చర్చిలకు కేక్ బాక్సులు పంపగా, సర్పంచు ఇండ్ల సుధాకర్ పాస్టర్లకు అందచేశారు.

● కొండాపురం : క్రిస్టమస్‌ను బుధవారం మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. చర్చిలకువెళ్లి ప్రార్థనలు చేశారు. క్రీస్తు బోధనలను పాస్టర్లు భక్తులకు వినిపించారు. కేకు కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు. ప్రార్థనల అనంతరం ప్రతి చర్చి వద్ద అన్నదానం చేశారు.

● బిట్రగుంట : బోగోలు హోలీఫ్యామిలీ చర్చిలో బుధవారం ఏర్పాటు చేసిన పశువుల పాకలో బాలయేసుని జననం సెట్టింగ్ ఎంతగానో ఆకట్టుకుంది, తిప్ప బాడన్‌పేటలోని సెంటనరీ తెలుగు బాప్టిస్టు చర్చి సంఘ కాపరి కే. పోలయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గూడూరుకు చెందిన రెవరెండ్ డాక్టర్ ఊల దానియేలు రవికుమార్ ముఖ్య ప్రసంగీకులుగా హాజరయ్యారు. చరిత హార్డ్‌వేర్ అధినేత కృష్ణారెడ్డి అందచేసిన కేక్‌ను కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం పేదలకు దుస్తులు, భోజనం పంపిణీ చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు గొడేటి బాబు, నాగేశ్వరావు, చల్లా జోషి, విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు. కాగా, బోగోలు మండలం అల్లిమడుగు సంఘం వాస్తవ్యులు సముద్రాల దావీదు తల్లి లక్ష్మమ్మ జ్ఞాప కార్థం ఆమె మనుమడు తమ్మిశెట్టి హరిబాబు ఆదరణ కేంద్రంలోని వ్యాధి గ్రస్థులకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు ప్రవీన్‌రాంబాబు, మేరి, రాశిసెల్వీ యేసేబు, విజయ్, పాల్గొన్నారు.



ఆత్మకూరు : బాప్టిస్ట్ చర్చిలో సందేశమిస్తున్న పాస్టర్ డానియల్



ఉదయగిరి: చర్చిలో సందేశాన్నిస్తున్న పాస్టర్ సుధీర్‌కుమార్

● అల్లూరు : అల్లూరులోని రక్షణసైన్యం, బాప్టిస్టు, గ్రేస్‌మినిస్ట్రీస్ చర్చిల్లో దైవసందేశకులు క్రీస్తు జన్మదిన ఘట్టాన్ని భక్తులకు వివరించారు. ఈ సందర్భంగా ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

● కందుకూరు : క్రిస్మస్ పర్వదినాన్ని కందుకూరు పట్టణం, పరిసర గ్రామాలలో బుధవారం వైభవంగా జరుపుకున్నారు. పట్టణంలోని జేడీ బీఎం టౌన్ చర్చి, సంతోష్‌నగర్, విక్కిరాలపేట రోడ్డు, ప్రకాశం కాలనీ, ఆదిఆంధ్రకాలనీ, ఉప్పుచెరువు, శ్రీనగర్ కాలనీ, బృందావనం తదితర చర్చిలలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పట్టణంలోని 25వ వార్డు ప్రశాంతినగర్ ప్రార్థనా మందిరంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావులు పాల్గొన్నారు. చర్చిలో కేకు కట్‌చేసి క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు.

● లింగసముద్రం : మండలంలో క్రిస్మస్ వేడుకలు క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. సింగరపాలెం, లింగసముద్రం, పెద్దపవని, చినపవని, మొగిలిచర్ల, పెంట్రాల, జంపాలవారి పాలెం, వీఆర్‌కోట తదితర గ్రామాల్లోని చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు

● వలేటివారిపాలెం : మండలంలో పోకూరు, కళవళ్ల, నూకవరం, బడేవారిపాలెం, నలదలపూరు, శాఖవరం, వలేటివారిపాలెం, పోలినేనిపాలెం తదితర గ్రామాల్లో బుధవారం క్రిస్మస్ వేడుకలు వైభవంగా జరిగాయి. ప్రార్థనా మందిరాలలో క్రైస్తవులు సామూహిక ప్రార్థనలు చేశారు. అనంతరం అన్నదానం, మహిళలకు చీరలు అందజేశారు.

● ఆత్మకూరు : నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆత్మకూరు పట్టణంలోని క్రిస్టియన్ పేటలో సెంటినరీ తెలుగుబాప్టిస్టు చర్చి, సెంట్రల్ తెలుగు బాప్టిస్టు చర్చి, సియోను ప్రార్థనా మందిరం, రోమన్ క్యాథలిక్ చర్చి, సెయింట్ థెరిస్సా ఛైల్డ్‌జోసఫ్, సెయింట్ మేరీస్ చర్చిలు క్రైస్తవులతో కిటకిటలాడాయి. పాస్టర్లు క్రిస్మస్ సందేశాన్ని వినిపించారు. అనంతరం పేదలకు వస్త్రాలను బహూకరించారు. ఆత్మకూరు మండలంలోని చెర్లోయడవల్లి, వెన్నవాడ, వెంకట్రావు పల్లి, బి.చిరువెళ్ళ, అనంతసారం మండలం కామిరెడ్డిపాడు తదితర గ్రామాల్లోని చర్చిల్లో క్రైస్తవులు సామూహిక ప్రార్థనలు చేశారు.

● సంగం : మండలంలోని అన్ని గ్రామాల్లో బుధవారం క్రిస్మస్ పండగను ఘనంగా జరుపుకున్నారు. చర్చిల్లో క్రిస్మస్ కేక్‌ను కట్ చేశారు. అనంతరం ప్రార్థనలు చేశారు. పెద్దలు, సంగం మండలంలోని వంగల్లు, దువ్వూరు, అన్నారెడ్డిపాళెం, కోరిమెర్ల, తరుణవాయి, సంగంలోని తిరుమన తిప్ప ఎస్టీకాలనీలోని, ఆనకట్ట దళితవాడలోని చర్చిల్లో ప్రార్థనలు చేశారు. పాస్టర్లు ఏసుక్రీస్తు గురించి వివరించారు.

●అనంతసాగరం : సోమశిల, అనంతసాగరం, రేవూరు, పాతదేవరాయ పల్లి, చికలకలమర్రి, బొమ్మవరం, కొత్తపల్లి గ్రామాల్లో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా చర్చిలలో ప్రార్థనలు చేసి శుభాకాంక్షలు తెలిపారు.

● ఏఎస్ పేట: అనుమసముద్రం గ్రామంలోని చర్చితో పాటు రాజవోలు, హసనపురం తదితర గ్రామాలలో బుధవారం ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. రాజవోలు చర్చిలో పాస్టర్ పి సుధీర్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

● చేజర్ల, డిసెంబరు25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చేజర్ల, ఆదురు పల్లి, మడపల్లి, గొల్లపల్లి, ఏటూరు తదితర గ్రామాలలోని చర్చిలలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చేజర్లలో జరిగిన క్రిస్మస్ వేడుకలలో మండల టీడీపీ అధ్యక్షుడు రావి లక్ష్మీనరసారెడ్డి, మైనారిటీ నాయకులు షేక్ సిరాజుద్దీన్ పాల్గొని క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

● మర్రిపాడు : క్రిస్మస్ సందర్భంగా బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో క్రైస్తవులు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఏసు పుట్టుక గురించి భక్తులకు పాస్టర్లు వివరించారు.

●ఉదయగిరి : మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. ఉదయగిరి పట్టణంతోపాటు మండలంలోని గండిపాళెం, వెంగళరావునగర్, గుడినరవ, అప్పసముద్రం, దాసరిపల్లి, కృష్ణంపల్లి, సర్వరాబాదు, ఆర్లపడియ, అయ్యవారిపల్లి, చెరువు పల్లి, పుల్లాయపల్లి, బండగానిపల్లి, మాసాయిపేట, కొండాయపాళెం తదితర గ్రామాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టి కేక్‌లు కట్ చేసి సంబరాలు జరుపుకొన్నారు. గండిపాళెం చర్చికి మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గుంటుపల్లి మాలకొండయ్యచౌదరి, మాజీ ఎంపీటీసీ పాముల రమణయ్యలు మిఠాయిలు అంజేశారు. ఈ సందర్భంగా ఆయా చర్చిల్లో పాస్టర్లు బైబుల్ సందేశాన్నిచ్చారు.

● దుత్తలూరు: మండలంలోని దుత్తలూరు, నర్రవాడ, రాచవారిపల్లి, నందిపాడు, కొత్తపేట, ఏరుకొల్లు, సోమలరేగడ, బ్రహ్మేశ్వరం, లక్ష్మీపురం తదితర గ్రామాల్లో బుధవారం క్రిస్మస్ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి కేక్‌లు కట్ చేశారు. పాస్టర్లు బైబుల్ సందేశాన్నిచ్చారు.

● వరికుంటపాడు (ఉదయగిరి రూరల్) : మండలంలో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వరికుంటపాడు, కాకొల్లువారిపల్లి, తిమ్మారెడ్డిపల్లి, తూర్పురొంపిదొడ్ల, విరువూరు, ఎస్.కృష్ణంరాజుపల్లి, ఎస్. కొండాయపాళెం, పెద్దిరెడ్డిపల్లి, తోటలచెరువుపల్లి, జీ.కొత్తపల్లి, పాపన్నగారి పల్లి, గువ్వాడి, జడదేవి, తూర్పుచెన్నంపల్లి, కనియంపాడు, తూర్పు బోయమడగల, జంగంరెడ్డిపల్లి తదితర గ్రామాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కాగా, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తరఫున చర్చిలకు మిఠాయిలు అందజేసిన టీడీపీ నాయకులు ప్రార్థనల్లో పాల్గొన్నారు.

● సీతారామపురం : మండల పరిధిలోని పలు గ్రామాలలో క్రిస్మస్ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. చర్చిలలో క్రైస్తవులు ప్రార్థనలు చేశారు. ఎస్ఆర్ నగర్ చర్చిలో జరిగిన ప్రార్థనల్లో జిల్లా బీసీ సెల్ కార్యనిర్వాహక అధికార ప్రతినిధి తురక వెంకటేశ్వర్లు పాల్గొని భక్తులకు స్వీట్స్ పంచిపెట్టి శుభాకాంక్షలు తెలిపారు.

క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతులు

మండల కేంద్రమైన సీతారామపురం పాలెం యువత క్రిస్మస్ సంధర్భంగా బుధవారం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఉదయగిరి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు భోగినేని కాశీరావు ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భోగినేని కాశీ(గాంధీ), తోట మనోజ్, నవీన్, మాల్యాద్రి, ఏడుకొండలు పాల్గొన్నారు.



వరికుంటపాడు : క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న టీడీపీ నాయకులు



బిట్రగుంట : రోగులకు వస్త్రాలు పంపిణీ చేస్తున్న హరిబాబు

శ్మశానం రహదారి పరిశీలన

సీతారామపురం, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సీతారామపురం గ్రామ పంచాయతీలో శ్మశాన రహదారి సౌకర్యం లేక అవస్థలు పడుతున్నారు. ఈ సమస్యను గ్రామస్థులు బుధవారం ఉదయగిరి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు భోగినేని కాశీరావు దృష్టికి తీసుకువెళ్లడంతో స్పందించిన ఆయన శ్మశానాన్ని, రహదారు లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం కాశీరావు మాట్లాడుతూ సమస్యను ఎమ్మెల్యే కాకర్ల సురేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి శ్మశాన వాటికకు వెళ్లేందుకు అవసరమైన బ్రిడ్జితో పాటు శాశ్వత రహదారి ఏర్పాటుకు ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి ప్రధాన కార్యదర్శి పిడుగు రమేష్, జనసేన నాయకుడు భోగినేని కాశీరత్తయ్య, మైనారిటీ నాయకులు పెద్ద గౌస్, డాక్టర్ ఖలీల్, తదితరులు పాల్గొన్నారు.

భూముల రీసర్వేపై అవగాహన



రీసర్వే గురించి తెలియజేస్తున్న తహసీల్దార్ సీతామహాలక్ష్మి

లింగసముద్రం, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వీఆర్ కోట గ్రామాన్ని భూముల రీసర్వే పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసినట్టు తహసీల్దార్ ఎస్ సీతామహాలక్ష్మి తెలిపారు. బుధవారం ఆమె గ్రామంలో భూముల రీసర్వే గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరి భూములను రీసర్వే చేసి రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వి మాల్యాద్రి, బి కొండపనాయుడు, ముప్పరాజు లక్ష్మీనరసింహం తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సేవకుడికి సత్కారం



ఖాదర్‌బాషా దంపతులను సత్కరిస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు

కావలి టౌన్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : స్వచ్ఛంద సంస్థల ఐక్యవేదిక గౌరవాధ్యక్షుడు, విశ్రాంత వసతిగృహ సంక్షేమాధికారి ఖాదర్ బాషా-చాంద్‌బేగం దంపతుల 50 వివాహ వార్షికోత్సవం సందర్భంగా స్వచ్ఛంద సంస్థల నేతలు వారిని ఘనంగా సత్కరించారు. బుధవారం వేదిక కార్యాయంలో జరిగిన వేడుకల్లో వారిచే కేక్‌కట్ చేయించి, పూల మాలలు, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల నాయకులు సురేంద్ర, ప్రసాదరావు, సయ్యద్ షనీబాష తదితరులు పాల్గొన్నారు.

ఈ దారిలో నడిచేదెలా..?



బురదమయంగా బీసీ కాలనీ రోడ్డు

అనంతసాగరం, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): స్థానిక బీసీ కాలనీ రహదారి అధ్వానంగా మారింది. చినుకులు పడితే చిత్తడిగా మారి కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో సిమెంటు రోడ్డు వేసి మురికి కాలువ నిర్మించలేదు. దీంతో వర్షం నీరు బయటకు వెళ్లే మార్గం లేకుండా పోయింది. ఇదిలా ఉంటే కొందరు ఇళ్లలోని వ్యర్థనీరు రోడ్డుపై వదిలేస్తుండడంతో దుర్గంధం వెదజల్లుతోంది. ఈదారి గుండా రెండు పాఠశాలల విద్యార్థులు రోజూ వెళ్తూ వస్తుంటారు. సమస్య పరిష్కరించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

సాగునీటి డిమాండ్ తగ్గిన వెంటనే గేటు తొలగిస్తాం

● వెంకటేశ్వర్లు, రాళ్లపాడు ప్రాజెక్టు డీఈఈ



లింగసముద్రం, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఆయకట్టు రైతుల సాగునీటి డిమాండ్ తగ్గిన వెంటనే రాళ్లపాడు ప్రాజెక్టులో దెబ్బతిన్న కుడి కాలువ గేటును తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని ప్రాజెక్టు డీఈ ఎం వెంకటేశ్వర్లు చెప్పారు. ప్రస్తుతం రైతులకు ఇబ్బందులు లేకుండా నీటి సరఫరా చేస్తున్నామన్నారు. రైతులు కూడా దిగువకు నీరు పారేలా సహకరించాలని కోరారు.

ఈ ఇంటర్వ్యూ

? రాళ్లపాడు ప్రాజెక్టు కుడి కాలువలో ఎన్ని క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోంది.

! కుడి కాలువలోని గేటు పరిమాణాన్ని బట్టి 165 క్యూసెక్కులు నీరు ప్రవహిస్తోంది.

? కుడి కాలువలోని నీరు ఏ గ్రామం వరకు వెళ్లింది.

! వెంకంపేట బ్రాంచ్ కాలువ చివరి వరకు నీరు వెళ్లింది.

? గేటు తొలగింపునకు చర్యలు ఎప్పుడు తీసుకుంటారు.

! రైతులకు సాగునీటి సరఫరా డిమాండ్ తగ్గిన వెంటనే దెబ్బతిన్న గేటుని తొలగించేందుకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటాము.

న్యూస్ బాక్స్

రేపు కందుకూరులో జాబ్‌మేళా

కందుకూరు, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె. మస్తానయ్య ఓ ప్రకటనలో తెలిపారు. ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సౌజన్యంతో నిర్వహిస్తున్న ఈమేళాలో ఇండోసోల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్, అమర్‌రాజా బ్యాటరీస్, పానసోనిక్ లైఫ్ సొల్యూషన్స్ లిమిటెడ్ కంపెనీలు పాల్గొంటాయన్నారు. నిరుద్యోగులు ఈమేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆధార్‌తో లింక్ అయిన మొబైల్ నెంబరు, ఆధార్‌జిరాక్స్ బయోడేటా తీసుకుని రావాలని స్కిల్ డెవలప్‌మెంట్ జిల్లా ఆఫీసర్ షేక్ అబ్దుల్ ఖయూమ్ తెలిపారు.

ఉపకరణాలను సద్వినియోగం చేసుకోండి

కందుకూరు, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): కేంద్రప్రభుత్వరంగ సంస్థ అలిమ్కో 60ఏళ్లు నిండిన వృద్ధులకు అవసరమైన వినికిడి యంత్రాలు, వీల్‌చైర్స్ చేతికర్రలు ఉచితంగా అందజేస్తుందని వాటిని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని సక్షమ్ ప్రతినిధి చెన్నా రామాంజనేయులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అవసరమైన వారు తమ ఆధార్‌కార్డు, రేషన్‌కార్డులను సెల్:99493 34606 నెంబరుకు గురువారం సాయంత్రం లోగా వాట్సాప్ చేయాలని పేర్కొన్నారు.

నేడు సీపీఐ శతాబ్ది ఉత్సవాలు

కందుకూరు, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వందేళ్లు పూర్తవుతున్న సందర్భంగా గురువారం కందుకూరులో సీపీఐ శత వార్షికోత్సవ సభ, భారీ ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు ఆపార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పోకూరి మాలకొండయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని ఓవీ రోడ్డులో ఉన్న చౌడారెడ్డి స్థూపం వద్ద నుంచి ఉదయం 10 గంటలకు ప్రదర్శన ప్రారంభమవుతుందని, పోస్టాఫీసు సెంటర్, ఎన్టీఆర్ సర్కిల్, అంకమ్మ దేవాలయం మీదుగా విక్కిరాలపేటరోడ్డులోని సభావేదిక వరకు ర్యాలీ జరుగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు, ప్రజాస్వామికవాదులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నిరసన సభను జయప్రదం చేయాలి



సమావేశంలో పాల్గొన్న వివిధ సంఘాల నేతలు

కావలి,డిసెంబరు25(ఆంధ్రజ్యోతి): అంబేద్కర్‌పై హోంమంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ శుక్రవారం ఉదయం కావలిలో జరిగే నిరసన సభను జయప్రదం చేయాలని పలు దళిత, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు పిలుపునిచ్చారు. వెంగళరావునగర్‌లోని ఓ ప్రైవేట్ కళాశాలలో బుధవారం మాలమహానాడు, అంబేద్కర్ యువసేన, ఎమ్మార్పీఎస్, బీసీ ఐక్యతా, సమతా సైనికదళ్, బుద్ధ విహార్, ముస్లింమైనార్టీ, దూదేకుల, సంఘాలు, కమ్యూనిస్ట్, కాంగ్రెస్ పార్టీలు పీడీఎస్‌యూ, బీటీపీ విద్యార్థిసంఘాలు, విరసం, జనప్రకాశిణి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు సమావేశమయ్యారు. వారు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రాసిన అంబేద్కర్‌పై అమిత్‌షా అనుచిత వ్యాఖ్యలు చేయటం దారుణమన్నారు. ఆయన్ను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన సభ నిర్వహించనున్నట్లు తెలిపారు.